# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్








ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,162 | పేజీలు -12 | శుక్రవారం - 10 - ఏప్రిల్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


## ‘యుద్ధం ఆగదు.. లెబనాన్‌పై దాడులు కొనసాగుతాయి



- అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందంపై ప్రపంచవ్యాప్తంగా ఆశలు చిగురిస్తున్న తరుణంలో..ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఒక కీలక ప్రకటన చేశారు.

అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందంపై ప్రపంచవ్యాప్తంగా ఆశలు చిగురిస్తున్న తరుణంలో..ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఒక కీలక ప్రకటన చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న మిగతా 2లో

## ప్రపంచశాంతికి గొప్పరోజు.. పశ్చిమాసియాలో సువర్ణోధ్యాయం



- ఇరాన్ పై రెండువారాలపాటు కాల్పుల విరమణకు ఒప్పుకోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పందించారు.
- ప్రపంచశాంతికి ఇది గొప్పరోజని మీడియా సమావేశంలో తెలిపారు.

ఇరాన్ పై రెండువారాలపాటు కాల్పుల విరమణకు ఒప్పుకోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పందించారు. ప్రపంచశాంతికి మిగతా 2లో

## మీడియా సంస్థలపై వైసీపీ నేతల బెదిరింపు ధోరణి సరికాదు



- ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల మీద వైసీపీ నేతలు చేసిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు.
- ప్రజస్వామ్యంలో మీడియాపై దాడులు చేయడం సరైన పద్ధతికాదన్నారు.
- ఆయన ఏబీఎన్‌తో మాట్లాడారు. గతంలో కేసీఆర్ హయాంలో ఉన్నప్పుడు ఇదే తరహా దాడులు చేసేవారని ప్రస్తావించారు.

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల మీద వైసీపీ నేతలు చేసిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు. ప్రజస్వామ్యంలో మీడియాపై దాడులు చేయడం సరైన పద్ధతికాద న్నా రు. ఆయన ఏబీఎన్‌తో మాట్లాడారు. మిగతా 2లో

## కేరళ, తెలంగాణ మధ్య

# ఎన్నికలు కావివి

**ఎల్డీఎఫ్, యూడీఎఫ్ మధ్య ఎన్నికలు జరుగుతున్నాయి**

**పినరయి విజయన్ ఈ వాస్తవాన్ని గ్రహించాలి**

**కేరళ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**విజయన్ హయాం ముగిసిందని,యూడీఎఫ్ పాలన రాబోతోంది**

- విజయన్ రాసిన లేఖకు తిరుగు లేఖ రాసిన రేవంత్‌రెడ్డి
- ఆర్థిక సూచీల్లో దేశంలోనే తెలంగాణ ముందంజలోఉందని వెల్లడి
- ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు కేరళ, తెలంగాణల మధ్య కాదని, కేరళలోని యూడీఎఫ్, ఎల్డీఎఫ్‌ల మధ్య జరుగుతున్నాయన్న వాస్తవాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విజయన్ గ్రహించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.
- తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను విజయన్ ఎప్పుడైనా వచ్చి పరిశీలించవచ్చని పేర్కొన్నారు
- ‘పినరయి విజయన్‌తో పాటు కేరళ కమ్యూనిస్టు మహిళా నేతలను కూడా నేను తెలంగాణకు ఆహ్వానిస్తున్నా.
- రాష్ట్రంలోని ఏ మూలకైనా వెళ్లి మేం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించవచ్చు.
- అతిథులుగా మీకు అన్ని ఏర్పాట్లు చేస్తాం. ఎప్పుడైనా వచ్చి మా రాష్ట్రంలో ఏం జరుగుతుందో తెలుసుకోవచ్చు..’ అంటూ సవాల్ విసిరారు.



ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు కేరళ, తెలంగాణల మధ్య కాదని, కేరళలోని యూడీఎఫ్, ఎల్డీఎఫ్‌ల మధ్య జరుగుతున్నాయన్న వాస్తవాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విజయన్ గ్రహించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తెలంగాణలో అమలవు తున్న సంక్షేమ, మిగతా 2లో

## “అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్తేమీ కాదు.

పేదల భూములే దొరికాయా?

ప్రజలకు ఇచ్చిన హామీల అమలును గాలికొదిలేసి.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేదల భూములపై పడిందని, పరిశ్రమలకు భూ్సకరణ పేరుతో ఆక్రమణకు దిగడం దుర్మార్గమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.
పరిగి నియోజకవర్గం కాడ్లాపూర్, రాపోలు గ్రామాల్లో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతులనుంచి 1200 ఎకరాల భూమిని బలవంతంగా లాక్కొంటున్నారని యన ఒక ప్రకటనలో ఆరోపించారు.
పోరాడుతున్న రైతులకు బాసటగా నిలిచేందుకు వెళ్తున్న హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి తదితర నేతలను గృహనిర్బంధం, అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు.



ప్రజలకు ఇచ్చిన హామీల అమలును గాలికొదిలేసి.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేదల భూములపై పడిందని, పరిశ్రమలకు భూ్సకరణ పేరుతో ఆక్రమణకు దిగడం దుర్మార్గమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పరిగి నియోజకవర్గం కాడ్లాపూర్, రాపోలు గ్రామాల్లో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతులనుంచి 1200 ఎకరాల భూమిని బలవంతంగా లాక్కొంటున్నారని యన ఒక ప్రకటనలో ఆరోపించారు. పోరాడుతున్న రైతులకు బాసటగా నిలిచేందుకు వెళ్తున్న హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి తదితర నేతలను గృహనిర్బంధం, అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నా మన్నారు.పరిగి భూసేకరణ బాధితులను పరామర్శించేందుకు వెళు _న్న బీఆర్ఎస్ నేతల అరెస్టులు, గృహనిర్బంధాలపై మిగతా 2లో

## బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు విష నాగులు: ఖర్గే



కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే మరో వివాదానికి తెర తీశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు విష నాగులని, వాటిని చంపేయాలని పిలుపునిచ్చారు.
ఈ వ్యాఖ్యలపై మండిపడిన బీజేపీ నేతలు ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే మరో వివాదానికి తెర తీశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు విష నాగులని, వాటిని చంపేయాలని పిలుపునిచ్చారు. మిగతా 2లో

## బీజేపీ అధికారంలోకి వస్తే

# రాష్ట్రంలో మార్పు మొదలవుతుంది

**గూఢచర్యం చేసే వ్యక్తులకు దేశంలో స్థానం లేదు**

- పశ్చిమ బెంగాల్‌లో ఒక్కసారి బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మార్పు మొదలవుతుందని కేంద్రమంత్రి అమిత్ షా అన్నారు.
- పశ్చిమ బెంగాల్‌లో అభివృద్ధి జరగాలన్నా, అక్రమ చొరబాటుదారులను తరిమికొట్టాలన్నా అది బీజేపీకే సాధ్యమని అన్నారు.



పశ్చిమ బెంగాల్‌లో ఒక్కసారి బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మార్పు మొదలవుతుందని కేంద్రమంత్రి అమిత్ షా అన్నారు. అసోంలోని బరాక్ లోయలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, మిగతా 2లో

## తెలంగాణ ఆడిట్‌శాఖ

# దేశంలోనే నంబర్ వన్: భట్టి

**మూడుసార్లు రాష్ట్రం ఈ ర్యాంకును సాధించింది**

- ఆన్‌లైన్ ఆడిటింగ్‌లో అ త్యుత్తమ ప్రమాణాల తో తెలంగాణ ఆడిట్ శాఖ దేశంలోనే నెంబర్ వ న్‌గా నిలిచిందని, వరు సగా మూడు సార్లు మొదటి ర్యాంకు సాధించిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్ర మార్క తెలిపారు.
- తెలంగాణలోని అన్ని ప్రభు త్వ వ్యవస్థలు బలంగా పనిచేస్తున్నాయని చెప్పారు.



ఆన్‌లైన్ ఆడిటింగ్‌లో అత్యుత్తమ ప్రమాణాల తో తెలంగాణ ఆడిట్ శాఖ దేశంలోనే మిగతా 2లో

## విద్యారంగంలో బలోపేతానికి

# ప్రాధాన్యత ఇస్తున్నాం



- బుధవారం రాష్ట్ర క్రీడలు, యువజన, పశువర్ధక శాఖ మంత్రి వాకిటీ శ్రీహరి వనపర్తి జిల్లా కేంద్రంలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి లతో కలిసి రూ. 1.20 కోట్ల ఎంపీ నిధులతో నిర్మించిన ఎస్సీ సంక్షేమ బాలికల హాస్టల్ భవనాన్ని ప్రారంభించి, రూ. 80 లక్షలతో మర్రికుంట,కేజీవిబీ పాఠశాల లో మౌళిక వసతుల కల్పన పనులకు శంకుస్థాపన చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగం అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, మిగతా 2లో

## మీ రాజకీయాల కోసం ప్రాజెక్టులతో

# చెలగాటం ఆడొద్దు

**రేవంత్ ఆలోచనలన్నీ పేదల భూములపైనే**

**ప్రభుత్వానికి ఎందుకంత భయం?**

**ఇంత నిర్లక్ష్యమా?**

- పరిశ్రమల పేరిట 40 వేల ఎకరాలు లాక్కునేలా ప్రణాళికలు
- రేవంత్‌ను మించిన రావణాసురుడు రాష్ట్రంలో మరొకరు లేరు
- పరిగి నియోజకవర్గంలో భూములు కోల్పోతున్న రైతుల పరామర్శకు వెళ్లిన హరీశ్..అడ్డుకున్న పోలీసులు
- సూర్యుడి చుట్టూ భూమి తిరిగినట్లు సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలన్నీ పేదల భూములపైనే ఉన్నాయని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు.
- దళిత, గిరిజన, బలహీనవర్గాల భూములపై గద్దల్లా వాలుతూ ఇందిరమ్మ పాలనలో ఇచ్చిన పట్టాలను లాక్కుంటున్నారని మండిపడ్డారు.
- వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కాల్లాపూర్, రాపోల్‌లో పారిశ్రామిక పార్కు మూలంగా భూములు కోల్పోతున్న రైతులను పరామర్శించేందుకు కోకాపేటలోని తన నివాసం నుంచి హరీశ్ బయలుదేరి వెళ్లారు.

సూర్యుడి చుట్టూ భూమి తిరిగినట్లు సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలన్నీ పేదల భూముల పైనే ఉన్నాయని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శిం చారు. దళిత, గిరిజన, బలహీన వర్గాల భూములపై గద్దల్లా వాలుతూ ఇందిరమ్మ పాలనలో ఇచ్చిన పట్టాలను లాక్కుంటు న్నారని మండిపడ్డారు. వికారాబాద్ మిగతా 2లో



## రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోంది: కవిత



- ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తా..
- దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చిన సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు.

దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చిన సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు మిగతా 2లో

## ‘యుద్ధం ఆగదు.. లెబనాన్‌పై దాడులు కొనసాగుతాయి

ఈ శాంతి నిర్ణయానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలుపుతూనే.. మరో సంచలన విషయాన్ని బయట పెట్టారు. ఈ కాల్పుల విరమణ ఒప్పందం లెబనాన్‌కు మాత్రం వర్తించదంటూ నెతన్యాహు కార్యాలయం స్పష్టం చేసింది.హార్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం, ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలపై దాడులను నిలిపి వేయడం వంటి షరతులకు ఇరాన్ అంగీకరించిన నేపథ్యంలోనే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారని ఇజ్రాయెల్ పేర్కొంది. ఇరాన్ అణు కార్యక్రమం, క్షిపణి ప్రయోగాలు, ఉగ్రవాద కార్యకలాపాల నుంచి ప్రపంచానికి ముప్పు కలగకుండా అమెరికా చేస్తున్న ప్రయత్నాలను తాము సమర్థిస్తున్నట్లు నెతన్యాహు వెల్లడించారు. ఇరాన్‌తో జరగబోయే చర్చల్లో ఇజ్రాయెల్, దాని మిత్ర దేశాల ప్రయోజనాలకు భంగం కలగకుండా చూస్తామని అమెరికా తమకు హామీ ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు.ఇక్కడ గమనించదగ్గ విషయం ఏమిటంటే.. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేసిన ప్రకటనకు, ఇజ్రాయెల్ వైఖరికి మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. “లెబనాన్ సహా అన్ని ప్రాంతాల్లో కాల్పుల విరమణ అమల్లోకి వస్తుంది” అని షెహబాజ్ షరీఫ్ ప్రకటించగా.. నెతన్యాహు మాత్రం లెబనాన్‌ను ఈ పరిధి నుంచి మినహాయించారు అని తెలిపారు. అంటే ఇరాన్‌తో యుద్ధం ఆగినా.. లెబనాన్‌లోని హిజ్బుల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతాయనేది స్పష్టం అవుతోంది.మరోవైపు ఇరాన్ ప్రతిపాదించిన తన 10 సూత్రాల శాంతి ప్రణాళికలో.. తమ మిత్రదేశాలపై కూడా దాడులు చేయకూడదని ఒక ప్రధాన షరతును విధించింది. అయితే ఇజ్రాయెల్ మాత్రం ఈ షరతును ఏమాత్రం పట్టించుకోకుండా దక్షిణ లెబనాన్‌లోని ప్రధాన నగరాల లక్ష్యంగా ఐడీఎఫ్ దళాలతో భీకర దాడులు చేస్తోంది. కాల్పుల విరమణ చర్చలు జరుగుతున్నప్పటికీ.. లెబనాన్ సరిహద్దులో ఇజ్రాయెల్ తన సైనిక చర్యలను మరింత ఉధృతం చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. చూడాలి మరి ఈ కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతుందా లేదా ఇజ్రాయెల్ చేస్తున్న దాడులతో ఆగిపోతుందా అనేది.

## ప్రపంచశాంతికి గొప్పరోజు.. పశ్చిమాసియాలో సువర్ణోధ్యాయం

ఇది గొప్పరోజని మీడియా సమావేశంలో తెలిపారు.అలాగే పశ్చిమ ఆసియాలో ఇదొక సువర్ణోధ్యాయం కాబోతోందన్నారు. ఇరాన్ కు ఇక చాలు అని అనిపించిందని.. యుద్ధం పేరు ప్రస్తావించకుండా పేర్కొన్నారు. ఇక ఇరాన్ టెహ్రాన్ నిర్మాణాన్ని ప్రారంభించుకోవచ్చన్నారు.హార్ముజ్ జలసంధి రీఓపెన్ కోసం ప్రపంచదేశాలన్నీ ఎదురుచూస్తున్న క్రమంలో.. తాము ఈ నిర్ణయం తీసుకున్నామని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఆ జలసంధి మీదుగా అన్ని రవాణాలు సజావుగా జరిగేందుకు అమెరికా బలగాలు ఉంటాయన్నారు. అన్నీ సవ్యంగా జరిగేందుకు అమెరికా మద్దతు పూర్తిగా ఉంటుందన్నారు.ఇరాన్ కు మున్ముందు మంచిరోజులు ఉన్నాయని తెలిపారు. ఈ కాల్పుల విరమణ ఒప్పందం వెనుక చైనా హస్తం కూడా ఉందా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. ఆ విషయం తన దృష్టికి కూడా వచ్చిందని, అది నిజమేనని అనుకుంటున్నట్లుగా చెప్పారు.

## మీడియా సంస్థలపై వైసీపీ నేతల బెదిరింపు ధోరణి సరికాదు

గతంలో కేసీఆర్ హయాంలో ఉన్నప్పుడు ఇదే తరహా దాడులు చేసేవారని ప్రస్తావించారు. రాజకీయ విమర్శలు ఉంటే రాజకీయంగా చూసుకోవాలని.. బెదిరింపు ధోరణి సరికాదన్నారు. బాధ్యతాయు తమైన ఏబీఎన్ లాంటి సంస్థపై వైసీపీ నేతలు చేసిన దాడిని ఖండిస్తున్నామని రామచందర్ రావు పేర్కొన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటే తమ లక్ష్యమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ప్రకటించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, వచ్చే ఎన్నికల్లో బీజేపీదే అధికారమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎ?సను రాష్ట్ర ప్రజలు మరచిపోయారని అన్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకలను సోమవారం రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాంచందర్‌రావు మాట్లాడుతూ సామాన్య కార్యకర్తలే బలగంగా బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించిందన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్‌పేయి వంటి మహనీయులు వేసిన పునాదులపై పార్టీ అప్రతిహతంగా దూసుకుపోతోందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ‘వికసిత్ భారత్’ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పార్టీ కేడర్‌కు విజ్ఞప్తి చేశారు. కాగా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఫోన్‌లో రాంచందర్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, పార్టీ జాతీయ నాయకుడు మురళీధర్ రావు, శాసనమండలిలో పార్టీ ఫ్లోర్ లీడర్ ఏవీఎన్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ పాల్గొన్నారు

## బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు విష నాగులు: ఖర్గే

ఈ వ్యాఖ్యలపై మండిపడిన బీజేపీ నేతలు ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసోంలోని నీలంబజార్‌లో నిర్వహించిన సభలో సోమవారం ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ప్రకారం... నమాజ్ చేసే సమయంలోనైనా విష నాగు కనిపిస్తే నమాజ్ ఆపి.. చంపాలని ఉందని పేర్కొన్నారు. లేదంటే మనుగడ ఉండదని చెప్పారు. ఇక్కడ ఆ విష నాగులు బీజేపీ, ఆర్ఎస్ఎస్ లేనని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా.. బీజేపీ వారిని చంపాలని ముస్లింలను కాంగ్రెస్ రెచ్చగొడుతోందని ఆరోపించారు. ఇండియన్ జిహాదీ కాంగ్రెస్ అని ఎద్దేవా చేశారు.

## విద్యారంగంలో బలోపేతానికి ప్రాధాన్యత ఇస్తున్నాం

ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.బుధవారం రాష్ట్ర క్రీడలు, యువజన, పశువర్ధక శాఖ మంత్రి వాకిటీ శ్రీహరి వనపర్తి జిల్లా కేంద్రంలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి లతో కలిసి రూ. 1.20 కోట్ల ఎంపీ నిధులతో నిర్మించిన ఎస్సీ సంక్షేమ బాలికల హాస్టల్ భవనాన్ని ప్రారంభించి, రూ. 80 లక్షలతో మర్రికుంట,కేజీవిబీ పాఠశాల లో మౌళిక వసతుల కల్పన పనులకు శంకుస్థాపన చేశారు. మంత్రి వాకిటి శ్రీహరి ఎస్సీ సంక్షేమ హాస్టల్ విద్యార్థినులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగం అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి స్వయంగా సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉండి చదువుకున్నారని, అందుకే అయన సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు ప్రాధాన్యత ఇస్తూ నూతన భవన నిర్మాణానికి సహకరించరన్నారు. వనపర్తి లో ఇంత మంచి హాస్టల్ భవనాన్ని నిర్మించినందుకు ఎంపీ ని అభినందించారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, విద్యార్థులు సైతం ఎంపీ మల్లు రవికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ మల్లురవి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్లు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోంది: కవిత

కల్వకుంట్ల కవిత విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. ఈరోజు(బుధవారం) తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు.రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేదెవరు అంటే ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు.ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌ని పైసలు అడిగితే నో రాహుల్ జీ అని రేవంత్‌రెడ్డికి సమాధానం చెబుతున్నారని అన్నారు. కానీ కేరళ ఎన్నికల కోసం ఎంత ఖర్చయినా పెడుతున్నారని విమర్శించారు. అప్పర్ తుంగభద్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. జాతీయ హోదా కారణంగా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాయేనని.. కానీ ఈ విషయంలో రేవంత్‌రెడ్డి ఎందుకు మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని నిలదీశారు. అటు కాంగ్రెస్‌ను, ఇటు బీజేపీని మెయింటెయిన్ చేస్తూ ప్రజలను మాత్రం మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. తెలంగాణ జాగృతి తరఫున వచ్చే పార్టీ.. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని భరోసా కల్పించారు. అంతర్జాతీయ స్థాయిలో నిపుణులతో సమావేశమై ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తున్నానని చెప్పుకొచ్చారు. కొత్త తరహా రాజకీయాలు, ప్రజల కోసం మంచి చేసే రాజకీయాలు ఎలా ఉంటాయో చూపిస్తామని కవిత పేర్కొన్నారు.

# కేరళ, తెలంగాణ మధ్య ఎన్నికలు కావివి

అభివృద్ధి పథకాలను విజయన్ ఎప్పుడైనా వచ్చి పరిశీలించవచ్చని పేర్కొన్నారు. ‘పినరయి విజయన్‌తో పాటు కేరళ కమ్యూనిస్టు మహిళా నేతలను కూడా నేను తెలంగాణకు ఆహ్వానిస్తున్నా. రాష్ట్రంలోని ఏ మూలకైనా వెళ్లి మేం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించవచ్చు. అతిథులుగా మీకు అన్ని ఏర్పాట్లు చేస్తాం. ఎప్పుడైనా వచ్చి మా రాష్ట్రంలో ఏం జరుగుతుందో తెలుసుకోవచ్చు..’ అంటూ సవాల్ విసిరారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో చివరి రోజు మంగళవారం..కోవలం, మాలవిక్కర, పతానపురం నియోజకవర్గాల్లో యూడీఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ రేవంత్ రోడ్‌షోలు నిర్వహించారు. ఈ రోడ్‌షోల్లో అలాగే అక్కడి మీడియాతో ముఖ్యమంత్రి మాట్లాడారు. విజయన్ హయాం ముగిసింది..: ‘కేరళలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసిన ఘనత కాంగ్రెస్ సీఎంలు కరుణాకరన్, ఉమెన్ చాందీలదే. పినరయి విజయన్ హయాం ముగిసింది. ఆయన 120 నెలల పాలన వైఫల్యానికి ప్రతీకగా నిలిచింది. ఆయన వైదొలిగే సమయం ఆసన్నమైంది. మూడింట రెండొంతుల మెజార్టీతో కేరళలో యూడీఎఫ్ పాలన రాబోతోంది. విజయన్ గాడ్‌ఫాదర్ నరేంద్ర మోదీ ఢిల్లీలో ఉన్నారు. ఆయనే విజయన్‌ను కేసుల నుంచి ర క్షిస్తున్నారు. దేశం కోసం జీవితాలు, ఆస్తులను త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని, కేజ్రీవాల్‌తో సహా అనేక మంది నేతలను వేధిస్తున్న కేంద్రం.. విజయన్ జోలికి ఎందుకు వెళ్లడం లేదు? మోదీ, విజయన్‌ల మధ్య అవగాహనతోనే కేసులు, అరెస్టులు లేవు. వారిద్దరి బంధాన్ని కేరళ ప్రజలు అర్థం చేసుకున్నారు. పోలింగ్ బూత్‌కు వెళ్లి సరైన నిర్ణయం చెపుతారు..’అని సీఎం రేవంత్ అన్నారు.

కొనసాగుతున్న లేఖల యుద్ధం

కేరళ సీఎం విజయన్, తెలంగాణ సీఎం రేవంత్‌ల మధ్య మాటల యుద్ధం లేఖల రూపంలో సాగుతూనే ఉంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా రేవంత్ కేరళ వెళ్లి చేసిన వ్యాఖ్యలకు ‘ఎక్స్’వేదికగా విజయన్ కౌంటర్ ఇవ్వగా, విజయన్‌కు లేఖ రాస్తూ రేవంత్ అంతే ధీటుగా స్పందించారు. దీనికి మరోమారు విజయన్ లేఖ రూపంలో స్ట్రాంగ్ కౌంటర్ ఇవ్వగా రేవంత్ మరోసారి ప్రతి లేఖ రాశారు. ‘కేరళ ప్రభుత్వ పనితీరుపై నేను గౌరవంగా, హుందాగా స్పందించాలని అనుకున్నా. కానీ మీ ప్రతిస్పందనలో అభ్యంతరకరమైన భాషను వాడారు. నేనెప్పుడూ ప్రత్యర్థుల తొందరపాటు వ్యాఖ్యలపై ఆవేశపూరితంగా స్పందించను. అయితే మీరు నీతి ఆయోగ్ ఇచ్చిన 2023--24 నివేదికను ఉదహరిస్తున్నారు. ఆ సమయంలో మేం అధికారంలో లేము. అది బీఆర్ఎస్, బీజేపీల పదేళ్ల దుష్పరిపాలనలో చివరి దశ. మేం అధికారంలోకి వచ్చిన 28 నెలల్లో ఏం జరిగిందనే దాన్ని ఆధారంగా చేసుకుని మమ్మల్ని అంచనా వేయండి. తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ తదితర ఆర్థిక సూచీల్లో ఆర్‌బీఐ హ్యాండ్‌బుక్ 2024--25 గణాంకాల ప్రకారం కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాలను తెలంగాణ అధిగమించింది. దేశంలోనే ముందు స్థానంలో నిలిచింది.

బంగారం స్మగ్లింగ్ కేసు ఏమైంది?

నీతి ఆయోగ్ ఇచ్చిన అవినీతి ర్యాంకులను కూడా నేను గౌరవిస్తాను. కానీ మీ ప్రభుత్వం స్వచ్ఛమైనది అయితే బంగారం స్మగ్లింగ్ కేసు ఎందుకు అపరిష్కృతంగా మిగిలిపోయింది. మీ కార్యాలయంలోని ఉన్నతాధికారులు, కీలక వ్యక్తులకు సంబంధాలున్నాయని ఆధారాలతో సహా బయటపడినా చర్యలేవి? శబరిమల అయ్యప్ప ఆలయం నుంచి 4.5 కిలోల బంగారం అక్రమ తరలింపు ఆరోపణలకు ఎందుకు జవాబు చెప్పడం లేదు? మా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్--2047 దార్శనికతతో ముందెకెళుతోంది. అలాగే కేరళలో రాబోయే కొద్ది రోజుల్లో ఏర్పాటయ్యే కొత్త ప్రభుత్వం ’నవ కేరళ’దార్శనికతను అమలు చేస్తుందని నేను బలంగా విశ్వసిస్తున్నాను. కేరళ ప్రజలు త్వరలోనే ఈ మేరకు నిర్ణయం తీసుకుంటారు. జరగాల్సింది కూడా అదే..’అని రేవంత్ ఆ లేఖలో పేర్కొన్నారు. కాగా కేరళ ఎన్నికల ప్రచారం ముగించిన సీఎం హైదరాబాద్ చేరుకున్నారు.

సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, కె. అచ్చెన్నాయుడు, పి. నారాయణ, కందుల దుర్గేశ్, టీజీ భరత్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ సహా పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.పరిశ్రమలు, విద్యుత్, ఐటీ, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి కీలక రంగాల్లో ఈ కొత్త పెట్టుబడులు రానున్నాయి. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడే ఈ ప్రాజెక్టులపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా, అమరావతి క్వాంటం వ్యాలీలో మూడు ప్రతిష్ఠాత్మక సంస్థల ఏర్పాటుకు కూడా ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం విశేషం. ఈ నిర్ణయంతో రాజధాని ప్రాంతంలోనూ పారిశ్రామిక కార్యకలాపాలు ఊపందుకోనున్నాయి. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, వాటి ద్వారా లభించే ఉద్యోగాల వివరాలను ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌లో పొందుపరచడం ద్వారా ప్రజలకు పారదర్శకంగా సమాచారం అందించాలని సీఎం అధికారులను ఆదేశించారు.పునరుత్పాదక ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా, రాయలసీమ జిల్లాల్లో సౌర విద్యుత్ ఉత్పత్తికి అపారమైన అవకాశాలు ఉన్నాయని, ఈ ప్రాంతాన్ని ‘సోలార్ హబ్’గా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 325 గిగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని అధికారులు వివరించగా, ఈ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం సూచించారు. ఉత్పత్తి అయిన విద్యుత్‌ను రాష్ట్ర, జాతీయ గ్రిడ్‌లకు అనుసంధానించాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఇతర రాష్ట్రాలకు విద్యుత్ సరఫరా చేసేందుకు వీలుగా శక్తిమంతమైన ట్రాన్స్‌మిషన్ లైన్లను ఇప్పటి నుంచే సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు.ఎలక్ట్రానిక్స్ రంగంలో, ముఖ్యంగా కన్స్యూమర్ ఉత్పత్తుల తయారీలో ఆంధ్రప్రదేశ్‌ను ఒక కీలక కేంద్రంగా మార్చాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. శ్రీసిటీ, కొప్పర్తి, అనంతపురం వంటి ప్రాంతాలలో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ పరిశ్రమల ఏర్పాటుకు పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించాలని ఆదేశించారు. దీనితో పాటు, రాష్ట్రంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) ఏర్పాటుపైనా ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ఏపీని జీసీసీలకు కేంద్రంగా మార్చాలని సూచించారు.

## మీ రాజకీయాల కోసం ప్రాజెక్టులతో చెలగాటం ఆడొద్దు

జిల్లా పరిగి నియోజకవర్గం కాళ్లాపూర్, రాపోల్‌లో పారిశ్రామిక పార్కు మూలంగా భూములు కోల్పోతున్న రైతులను పరామర్శించేందుకు మంగళవారం కోకాపేటలోని తన నివాసం నుంచి హరీశ్ బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ పచ్చటి పొలాల్లో పరిశ్రమల పేరిట రైతుల జీవితాలతో రేవంత్ ప్రభుత్వం ఆడుకుంటోందన్నారు. రేవంత్ రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్నారని, ఇది గడీల పాలన, బేడీల పాలన, నిర్బంధాల పాలన, దుర్మార్గపు పాలన అని, రైతులను పరామర్శించడానికి వెళ్తుంటే పోలీసులు అడ్డుకోవడం దారుణమన్నారు. తాము అరెస్టులు చేయమని,, తమది ప్రజాపాలన అని ఆదిలాబాద్ జిల్లా సభలో సీఎం చెప్పి 24 గంటలు కాకముందే ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులను అరెస్టు చేయడం దౌర్జన్యమన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఒక్కటి కూడా అమలు చేయకుండా అన్యాయంగా పేద రైతుల భూములు లాక్కునేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, పరిశ్రమల పేరిట 40 వేల ఎకరాలు లాక్కునేలా ప్రణాళికలు చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు.భూములు కోల్పోతున్న రైతులను పరామర్శించేందుకు మెళ్తుంటే ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని హరీశ్ ప్రశ్నించారు. రేవంత్ పాలనలో ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్యం ఇస్తామని చెప్పి నేడు ప్రతిపక్షాలపై ఎదురుదాడి చేస్తున్నారున్నారు. ప్రజా సమస్యలు మాట్లాడితే అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేస్తున్నారని, రాష్ట్రంలో నడుస్తున్న పోలీసు రాజ్యం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. రెండు మూడు పంటలు పండే పచ్చని భూముల్లో పరిశ్రమలు పెట్టాలనుకోవడం దారుణమని, కాళ్లాపూర్, రాపోలులో భూసేకరణ నోటిఫికేషన్ రద్దు చేసేంత వరకు పోరాటం ఆగదన్నారు. రేవంత్ పాలన అంతా బోగస్ మాటలు, బోగస్ గ్యారంటీలు. రేవంత్‌ను మియిచిన రావణాసురుడు రాష్ట్రంలో మరొకరు లేరన్నారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్ గెలిచే పరిస్థితి లేదని, కాంగ్రెస్‌కు సింగిల్ డిజిట్ సీట్లతో ప్రతిపక్ష హోదా కూడా దక్కదన్నారు. రేవంత్ మళ్లీ గెలవడం పగటి కల అని, వచ్చేది రామరాజ్యం, కేసీఆర్ రాజ్యమేనని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు.ద పరిగి ఇండస్ట్రియల్ పార్క్ బాధిత రైతులను కలిసేందుకు బుయల్దేరిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్ రావును నార్సింగి అప్పా జంక్షన్ వద్ద పోలీసులు అడ్డుగించి అదుపులోకి తీసుకున్నారు. ఆయన వెంట బయలుదేరిన మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరరెడ్డి తదితరులను లారీలు అడ్డుపెట్టి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అరెస్టు చేసిన నేతలను ఔటర్ రింగు రోడ్డు మీదుగా శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మంగళవారం ఉదయం నుంచే హరీశ్‌రావు నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. దీంతో ఆయన నివాసానికి పెద్ద ఎత్తున చేరుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. శంషాబాద్ పోలీసు స్టేషన్ ఎదుట కూడా బీఆర్ఎస్ కార్యకర్తలు బైఠాయించారు. మంగళవారం మధ్యాహ్నం హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి తదితరులను పోలీసులు విడుదల చేశారు.కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ధ్వజమెత్తారు.ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. కాళేశ్వరం, దేవాదుల మోటార్లను పదే పదే ఆన్, ఆఫ్ చేయడంపై తీవ్ర ఆందోళన కలిగిస్తోందని భారీ నీటి పారుదల మోటార్లను ఇష్టానుసారం స్టార్ట్, స్టాప్ చేయడం ఇంజనీరింగ్ నిబంధనలకు విరుద్ధం అని ఇలా చేస్తే వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంప్లర్స్, మోటార్లు పాడైపోయే ప్రమాదం ఉందన్నారు. పంపులు, మోటార్లు పాడయ్యేలా కావాలనే కుట్రకు తెరలేపి ఆ నెపాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారా అంటూ ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ పాలనాపరమైన నిర్లక్ష్యమా? లేక కావాలనే చేస్తున్న కుట్రనా? అని నిలదీశారు.భారీ మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసినవి, పదే పదే ఆపితే తీవ్ర నష్టం తప్పదని హరీశ్ రావు హెచ్చరించారు. వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులను ఇలా నిర్లక్ష్యంగా వాడటం శోచనీయం అని చందలాపూర్ సహా ప్యాకేజీ 6, 8, 10, 11, 12 లలో మోటార్ల ఆపరేషన్ తీరు తీవ్ర అభ్యంతరకరం అన్నారు. తక్షణమే మోటార్లను పదే పదే ఆన్, ఆఫ్ చేసే అశాస్త్రీయ విధానాన్ని ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ నిబంధనల ప్రకారం, డిజైన్ కు అనుగుణంగా నిరంతరాయంగా పంపులు నడిపించాలని మీ రాజకీయాల కోసం తెలంగాణ రైతుల జీవనాడి అయిన ప్రాజెక్టులతో చెలగాటం ఆడొద్దని హరీష్ రావు హెచ్చరించారు. కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ధ్వజమెత్తారు. భారీ నీటిపారుదల మోటార్లను ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

## బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మార్పు మొదలవుతుంది

పశ్చిమ బెంగాల్‌లో అభివృద్ధి జరగాలన్నా, అక్రమ చొరబాటుదారులను తరిమికొట్టాలన్నా అది బీజేపీకే సాధ్యమని అన్నారు.అసోంలోని బరాక్ ప్రాంతంలో బెంగాలీలు ఎక్కువగా ఉంటారు. దీనితో ఆయన ఇక్కడ చొరబాటుల అంశాన్ని ప్రస్తావించారు.పౌరసత్వ చట్టసవరణ ప్రకారం గూఢచర్యం చేసే వ్యక్తులకు దేశంలో స్థానం లేదని అన్నారు. కానీ ఈ చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెడ్ కార్పెట్ వేసి మరీ అక్రమ చొరబాటుదారులకు ప్రవేశం కల్పిస్తోందని విమర్శించారు. అక్రమ చొరబాటుదారులకు ఆశ్రయమిచ్చేందుకు భారత్ ఏమీ ధర్మసత్రం కాదని వ్యాఖ్యానించారు. బెంగాల్‌లో బీజేపీకి అధికారం ఇస్తే మార్పు చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు.బెంగాల్‌లో ఇప్పటికే తిష్టవేసిన చొరబాటుదారులను వారి దేశానికి తరిమికొడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులకు అసలు ప్రజల కష్టాలు తెలుసుకోవాలనే ఉద్దేశం ఉండదని విమర్శించారు. రాహుల్ గాంధీ నిరసనకారులను కూడా ప్రశంసిస్తారని ఎద్దేవా చేశారు. అస్సామీ, బెంగాలీలను సంప్రదాయ భాషలుగా ప్రకటించేందుకు మోదీ ఆలోచన చేస్తున్నారని తెలిపారు.అస్సాంలో బీజేపీని తిరిగి గెలిపిస్తే.. చొరబాటుదారులు రాకుండా అడ్డుకుంటామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. చొరబాటుదారులు వివాహ చట్టాలను దుర్వినియోగం చేస్తున్నారని, నాలుగేసి పెళ్లిళ్లు చేసుకుంటున్నారని.. దీనిపై నిషేధం విధిస్తామని, రాష్ట్రంలో ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేస్తామని చెప్పారు. అయితే, ఈ ఉమ్మడి పౌర స్మృతిని గిరిజన ప్రాంతాలను వర్తింపజేయబోమని, ఈ విషయంలో కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని అమిత్‌షా పేర్కొన్నారు.ఈ నెల 9వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న అస్సాంలో శుక్రవారం బీజేపీ నిర్వహించిన ఎన్నికల సభల్లో అమిత్‌షా ప్రసంగించారు. ఇటీవల పొరుగురాష్ట్రమైన మేఘాలయలోని గరావ్ హిల్స్‌లో చోటు చేసుకున్న హింసాకాండ గురించి ప్రస్తావిస్తూ.. గిరిజన మహిళల్ని పెళ్లి చేసుకొని గరావ్ కౌన్సిల్‌లో అధికారం హస్తగతం చేసుకోవాలని చొరబాటుదారులు భావించారని, దీనివల్లే వివాదం తలెత్తిందని అమిత్‌షా తెలిపారు. అస్సాంను చొరబాటుదారుల కేంద్రంగా తయారుచేయాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఆ చొరబాటుదారులందరినీ బీజేపీ ప్రభుత్వం వెనక్కి పంపుతోందని, మరోసారి అధికారం ఇస్తే.. చొరబాటుదారులు లేకుండా చేస్తామన్నారు. మోదీ పాలనలో గత 11 ఏళ్లలో గిరిజన సంక్షేమానికి రూ.1.38లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ప్రతీ గిరిజన కుటుంబానికి ఒక ఆవు, ఒక బర్రె ఇస్తామని హామీ ఇచ్చారు.

# తెలంగాణ ఆడిట్‌శాఖ దేశంలోనే నంబర్ వన్: భట్టి

నెంబర్ వ న్‌గా నిలిచిందని, వరు సగా మూడు సార్లు మొదటి ర్యాంకు సాధించిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్ర మార్క తెలిపారు. తెలంగాణలోని అన్ని ప్రభు త్వ వ్యవస్థలు బలంగా పనిచేస్తున్నా యని చెప్పారు. రాష్ట్రంలో అమల్లో ఉన్న ఆన్‌లైన్ ఆడిటింగ్ వ్యవస్థను పరిశీలించేందుకు రెండు రోజుల కిందట వచ్చిన గుజరాత్ ఆడిట్ శాఖ ఉన్నతాధికారుల బృందం మంగళవారం సచివాలయంలో భట్టితో భేటీ అయింది. ఈ సందర్భంగా వారికి సాదర స్వాగతం పలికిన భట్టి.. ఆన్‌లైన్ ఆడిటింగ్ అధ్యయనానికి అవస రమైన సహాయ సహకారాలు పూర్తి స్థాయిలో అందజేస్తామని తెలిపారు. గుజరాత్ అధికా రులు మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు గ్రామ పంచాయతీలను సందర్శించి ఆన్‌లైన్ ఆడిటింగ్‌ను అధ్యయనం చేస్తున్నామని, రాష్ట్రంలో ఆడిటింగ్ విధానం పారదర్శకంగా, సమర్థవంతంగా కొనసాగుతోందని కితాబి చ్చారు. సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఆడిట్ శాఖ డైరెక్టర్ నరసింహన్ తదితరులు పాల్గొన్నారు.ఆన్‌లైన్ ఆడిటింగ్‌లో అత్యుత్తమ ప్రమాణాలతో తెలంగాణ ఆడిటింగ్ విభాగం దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వరుసగా మూడుసార్లు రాష్ట్రం ఈ ర్యాంకును సాధించిందని తెలిపారు. ఈ విధానాన్ని పరిశీలించేందుకు రాష్ట్రానికి వచ్చిన గుజరాత్ ఆడిట్‌శాఖ ఉన్నతాధికారుల బృందం మంగళవారం సచివాలయంలో డిప్యూటీ సీఎంతో భేటీ అయింది. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆడిటింగ్ విభాగంతో పాటు అన్ని వ్యవస్థలు అత్యంతబలంగా ఉన్నాయని గుజరాత్ బృందానికి వివరించారు. కాగా రాష్ట్రంలోని పలు గ్రామ పంచాయతీలను రెండు రోజులుగా సందర్శిస్తున్నామని.. ఆన్‌లైన్ ఆడిటింగ్ విధానాన్ని అధ్యయనం చేస్తున్నామని గుజరాత్ బృందం తెలిపింది. తెలంగాణ ఆడిటింగ్ విధానం పారదర్శకంగా, సమర్థంగా కొనసాగుతోందని ద అభినందించింది. అత్యుత్తమ ప్రమాణాలతో ఆన్‌లైన్ ఆడిటింగ్‌లో తెలంగాణ ఆడిట్‌శాఖ దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిందని, వరుసగా మూడేండ్లు మొదటి ర్యాంక్ సాధించిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార తెలిపారు. రాష్ట్రంలో ఆన్‌లైన్ ఆడిటింగ్ వ్యవస్థను పరిశీలించేందుకు వచ్చిన గుజరాత్ ఆడిట్‌శాఖ ఉన్నతాధికారులతో మంగళవారం సచివాలయంలో భట్టి సమావేశమయ్యారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు అత్యంత బలంగా ఉన్నాయని గుజరాత్ అధికారులకు భట్టి వివరించారు. గత రెండ్రోజులుగా రాష్ట్రంలోని పలు గ్రామపంచాయతీలను సందర్శించి ఆన్‌లైన్ వ్యవస్థను అధ్యయనం చేస్తున్నామని, ఆడిటింగ్ వ్యవస్థ పారదర్శకంగా, సమర్థంగా కొనసాగుతుందని గుజరాత్ అధికారులు భట్టి విక్రమార్కకు వివరించారు.

## “అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్తేమీ కాదు.

ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను ఆయన ‘పిరికిపంద చర్యలు’గా అభివర్ణించారు. పరిగి నియోజకవర్గంలో తమ భూములను కాపాడుకోవడానికి పోరాడుతున్న రైతులకు మద్దతు తెలపడం నేరమా? అని కేటీఆర్ ప్రశ్నించారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ వంటి నేతలను అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన అన్నారు.రైతుల ఆవేదనను వినాల్సింది పోయి, వారికి మద్దతుగా వస్తున్న విపక్ష నేతలపై ఆంక్షలు విధించడం ద్వారా ప్రభుత్వం తన బలహీనతను బయటపెట్టుకుంటోందని కేటీఆర్ విమర్శించారు. “అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్తేమీ కాదు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి ఇలాంటి ఎన్నో ఆంక్షలను ఎదుర్కొన్నాం. ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడతాం” అని స్పష్టం చేశారు.పరిగిలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల అనుమతి లేకుండా సాగిస్తున్న బలవంతపు భూసేకరణను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ఎంతటి పోరాటానికైనా సిద్ధమని, బాధితులకు అండగా ఉంటామని చెప్పారు. అక్రమంగా నిర్బంధించిన నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు భారతదేశంలో అత్యంత విజయవంతమైన ‘స్టార్టప్ స్టేట్’తెలంగాణ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు అన్నారు. తెలంగాణ ప్రస్థానం అంటే ఆత్మగౌరవం, ఆకాంక్ష, పురోగతికి నిదర్శనమని చెప్పారు. అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ప్రతిష్ఠాత్మక కొలంబియా బిజినెస్ స్కూల్‌లో జరిగిన 21వ వార్షిక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్‌లో ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ సాధించిన ప్రగతిని వివరించారు.సుదీర్ఘ పోరాటం ద్వారా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పరిపాలన, ఆవిష్కరణలు, ఆర్థిక వృద్ధిలో దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు. ‘మేము అవకాశాల కోసం ఎదురుచూడలేదు. వాటిని అందిపుచ్చుకోవడానికి అద్భుతమైన పాలసీలను తయారు చేశాం. మౌలిక సదుపాయాలను కల్పించాం. తద్వారా పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని కలిగించి వృద్ధిని సాధించాం’అని కేటీఆర్ వివరించారు2027లో భారత్ 80వ స్వాతంత్ర్య దినోత్సవానికి సిద్ధమవుతున్న వేళ కేవలం పదేళ్లలోనే తెలంగాణ సాధించిన ఆర్థిక ప్రగతి గర్వకారణమన్నారు. రాష్ట్రాన్ని, దేశాన్ని నడిపే నాయకత్వానికి స్పష్టత ఉంటే జవాబుదారీతనం పెరుగుతుందని.. తద్వారా అభివృద్ధి వేగవంతమవుతుందని చెప్పారు. భవిష్యత్తు గురించి కేవలం మాటలు చెప్పడం కంటే, దానిని మనమే సృష్టించడం ఉత్తమమైన మార్గమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. భారతదేశ సమాఖ్య స్ఫూర్తిని కేటీఆర్ ప్రస్తావిస్తూ దేశాభివృద్ధి కేవలం ఒకే రకమైన విధానాల వల్ల కాకుండా ప్రతి రాష్ట్రం తనకున్న ప్రత్యేక బలాలను వినియోగించుకోవడం ద్వారా సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ‘భారత్ 28 ఇంజన్లుగల ఒక ఫార్ములా--1 రేసింగ్ కార్ లాంటిది. ప్రతి రాష్ట్రం తనదైన శైలిలో అభివృద్ధి చెందుతూ దేశ ప్రగతికి తోడ్పడాలి. అంతర్జాతీయ పెట్టుబడి నిర్ణయాలు చివరికి రాష్ట్రాలు, నగరాల స్థాయిలోనే జరుగుతాయి’అని కేటీఆర్ గుర్తుచేశారు. ఐటీ, పారిశ్రామిక రంగంలో తెలంగాణ అద్భుత ప్రగతి సాధించిందని తెలిపారు.2014 నుండి 2023 మధ్య కాలంలో తెలంగాణ సాంకేతిక రంగం సాధించిన గణాంకాలను కేటీఆర్ వివరించారు. ప్రభుత్వ వేగవంతమైన నిర్ణయాలు, పటిష్టమైన ఎకో సిస్టమ్ కారణంగానే హైదరాబాద్ గ్లోబల్ ఐటీ దిగ్గజాలకు చిరునామాగా మారిందన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ. నిరంతరం అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ

సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక

హైదరాబాద్, ఏప్రిల్ 6 (లోకల్ గైడ్: జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక గారు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూట్నీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరి చేస్తూ నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని, అర్హులైన జర్నలిస్టు ఆన్లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ మాసంలో అక్రడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, కమిషనర్ సిహెచ్. ప్రియాంక ప్రకటనలో తెలిపారు. అదేవిధం జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు జారీ చేయడం జరుగుతుందని, కావున జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

## ఉగాది మహిళ జాతీయ పురస్కార్ అవార్డు నృత్య కళ కారుణి లక్ష్మి సురభి శారద కు అవార్డు ప్రధానం చేశారు



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి)తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని రవీంద్రభారతి నందు మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కడపగాండ్ల డా. చక్రవర్తి యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ పరాభవనామ ఉగాది పురస్కారాలు వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వచ్ఛందంగా మూడు దశాబ్దాల నుండి శాస్త్రీయ నృత్య ప్రదర్శన సేవలు అందిస్తున్నందుకు ఆధ్యాత్మికంగా,సామాజికంగా ప్రజలతో కలిసి పని చేస్తున్నందుకు విశ్రాత కలెక్టర్ లక్ష్మీకాంతం,ఎం.వి.రావ్ ఫౌండేషన్ అధినేత లీలా మోహన్ కృష్ణ, మాజీ కేంద్రమంత్రివర్యులు వేణుగోపాలాచారి, విశ్రాంత జడ్జి మాల్యాద్రి,న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ డా. శివలీల రెడ్డి, దైవజ్ఞ శర్మ, మాజీ మంత్రి, అష్టావధాని చేతులమీదుగా ఉగాది మహిళా జాతీయ పురస్కారం 2026 కు సురభి లక్ష్మి శారద సంఘ సేవకురాలు అందుకున్నారు. పురస్కారం అందించినందుకు సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చక్రవర్తి యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన అవార్డు గ్రహీత సురభి లక్ష్మి శారద. ఉగాది పురస్కారం అందుకున్నందుకు అవార్డు గ్రహిత సభ్యులు, శాస్త్రీయ పెద్దలు,అభిమానులు, శ్రేయోభిలాషి ఫ్రీలాన్స్ పొయట్ జర్నలిస్ట్ విజయసంకల్పం ప్రసాద్, పలువురు ఆత్మీయులు అభినందనలు తెలిపారు. రిజిస్టర్డ్ డిప్లొమా ఇన్ నర్సింగ్ & మిడ్వైఫరీ, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ డివిజనల్ సెక్రటరీ, ఫ్యామిలీ మోటివేటర్ నీలా జ్యోతి మాట్లాడుతూసమాజ సేవలో ఒక భారత పౌరురాలుగా కూచిపూడి, శాస్త్రియ నృత్యం లోని ఎన్నో అత్యంత సాహసాలు, ఎన్నో ప్రత్యేకతలను తన స్వీయ దర్శకత్వంలో ఎన్నో ప్రదర్శనలు చేస్తూ, చేయిస్తూ ఎందరినో ప్రపంచానికి తెలియజేయాలనే సంకల్పం ఆమె లోని గొప్ప విషయం అని అన్నారు. సామాజిక సేవలు చేయడం అవార్డు గ్రహిత శాస్త్రీయ నృత్య కళా కారిణి సురభి లక్ష్మి శారద కే సాధ్యమైనదని అభినందించారు.


## 132 వ డివిజన్ న్యూ వివేకానంద నగర్ కాలనీలో నూతనంగా నిర్మాణంలో ఉన్న శ్రీ విజయ గణపతి ఆలయ అభివృద్ధి కోసం 1,00,000/- లక్ష రూపాయలు విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేసిన జాలిగం రాకేష్



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి)132 వ డివిజన్ న్యూ వివేకానంద నగర్ కాలనీలో నూతనంగా నిర్మాణంలో ఉన్న శ్రీ విజయ గణపతి ఆలయ అభివృద్ధి కోసం 1,00,000/- లక్ష రూపాయలు విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేసిన జాలిగం రాకేష్ ఈ సందర్భంగా కాలనీ పెద్దలు దాస్ గౌడ్ , సత్తయ్య గౌడ్ , విశాల్ , శంకర్ , దేవరాజు ని కలవడం ఆనందంగా ఉందని జాలిగం రాకేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాలికం రాకేష్ మాట్లాడుతూభక్తి, సేవ, సమాజ అభివృద్ధిఈ మూడు మార్గాల్లో ముందుకు ముందుకు సాగాలని కోరారుమీ సేవలో ఎల్లప్పుడూ ఉంటాననిలిజాలిగం రాకేష్ఉద్యమకారులు/బి ఆర్ ఎస్ సీనియర్నాయకులు కుత్బుల్లాపూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## అవయవ దానం ద్వారా ఐదుగురికి ప్రాణదానం

ఇ.వి. సతీష్ కుమార్‌కు వినమ్ర నివాళి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 09(లోకల్ గైడ్ న్యూస్):టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఇ.వి. శ్రీనివాస్ రావు తమ్ముడు, తెలుగు యువత రాష్ట్ర నాయకుడిగా సేవలందించిన ఇ.వి. సతీష్ కుమార్ (56) బ్రెయిన్ హెమరేజ్ కారణంగా హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం బ్రెయిన్ డెడ్ స్థితిలో కన్నుమూశారు.సామాజిక, రాజకీయ రంగాలలో చురుకుగా పనిచేసిన ఆయన ప్రజలకు చేరువైన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన అకస్మాత్తు మరణం కుటుంబ సభ్యులకు, స్నేహితులకు తీరని లోటుగా మిగిలింది.ఈ విషాద సమయంలోనూ కుటుంబ సభ్యులు అసాధారణ ధైర్యంతో ముందుకు వచ్చి, ఆయన అవయవాలను దానం చేయాలని నిర్ణయించారు. ఈ మహోన్నత నిర్ణయం ద్వారా ఐదుగురికి కొత్త జీవితం లభించనుంది. సమాజానికి ఆదర్శంగా నిలిచే ఈ చర్యను పలువురు అభినందిస్తున్నారు.ఈ సందర్భంగా సతీమణి ఇ.వి. అనురాధ, కుమారుడు ఇ.వి. అమయ్ రాణా మాట్లాడుతూ, ఆయన అవయవ దానం ద్వారా ఇతరులకు జీవం దక్కడం తమకు ఓదార్పునిచ్చిందని, ఆయన సేవా భావం ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఇక ఆయనఅంత్యక్రియలు శుక్రవారం (10-4-2026) ఉదయం 11 గంటలకు శివముక్తి ధామం, పద్మాక్షమ్మ గుట్ట హనుమకొండలో కుటుంబ సభ్యులు, ఆత్మీయుల సమక్షంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.సతీష్ కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.అవయవ దానం జీవదానం అనే సందేశాన్ని సమాజానికి అందించిన ఆయనకు ఇదే మా వినమ్ర నివాళి.మిత్రబృందం , కుటుంబ సభ్యులు తెలియజేశారు..

## చరిత్రాత్మకం... రాంజీ గోండ్ బలిధానం. నిజాం, బ్రిటిష్ పాలకులకు ఎదురునిలిచిన రాంజీ గోండ్.

వీరులను స్మరించుకోవాలి




నిర్మల్ జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 9. (లోకల్ గైడ్ ): నిర్మల్ గడ్డపై పోరాడి ప్రాణత్యాగం చేసిన వెయ్యి మంది వీరులను స్మరించు కోవాలని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ గారు సూచించారు.రాంజీ గోండ్ వర్ధంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని చైన్గేట్ లో గల విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ." ఏక కాలంలో అంగ్లేయులు, నైజాం పాలకులతో పోరాటం సాగించి, ప్రథమ స్వాతంత్ర సంగ్రామాన్ని ఈ నేలపై నడిపిన గోండ్ వీరుడే రాంజీ గోండ్ అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, మేడిశెమ్మే రాజు, జిల్లా ఆఫీస్ సెక్రటరీ అల్లం భాస్కర్,పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్ సుంకరి సాయి, సీనియర్ నాయకులు అయ్యన్న గారి రాజేందర్, కందుల హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## సిద్దిపేటలో దోపిడీ ముఠా అరెస్ట్ 72 గంటల్లో కేసు ఛేదించిన పోలీసులు

సీఐ శ్రీను నేతృత్వంలో వేగంగా దర్యాప్తు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 09:సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చేర్యిత మెడోస్‌లో ఏప్రిల్ 4, 2026న జరిగిన దోపిడీ ఘటనను పోలీసులు కేవలం 72 గంటల్లోనే ఛేదించారు. ఈ ఘటనపై జతీ. చీశీ. 62/2026గా 331(4), 310(2), 317(2) తీ/ష 49 దీచీూ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.సీపీ రశ్మీ పెరుమాళ్ ఆదేశాలతో 10 ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి, ఏసీపీ రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో సీఐ శ్రీను నేతృత్వంలో పోలీసులు వేగంగా దర్యాప్తు చేపట్టారు. ఇంటి వద్దనే ఫిర్యాదు స్వీకరించి, వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, 360 డిగ్రీల కోణంలో నిరంతరం పరిశీలన జరిపి కేసును ఛేదించారు.పోలీసుల విచారణలో బెల్లంపల్లి నివాసి, రిటైర్డ్ ఆర్మీ వ్యక్తి శ్రీకాంత్ ఏ క్రాంతి ఈ దోపిడీకి సూత్రధారిగా ఉన్నట్టు బయటపడింది. అతను అధిక డబ్బు సంపాదించాలనే ఆశతో తన మిత్రులతో కలిసి ముందుగానే ప్రణాళిక రచించి, బంగారం ఉన్న ఇళ్లను లక్ష్యంగా ఎంచుకున్నాడు. ఈ క్రమంలో ములుగు ప్రాంతానికి చెందిన గణేష్, ప్రేమ్ చంద్, పవన్‌లను రంగంలోకి దింపి దోపిడీకి పాల్పడ్డారు.నిందితులు రాత్రి సమయంలో ఇంటిలోకి చొరబడి కత్తులతో బెదిరించి, మహిళలు మరియు పిల్లలను కట్టేసి ప్రాణభయానికి గురిచేసి, బంగారం, నగదు, మొబైల్ ఫోన్లను దోచుకుని పరారయ్యారు. అనంతరం దోపిడీ సొత్తును తాకట్టు పెట్టడంలో సహకరించిన ప్రకాష్, వినయ్‌లను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ప్రత్యేక ఆపరేషన్‌లో భాగంగా నిందితులలో నలుగురిని ఎస్ఐపీ కే. రాజేష్ బృందం రామగుండం వద్ద, ముగ్గురిని ఎస్ఐపీ బి. చంద్రమోహన్ బృందం భద్రాచలం వద్ద, మరో ఇద్దరిని బూర్గుపల్లి వద్ద ఏప్రిల్ 8న సాయంత్రం పట్టుకున్నారు.మొత్తం 9 మందిని అరెస్ట్ చేసి కేసును విజయవంతంగా ఛేదించిన పోలీస్ బృందాల పనితీరును ఉన్నతాధికారులు అభినందించారు.

## సిద్దిపేటలో ఈవీఎం గోదాం తనిఖీ భద్రతపై కలెక్టర్ హైమావతి ఆదేశాలు






సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 9: సిద్దిపేట జిల్లా లో కలెక్టర్ కె. హైమావతి గురువారం కలెక్టరేట్ పక్కన ఉన్న ఈవీఎం గోదాంను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నెలవారీ తనిఖీల్లో భాగంగా గోదాం పరిసర ప్రాంతాన్ని పరిశీలించి, లాగ్ బుక్‌ను తనిఖీ చేసి విజిటర్స్ రిజిస్టర్‌లో సంతకం చేశారు.ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం సీసీ కెమెరాల పనితీరు సక్రమంగా ఉండేలా చూడాలని సూచించారు. అలాగే 24 గంటలు పోలీస్ అధికారులకు బందోబస్తు కట్టుదిట్టంగా నిర్వహించాలని, గోదాం పరిసర ప్రాంతంపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## గద్దర్ అవార్డు గెలుచుకున్న "వనజీవి రామయ్య" చిత్ర బృందానికి మేయర్ నీరజ శుభాకాంక్షలు



ఖమ్మం, ఏప్రిల్ 9:లోకల్ గైడ్ :ఖమ్మం అటవీ శాఖ వాసవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో "వనజీవి రామయ్య" చిత్రం బృందానికి సన్మాన కార్యక్రమం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక గద్దర్ అవార్డు (మొదటి ఉత్తమ షార్ట్ ఫిల్మ్) అందుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. "వనజీవి రామయ్య" చిత్రం సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తూ విశేష గుర్తింపు పొందిందని అన్నారు. చిత్ర బృందం కృషిని అభినందిస్తూ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అలాగే, వాసవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వనజీవి రామయ్య గారి సతీమణి జానకమ్మ గారికి రూ.1 లక్ష ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఫండ్ ) అందజేశారు.ఈ కార్యక్రమంలో సినిమా ప్రదర్శనతో పాటు చిత్ర బృందాన్ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ (జేసీ), జిల్లా అటవీ అధికారి, నగర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పలువురు అధికారులు, సినీ ప్రేమికులు, ఖమ్మం కళాకారులు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బికూకట్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

తెలంగాణ రాష్ట్రంలో డిగ్రీ కళాశాలలో అగ్రగామిగా కూకట్పల్లి

డిగ్రీ కళాశాల ఉండే స్థాయికి చేరిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి)పేద విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చదువుకోవాలంటే నాంపల్లి వెళ్లి డిగ్రీ ఇంటర్ చదువుకునే రోజులలో కూకట్పల్లికి ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కళాశాలలో కావాలని పోరాడి తీసుకువచ్చానని కూకట్పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. కళాశాలను కూకట్పల్లికి మంజూరు చేసినప్పటికీ మౌలిక వసతులు లేక పోవడంతో విద్యార్థులకు కావాల్సిన బెంచీలు ఇతర సదుపాయాలను ఒక సంవత్సర కాలం పాటు సొంత నిధులను ఖర్చు చేసి అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఆనాడు ముందుచూపుతో చేపట్టిన కళాశాల ఏర్పాటు నేడు తెలంగాణ రాష్ట్రంలో డిగ్రీ కళాశాలలో అగ్రగామిగా కూకట్పల్లి డిగ్రీ కళాశాల ఉండే స్థాయికి చేరిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. జూనియర్, డిగ్రీ కళాశాలలు ఒకే క్యాంపస్ లో ఉండటంతో స్థలం సరిపోక రెండు కళాశాలల విద్యార్థులు అధ్యాపకులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కూకట్పల్లి హుడా ట్రక్ పార్క్ స్థలంతో పాటు కెపిహెచ్బి, బాలనగర్ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయని వాటిలో నాలుగు ఎకరాలు డిగ్రీ లేదా జూనియర్ కళాశాలకు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ నిధులు లేకపోతే సీ ఎస్ ఆర్ నిధులతో భవనాలను నిర్మించేందుకు కృషి చేస్తానని ఏమ్మెల్యే తెలిపారు. భూమి కేటాయించేందుకు కలెక్టర్ విప్ పట్నం మహేందర్ రెడ్డిలు కృషి చేయాలని కోరారు. కూకట్ పల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్మించిన నూతన భవనన్నీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భవనాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మనూ చౌదరి తదితర అధికారులు, కళాశాల సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి, కలెక్టర్ లు మాట్లాడుతూ, నూతన భవనాన్ని నిర్మించి అందుబాటులోకి తీసుకురావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కాలేజీలు, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థలతో పోటీగా నిలిచేలా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. కూకట్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాష్ట్రానికి, జిల్లాకు ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు.ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, సభిహా గౌసుద్దీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నిర్మల్ డిసిసి,ఖానాపూర్ ఎమ్మెల్యే

ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్ పాత్ర కీలకం వెడ్మ బొజ్జు పటేల్ :-



నిర్మల్ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 9. (లోకల్ గైడ్):జన్నారం : ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువ నాయకులకు , కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు. జన్నారం నాయకులు ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిర్మల్ డిసిసి అధ్యక్షులు ముందుగా కేక్ కట్ చేసి యువ నాయకులకు తినిపించి శు భాకాంక్షలు తెలిపారు.తదనంతరం హరిత రిసార్ట్స్ లో ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్, చీూఖ× నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు మాట్లాడుతూ నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో పూర్తి స్థాయిలో యూత్ ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్ కమిటీలు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలని , కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో యువత పాత్ర కీలకం అన్నారు. ముందుగా పైలెట్ ప్రాజెక్ట్ తరహాలో నెల రోజుల వ్యవధిలో జన్నారం మండలంలోనీ ప్రతి గ్రామంలో యూత్ కాంగ్రెస్ కమిటీలు పూర్తి చేయాలి , ఈ కమిటీల ఏర్పాటుకు సీనియర్ కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ నాయకులు, సర్పంచ్ , మండల అధ్యక్షులు యువ నాయకులకు సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ , నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న విత్తన కంపెనీల మోసంతో పంటకు నిప్పు పెట్టిన గిరిజన రైతులు

-మొక్కజొన్న కంపెనీలపై చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలి

-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ



ఖమ్మం జిల్లా, కామేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 09 : జిల్లాలో మొక్కజొన్న విత్తన కంపెనీల ఆర్గనైజేర్లు , మధ్యవర్తుతుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ అన్నారు.రబీ వ్యవసాయ సీజన్లో రైతులకు మొక్కజొన్న విత్తన కంపెనీలు విత్తనాలు సరఫరా చేసి, పంట కొనుగోలు చేస్తామని ,ముందస్తుగా ఎకరాకు 20,000 అడ్వాన్సుగా ఇస్తామని క్వింటాలకు 3300 ధర చెల్లిస్తామని, అవసరమైన పురుగుమందులు ఎరువులు సరఫరా చేస్తామని రైతులను నమ్మించి విత్తన మొక్కజొన్న సాగు చేయుచి , రైతులకు ముందస్తుగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, రైతులు శ్రమపడి పంట పండిచిన తీరా పంట చేతికి వచ్చేసరికి కంపెనీలు చేతులెత్తేసి రైతులను ముంచు తున్నాయని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఉపాధ్యక్షుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం కామేపల్లి మండలం హరిచంద్ర పురం శ్రీరాం నగర్ తండాలో విత్తన మొక్కజొన్న కంపెనీల చేతిలో మోసపోయి పంట నిప్పు పెట్టిన రైతులు పంట పొలాలను తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించింది. ఇట్టి విషయంపై మంగళవారం నాడు రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైతులు జిల్లా కలెక్టర్ దురిశెట్టి అను దీప్ కి ఫిర్యాదు చేసి ఉన్నారు, గిరిజన రైతులు భూక్యా నగేష్, నాలుగు ఎకరాలు, భూక్యా కిషన్ మూడు ఎకరాల 150 రోజులు పంటను పశువుల విత్తన మొక్కజొన్న కంకులు పశువులు తింటే చనిపోయే అవకాశం ఉందని ప్రచారం జరగడంతో వారం రోజుల క్రితం నిప్పు పెట్టారు , మరో ఇరవై ఐదు మంది రైతులు వంద ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న సాగు చేయడం జరిగింది. మొక్కజొన్న పంటను కాలబెట్టిన పంటను రైతు సంఘం పరిశీలించిన అనంతరం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఉపాధ్యక్షులు దుర్గ కృష్ణ మాట్లాడుతూ విత్తన కంపెనీలు సాగు చేసే సమయంలో రైతులకు మాయమాటలు చెప్పి పంట తరలించే నాటికి చేతులెత్తేయడంతో రైతులు తమ పంట పొలంలో ఎకరాకు 35 నుంచి 45 క్వింటాలు దిగుబడి వచ్చి కూడా కంపెనీలు ప్రతినిధులు వచ్చి మొక్కజొన్న కంకులు విరిపించకు విరిపించకపోవడంతో లక్షల రూపాయలు నష్టపోతున్నారని హరిచంద్రపురం శ్రీరామ్నగర్ తండాలో రెండు కోట్ల రూపాయల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అధికారులు జోక్యం చేసుకొని కంపెనీలను పిలిపించి రైతుల పంటను యుద్ధ ప్రాతిపదికను తరలించాలని డిమాండ్ చేశారు, ఖమ్మం జిల్లాలో రోజురోజుకీ మొక్కజొన్న ఇతర కంపెనీల ఆర్గనైజర్లు మధ్యవర్తులు రైతులను మోసం చేయడం జరుగుతుందని అసలు కొన్ని కంపెనీలు ప్రభుత్వం గుర్తింపు కూడా లేకుండా చలామణి అవుతున్నాయని రైతుకు ముందస్తుగా ఎగ్రిమెంట్ ఇవ్వాల్సిన కంపెనీలు రైతుల ఆశలను సొమ్ము చేసుకుని మోసం చేస్తున్నాయని అన్నారు. విత్తన కంపెనీలో మూలంగా నష్టపోతున్న రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.భవిష్యత్తులో రైతులు కూడా అగ్రిమెంట్ లేకుండా కంపెనీల ఆర్గనైజేర్లు మధ్యవర్తుతుల మాటలు నమ్మి కంపెనీ విత్తనాలు సాగు చేయొద్దని సూచించారురైతు సంఘం బృందం స్థానిక వ్యవసాయ అధికారికి తెలియ జేయడంతో మండల వ్యవసాయ అధికారి తారా దేవి ఏఈఓ నివేదిత తో కలిసి పంట పొలాలను పరిశీలించారు విత్తన కంపెనీలు ప్రతినిధులు కనీసం ఫోన్లు ఎత్తి సమాచారం కూడా ఇవ్వటం లేదని రైతులు వాపోయారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి సకినాల శ్రీనివాసరావు సిఐటియు జిల్లా నాయకులు బాదవత్ శ్రీనివాసరావు, రైతులు లక్ష్మణ్, రాందాస్, శివ, భూక్యా బాబు, పద్మా బాధిత రైతులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ నర్రా రాఘవరెడ్డికి విప్లవ జోహార్లు!



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 9.(లోకల్ గైడ్).ఎర్రజెండా పోరాట యోధుడు కామ్రేడ్ నర్రా రాఘవరెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా నేడు వట్టిమర్తి గ్రామంలోని ఆయన నిలువెత్తు విగ్రహం వద్ద సిపిఐ(ఎం) నాయకులు ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ, కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ జూలకంటి రంగారెడ్డి, కామ్రేడ్ మల్లు లక్ష్మీ తదితరులు పాల్గొని ఆ పోరుబిడ్డకు శ్రద్ధాంజలి ఘటించారు.వ్యక్తి కాదు.. ఒక మహాశక్తిఆరుసార్లు చట్టసభల మెట్లెక్కి అనుక్షణం సామాన్య జనం కోసం జీవించిన ప్రజా నాయకుడు నర్రా. 'నర్రా' అంటే కేవలం ఒక పేరు కాదు.. నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ఎదిరించి నిలబడిన విప్లవ శక్తి..ఉద్యమాల శిఖరం.బీడు భూములకు జీవం పోసే లిఫ్ట్ ఇరిగేషన్, ఎస్.ఎల్.బి.సి ప్రాజెక్టుల సాధనకై ఉద్యమించిన పాదయాత్రికుడు. అసెంబ్లీలో ఆయన గళమెత్తితే అధికార పక్షం సైతం ఉలిక్కిపడేది.బడుగు జీవుల కోసం ఆయన చేసిన త్యాగాలు, పోరాట స్ఫూర్తి ఎప్పటికీ సజీవం. ఆ మహా యోధుడికి ఇవే ఎర్రెర్రని జోహార్లు!

## పట్టణ ప్రణాళిక విభాగం నిర్లక్ష్యం..
## శ్రీరామ్ నగర్‌లో అక్రమ నిర్మాణాల విపరీత పెరుగుదల

-అనుమతి 2-3 అంతస్తులకు..నిర్మాణాలు మాత్రం 6-7 ఫ్లోర్లు

-డ్రైనేజీ సమస్యలు, ట్రాఫిక్ జామ్‌లతో కాలనీవాసుల ఇబ్బందులు

-ఫిర్యాదులు చేసినా స్పందన లేదు..సిఎంసి అధికారులపై ఆగ్రహం

-పార్కింగ్ లేకపోవడం వల్ల ఎమర్జెన్సీ సేవలకు ఆటంకం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని కొండాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న శ్రీరామ్ నగర్, రాఘవేంద్ర, రాజరాజేశ్వరి కాలనీలలో అక్రమ నిర్మాణాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. పట్టణ ప్రణాళిక విభాగం పర్యవేక్షణ లోపంతో ఈ నిర్మాణాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం రెండు నుంచి మూడు అంతస్తులకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, గృహ నిర్మాణదారులు అధిక అద్దెల ఆశతో 6 నుండి 7 అంతస్తుల వరకు నిర్మాణాలు చేపడుతున్నారు. ముఖ్యంగా శ్రీరామ్ నగర్ బి బ్లాక్‌లోని ప్లాట్ నంబర్లు 332, 331, 1015 వద్ద భారీగా అదనపు అంతస్తుల నిర్మాణాలు వెలసినట్లు తెలుస్తోంది. స్థానిక ప్రజలు, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "పెరుగుతున్న సమస్యలు" అక్రమ నిర్మాణాల వల్ల కాలనీలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ తరచుగా పొంగిపొర్లడం. దుర్గంధ సమస్యతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు. ట్రాఫిక్ రద్దీ పెరగడం. పార్కింగ్ సౌకర్యాల లేకపోవడం. అధిక నీటి వినియోగంతో బోర్లు ఎండిపోవడం. ట్యాంకర్ నీటిపై ఆధారపడాల్సిన పరిస్థితి. 100 నుండి 300 గజాల స్థలాలలో పరిమితికి మించి అంతస్తులు నిర్మించడం వల్ల రోడ్లపై వాహనాలు పార్క్ చేయాల్సి వస్తోంది. దీని కారణంగా అంబులెన్స్, ఫైర్ సర్వీసులు వంటి ఎమర్జెన్సీ సేవలు సకాలంలో అందడం కష్టమవుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "ప్రజల ఆవేదన" హాస్టల్ నిర్వహణలు పెరగడం వల్ల కూడా నివాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయంపై పలువురు వినతిపత్రాలు సమర్పించి నప్పటికీ ఎటువంటి చర్యలు కనిపించడం లేదని తెలిపారు. అక్రమ నిర్మాణాలు బిల్డర్లకు లాభాలు తెచ్చిపెడు తున్నప్పటికీ, కాలనీవాసులు మాత్రం నీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, ట్రాఫిక్ ఇబ్బందులతో బాధపడు తున్నారని పేర్కొన్నారు. "డిమాండ్" ప్రజా పాలనలో ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఉన్న డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు తక్షణమే స్పందించి, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పార్కింగ్, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని, భవిష్యత్తులో ఇలాంటి నిర్మాణాలను కట్టడి చేయాలని, స్థానిక నివాసులు, సీనియర్ సిటిజన్లు, రిటైర్డ్ అధికారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.



చింతకాని:లోకల్ గైడ్ : మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన వల్లంకొండ రామారావు- నాగమణి దంపతుల కుమారుడు మధు- పరిమళ్ ల వివాహం నాగులవంచ వంకాయలపాటి రామయ్య గారి కళ్యాణ మండపంలో జరిగింది. ఈ వివాహానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరై నూతన వధూవరులైన వల్లంకొండ మధు- పరిమళ్ లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరావు, నాయుడు సత్యం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుపల్లి భాస్కర్, మాజీ ఎంపిటిసి బొర్రా ప్రసాద్, కంచుమర్తి రామక్రిష్ణ, టీడీపీ నాయకులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ నాయకులు, పాతర్లపాడు గ్రామ కాంగ్రెస్ కమిటీ, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## కేఎస్‌పీపీ గీతంలో నేడే నాలుగో స్నాతకోత్సవం

-ముఖ్య అతిథిగా మాజీ నీతి ఆయోగ్ సీఈఓ అమితాబ్ కాంత్ హాజరు

-ప్రజా విధాన రంగంలోకి 35 మంది పట్టభద్రుల అడుగు




పఠాన్ చేరు, ,(లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ గీతం డేటు వి యూనివర్సిటీ పరిధిలోని కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్‌పీపీ)లో 2026 బ్యాచ్ విద్యార్థుల కోసం నాలుగో స్నాతకోత్సవ కార్యక్రమం ఏప్రిల్ 10 శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం సంస్థకు ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది. మొత్తం 35 మంది విద్యార్థులు ప్రజా విధానం, పరిపాలనా రంగాలలోకి అడుగుపెడుతున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నీతి ఆయోగ్ మాజీ ముఖ్య కార్యనిర్వహణాధికారి, భారతదేశపు జీ-20 షెర్పా అయిన అమితాబ్ కాంత్ హాజరవుతున్నారు. విశిష్ట సంస్కర్తగా పేరుపొందిన ఆయన, భారతదేశం జీ-20 అధ్యక్షత సమయంలో కీలక పాత్ర పోషించి, న్యూఢిల్లీ నాయకుల ప్రకటన సాధనలో ముఖ్యమైన పాత్ర వహించారు. ప్రజా సేవలో విశిష్టమైన సేవలందించిన ఆయన, స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, వ్యాపార సౌలభ్య సంస్కరణలు వంటి పరివర్తనాత్మక కార్యక్రమాలకు నాయకత్వం వహించి, దేశ ఆర్థిక, పాలనా వ్యవస్థల అభివృద్ధికి కీలకంగా తోడ్పడ్డారు. ఈ స్నాతకోత్సవం ద్వారా పట్టభద్రుల విజయాలను వేడుకగా జరుపుకోవడంతో పాటు, సమ్మిళిత వృద్ధి, దేశ నిర్మాణానికి అంకితమైన భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడంలో కేఎస్‌పీపీ తన నిబద్ధతను మరోసారి చాటనుంది.

# 420 హామీలు,6 గ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టిన కాంగ్రెస్ మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్..

హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 09(లోకల్ గైడ్ న్యూస్): 420 హామీలు,6 గ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది, వాటి అమలును మరిచింది అన్నారు.కార్మిక, ఉద్యోగ, ఆశా వర్కర్ల, అంగన్వాడీ, ఆర్టీసీ ఉద్యోగుల వరకు అన్ని ఉద్యోగ కార్మిక వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను రెండున్నరేళ్లైనా నెరవేర్చలేదు.కేసీ ఆర్ హయాంలో ఆశా వర్కర్లు, అంగన్వాడీలతో సమావేశయ్యారు. వారితో భోజనం చేసి అంగన్‌వాడీల జీతం 4వేల నుండి 7 వేల రూపాయలకు...7 వేల నుండి 10,500 కి పెంచారు.ఆశా వర్కర్ల జీతాలు పెంచారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ, అంగన్‌వాడీ వర్కర్ల జీతాలను పెంచుతామని హామీలు ఇచ్చింది, ఆ ఇచ్చిన హామీలను నెరవేర్చమని అంటే మాత్రం అరెస్ట్ చేస్తోంది.అంగన్వాడీ , ఆశావర్కర్లకు అండగా బీఆర్ఎస్ నాయకులు ఉంటే వారిపై అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేస్తున్నారు.రాష్ట్రంలో 300 మంది ఆటో కార్మికులు ఆత్మహత్య



చేసుకున్నారు.ఆర్టీసీ లాభాల్లో ఉందని అంటున్నారు. వారికి జీతాలు, ఇతర బెనిఫిట్స్ ఇప్పటి వరకు ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ సంఘాలు బంద్ నోటీసులు ఇచ్చారు.విద్యుత్ రంగంలో తెలంగాణను కేసీఆర్ నెంబర్ వన్ గా నిలిపారు. ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరాను అందించారు.విద్యుత్ విభాగం 100 ఏండ్ల పండుగ సందర్భంగా విద్యుత్ కార్మిక విభాగం నిర్వహించిన సభలో పాల్గొని స్వరాష్ట్ర వచ్చిన వెంటనే విద్యుత్ ఉద్యోగులకు న్యాయం చేస్తామని అన్నారు. మాట ప్రకారం 26,000 మంది ఆర్టిజన్స్ ని పర్మినెంట్ చేయడంతో పాటు జీతాలు పెంచారు..కాగా విద్యుత్ ఉద్యోగులు వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రెండు రోజులుగా ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్నారు. వంటావార్పులు చేస్తున్నారు. హనుమకొండ జిల్లా గుండ్లసింగారంకు చెందిన ఆర్టిజన్ పున్నం చందర్ నాలుగు రోజుల క్రితం ప్రమాదవశాత్తు కరెంట్ పోల్ నుంచి కిందపడి చనిపోయాడు. ఆ కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి. అతని భార్యకు



ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ, కార్మిక విభాగం తరపున డిమాండ్ చేస్తున్నాము.కేసీఆర్ దూర దృష్టితో రాష్ట్ర పునర్విభజన సమయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో ట్రైబల్ యూనివర్సిటీ, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ...చట్టంలో పొందుపర్చారు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడి సాధించిందని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీకి అవసరమైన భూమిని సైతం బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు.కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే 80 శాతం ఉద్యోగాలు ఇవ్వాలి...కాజీపేట్ ను డివిజన్ చేయాలి, భూ నిర్వాసితుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలి.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలి.అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తున్నా అంగన్వాడీలకు, ఆశా వర్కర్లకు, ఉద్యోగ కార్మికులు చేసే ఆందోళనలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందిఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ...ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసనసభ, శాసనమండలిలో మొక్క జొన్న రైతులను ఆదుకోవాలని, మద్దతు ధర ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ ఉద్యమించింది. కానీ ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేదు..ఉమ్మడి వరంగల్ జిల్లాలో మేము పర్యటిస్తే... మా మహబూబాబాద్ వ్యవసాయ అధికారులు 60 వేల ఎకరాలలో మొక్కజొన్న, దాదాపు 40 వేల ఎకరాల్లో మిర్చి పంట ఉండొచ్చు అన్నారు.. కానీ 1.5 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న వేశారు... మొక్కజొన్న కొనుగోలుకు మహబూబాబాద్ లో18 సెంటర్లకు అనుమతి ఇచ్చాము...12 మాత్రమే కొనుగోళ్లను చేపట్టాయి. అది కూడా కేవలం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో మాత్రమే మొక్కజొన్న కొంటున్నారు. మహబూబాబాద్ లో 95 వేల క్వింటాల్ ల మొక్కజొన్న ను ప్రైవేట్ వ్యక్తులు కొన్నారు. కాగా కేవలం 101 క్వింటాల్ లను మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ క్రమంలో ప్రైవేట్ వ్యక్తులు క్వింటాల్ మొక్కజొన్న కు కేవలం 1400 నుండి 1500 రూపాయల ధర మాత్రమే ఇస్తున్నారు. ప్రభుత్వ ధర 2400 ఉంది. ప్రతీ మొక్కజొన్న రైతు క్వింటాల్‌కు 1000 రూపాయలు నష్టపోతున్నారు. మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో హనుమకొండ జిల్లాలో 90 వేల ఎకరాల్లో సాగు జరుగుతుంటే కేవలం 4 సెంటర్ల ద్వారానే కొనుగోలు చేపడుతున్నారు. ములుగు జిల్లాలో 40 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు కాగా...ఆ జిల్లాలో కేవలం 4 సెంటర్ల ను ఏర్పాటు చేశారు. భూపాలపల్లి జిల్లాలో ఒక్క సెంటర్ లో కూడా కొనుగోళ్లు జరగడం లేదు. వరంగల్ జిల్లాలో 6 సెంటర్లు ఓపెన్ చేస్తే ఒక్క సెంటర్ లో మక్కలు కొంటున్నారు.ప్రభుత్వం ములుగు, జనగామ జిల్లాలో ఒక్క క్వింటాల్ మొక్కజొన్నలు కొనలేదు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో 3 లక్షలకు పై ఎకరాల్లో మొక్కజొన్న పండింది.. రైతు పోర్టల్ లో నమోదు అయిన పంటనే కొంటున్నారు. రాష్ట్రంలో పండిన పంటలో ఇప్పటివరకు 5% మొక్కజొన్నను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయలేదు బుద్ధి లేని వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ.. రైతులు యూరియాను అధికంగా వాడుతున్నారని అంటున్నారు, మొక్కజొన్న పంటకు యూరియా వాడకం ఎక్కువ అవసరమవుతుంది. ప్రభుత్వం, అధికారులు వద్ద కొనుగోళ్ల ప్రక్రియకు సంబంధించిన ఒక్క ప్రణాళికా లేదు. స్టోరేజీల, గోడౌన్‌ల వివరాలు లేవు, కొన్న మొక్కజొన్న నిల్వలు ఎక్కడ ఉంచాలో కూడా అధికారుల్లో స్పష్ట కరువైంది. కొనుగోలు చేసిన మొక్కజొన్న ఎక్కడికి తరలిస్తారు అని మార్కెఫెడ్ అధికారులను అడిగితే సమాధానం లేదు..మరో నెల రోజుల్లో వరి పంట చేతికొస్తుంది... వరి కొనుగోలునకు ప్రణాళికలు లేవు ఈ ప్రభుత్వం దగ్గర.మేడిగడ్డపై దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, మూడు పిల్లర్లను బాగు చేయలేని దుస్థితిలో ఉంది. కాళేశ్వరం నుంచి నీటి ఎత్తిపోయని కారణంగా ఎల్ఎండీ డ్యాం ఎండిపోయే పరిస్థితి... ఈ కారణంగా మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో తాగు, సాగు నీరు కొరత ఏర్పడుతోంది.ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు లేదు, రైతులపై చిత్తశు ద్ధి లేదు ఈకార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్ సంకు నర్సింగరావు, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, ఉడతల సారంగపాణి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్, కో ఆర్డినేటర్స్ తాళ్లపల్లి జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్ ముదిరాజ్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు నాయిమొద్దీన్, డివిజన్ అధ్యక్షులు కోటేశ్వర్ రావు, సదాంత్, పున్నం చందర్, నాయకులు సల్వాజి రవీందర్ రావు, జానకి రాములు, అఫ్జల్, గబ్బెట శ్రీనివాస్, మూటిక రాజు యాదవ్, విజయ్ రెడ్డి, ప్రసాద్, గండ్రకోట రాకేష్ యాదవ్, తక్కళ్లపల్లి వినీల్ రావు, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్మెట్ పంపిణీ

-సరిగా హెల్మెట్ వినియోగం లేని వారిపై కఠిన చర్యలు

-జీబ్రా క్రాసింగ్ వినియోగంపై అవగాహన అవసరం

-రేపటి నుండి ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం



సైబరాబాద్, ,(లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఏప్రిల్ 08న సర్వేజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐకియా ఎక్స్ రోడ్ వద్ద హెల్మెట్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..ద్విచక్ర వాహనదారులలో సుమారు 30 శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం గమనించామని తెలిపారు. అలాగే హెల్మెట్ ధరించిన వారిలో కూడా 50 శాతం మందికి పైగా సరైన విధంగా వినియోగించడం లేదని, ముఖ్యంగా హెల్మెట్ స్ట్రాప్‌ను బిగించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొన్నారు.ఇది ప్రమాదాలకు ప్రధాన కారణమవుతుందని హెచ్చరించారు. అదే విధంగా పాదచారులు జీబ్రా క్రాసింగ్‌లను వినియోగించకుండా, అస్తవ్యస్తంగా రోడ్లు దాటడం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలగడమే కాకుండా, వారి ప్రాణాలకు, వాహనదారులకు ప్రమాదం ఏర్పడుతున్నదని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారార్థం, జీబ్రా క్రాసింగ్‌లకు 50 మీటర్ల ముందు పెడిస్ట్రియన్ క్రాసింగ్ జోన్ ఎహెడ్ అనే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే పాదచారులు సురక్షితంగా రోడ్లు దాటేందుకు ప్రత్యేక హోల్డింగ్ పాయింట్లు ఏర్పాటు చేసి, పోలీసుల సహకారంతో నిర్వహించాలన్నారు. ప్రజలలో అవగాహన పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.రేపటి నుండి ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణించడం మాత్రమే కాకుండా, స్ట్రాప్ బిగించకుండా ధరించడం కూడా తప్పుగా పరిగణించి, అలాంటి వారిపై జరిమానాలు విధించనున్నట్లు స్పష్టం చేశారు.

## 2 పాడి గేదెల పెంపకం పథకం దరఖాస్తు గడువు ఏప్రిల్ 16 వరకు పొడిగింపు... ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్ బాబు

ఖమ్మం, ఏప్రిల్ - 09:లోకల్ గైడ్ :ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 సంవత్సరానికి గాను జిల్లాలో అమలు చేస్తున్న 2 పాడి గేదెల పెంపకం పథకం ఆన్లైన్ దరఖాస్తుల గడువును ఏప్రిల్ 16 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ లిమిటెడ్ కార్యనిర్వాహక సంచాలకులు నవీన్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు తమ దరఖాస్తులను టీజీ ,,ఓబీమ్మ్మ్ .సీగ్ .గవర్నమెంట్ .ఇన్ వెబ్‌సైట్ ద్వారా (ఇంటర్నెట్/మీసేవ కేంద్రాల ద్వారా) ఆన్లైన్‌లో సమర్పించాలని, ఆన్లైన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు సంబంధిత మున్సిపల్, మండల పరిషత్ కార్యాలయాల్లో తమ దరఖాస్తులను ఏప్రిల్ 16 లోపు సంబంధిత పత్రాలు జతచేసి సమర్పించాలని సూచించారు.గడువులోగా సమర్పించని దరఖాస్తులు పరిగణలోకి తీసుకోబడవని, జిల్లాలోని ఎస్సీ వర్గానికి చెందిన అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్ బాబు ఆ ప్రకటనలో కోరారు.

## వైద్య శాఖ ఆధ్వర్యంలో బరిగా ర్యాలీ




లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9:ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా గురువారం ప్రభుత్వ ఆసుపత్రి నుండి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహణ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, ప్రజల్లో ఆరోగ్య సంరక్షణ పట్ల చైతన్యం కలిగించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు.అంతకుముందు నిర్వహించిన స్పెషల్ క్యాంప్‌లో భాగంగా సంపూర్ణ సురక్ష కేంద్రం, ట్రాన్స్ జెండర్ క్లినిక్‌ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కేంద్రాల ద్వారా ప్రత్యేక వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే ఆరోగ్య వారోత్సవాల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యమని, ముఖ్యంగా మహిళలు, పిల్లలు, ప్రత్యేక వర్గాల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నదని తెలిపారు. పరిశుభ్రత, పోషకాహారం, నివారణాత్మక వైద్యంపై దృష్టి పెట్టడం ద్వారా అనేక వ్యాధులను ముందుగానే నివారించవచ్చని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో వైద్యశాఖఅధికారి రవీందర్, ఆసుపత్రి సూపరెండెంట్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యం విజయ భాస్కర్ రెడ్డి, టీఎశీ చీఎ గిరి, తహసీల్దార్ హిమబిందు, ఎజూతీశీ తిరుమల,ఎంపీడీఓ రాణి, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు, తదితరులు, పాల్గొన్నా

## ఈవీఎం గోదాం ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 కలెక్టరేట్ సమీపం లో గల ఈవీఎం గోదాం ను గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తనిఖీ చేశారు.ప్రతీ నెల నిర్వహించే నియమిత తనిఖీలలో భాగంగా ఈవీఎం (జుఎవీ) గోదాంను సందర్శించి పరిశీలించారు. గోదాంలో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, డబుల్ లాక్ సిస్టమ్, ఫైర్ సేఫ్టీ పరికరాలు తదితర అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా గోదాంలో భద్రపరచిన ఈవీఎంల స్థితి, నిర్వహణ విధానం, రికార్డుల నిర్వహణపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ఎలాంటి లోపాలు లేకుండా పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు.అనంతరం వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, గిరి, తహసీల్దార్ హిమబిందు, రెవెన్యూ, సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మల్ మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధి కోసం నిధులు తీసుకువస్తున్న నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి...




నిర్మల్ జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 9. ( లోకల్ గైడ్):నిర్మల్ పట్టణ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి గారు ఎంతో కృషి చేసి 15 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, ఏ వార్డుకు ఎంత అవసరమో దాని ప్రకారం టెండర్లు పిలిచి పనులు కూడా కేటాయించడం జరిగింది. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ నాయకులు తమ రాజకీయ స్వార్థం కోసం ఆ నిధులను కేవలం ఒక వర్గానికి చెందిన వార్డులకే మళ్లించాలని కుట్రలు చేయడం దుర్మార్గం. ప్రజాధనాన్ని పక్కదారి పట్టించే ఈ వివక్షాపూరిత చర్యను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము.

## జీవన్ రెడ్డిపై టీపీసీసీ చీఫ్ మహేశ కుమార్ గౌడ్ అసహనం




నిర్మల్ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 9(లోకల్ గైడ్):కాంగ్రెస్ పార్టీకి కొన్నిరోజుల క్రితం రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డిపై ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడాన్ని తప్పుబట్టారు. ముఖ్యమంత్రిపై విమర్శలు జీవన్ రెడ్డికి సరికాదని అన్నారు. ఎమ్మెల్యేలందరూ కలిసి ఆయనను ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ఇప్పుడు చేపడుతున్న పద్ధతికి తాము వ్యతిరేకమని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జనాభా ఆధారంగా పునర్విభజన చేస్తే దక్షిణ భారతదేశం నష్టపోతుందని అన్నారు. దక్షిణ భారతదేశానికి అన్యాయం జరగకూడదనే తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కాదని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఈ రెండు పార్టీలు కలిసిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై చేస్తున్న విమర్శలకు ఆధారాలు ఉంటే హరీశ్ రావు చూపించాలని డిమాండ్ చేశారు. తాము చర్చకు సిద్ధమని సవాల్ చేశారు.

## లింగంపేట మండలం మోతే గ్రామం ఏప్రిల్ 10. శుక్రవారం సాయంత్రం 4:00గంటలకు సర్పంచ్ లు ఉపసర్పంచ్ లు వార్డ్ మెంబెర్స్ సభకు పాల్ గోని విజయ వంతం చేయాలి




లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9:కావున ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని సర్పంచ్, ఉప-సర్పంచ్,వార్డ్ మెంబర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటి నాయకులు, సీనియర్ నాయకులు, కోఆర్డినేషన్ సభ్యులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సెల్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా తెలియజాడం జరిగింది

## జెన్కో కార్మికులకు తెలంగాణ జాగృతి సంపూర్ణ మద్దతు

సంఘీభావం తెలిపిన తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు ఎస్పీ కే సాగర్



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 09 (లోకల్ గైడ్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్ కేటీపీపి జెన్కో కార్మికులు జేఏసీగా ఏర్పడి వారి యొక్క సమస్యలు తీర్చాలని జెన్కో గేటు ఎదుట చేస్తున్న నిరసన కార్యక్రమానికి తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు వరంగల్ పార్లమెంట్ కాంటెస్ట్ ఎంపీ అభ్యర్థి ఎస్ పీ కే సాగర్ జెన్కో కార్మికులకు పూర్తి మద్దతు తెలిపారు.అనంతరం కృష్ణ సాగర మాట్లాడుతూ ప్రజలకు ఆశలు చూయించి ప్రస్తుతము పీఠం ఎక్కి ప్రభుత్వము ఏర్పాటు ప్రభుత్వము రాహుల్ గాంధీ అధ్యక్షతన జెన్కో గెస్ట్ హౌస్ 2023లో మీటింగ్ ఏర్పాటు చేసి వారి డిమాండ్స్ ని పరిష్కరిస్తామని రాహుల్ గాంధీ సమక్షంలో రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది కానీ ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న కూడా నేటి వరకు జెన్కో కార్మికుల సమస్యలు పరిష్కరించబడలేదు కాబట్టి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా నిద్రమబ్బు విడిచి జెన్కో కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని,స్థానిక శాసనసభ్యులు అలాగే జిల్లా కలెక్టర్ అలాగే జెన్కో జేఏసీ కమిటీ మెంబర్షో కమిటీ ఏర్పాటు చేసి వారి సమస్యలు తెలుసుకొని వారి సమస్యలు వారం రోజులలోపు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్పీ కే సాగర్ డిమాండ్ చేశారు. వారం రోజులలోపు చేయని యెడల జేఏసీ కార్మికులకు తెలంగాణ జాగృతి పూర్తి అండగా ఉంటుందని వారికోసం ఆమరణ నిరాహార దీక్షకైనా సిద్ధమవుతుందని ఎస్పీకే సాగర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జెన్కో జేఏసీ కమిటీ రాష్ట్ర నాయకులు అలాగే తెలంగాణ జాగృతి రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంబాద్‌లో చెక్ డ్యామ్ నిర్మాణానికి శ్రీకారం..రూ.2.27 కోట్లతో పూజ కార్యక్రమం

-ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం

-గ్రామాభివృద్ధిపై ప్రజల వినతులు..బస్టాండ్, రోడ్డు, బోర్‌వెల్ డిమాండ్

-పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు



హన్వాడ, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.2 కోట్ల 27 లక్షల వ్యయంతో నిర్మించనున్న చెక్ డ్యామ్ పనులకు ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ చెక్ డ్యామ్ నిర్మాణం ద్వారా స్థానిక రైతులకు నీటి వనరులు మెరుగుపడటంతో పాటు వ్యవసాయాభివృద్ధికి దోహదం అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంబాద్ సర్పంచ్ బి.యాదయ్య, గ్రామస్తులతో పాటు తిరుమలగిరి, పుల్వానిపల్లి గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. భుజోనిపల్లి మైసమ్మ గుడి సమీపంలో ఉన్న దేవాలయానికి మంచినీటి సౌకర్యం కల్పించేందుకు బోర్‌బావి మంజూరు చేయాలని కోరారు. అలాగే ఇబ్రహీంబాద్ స్టేజి వద్ద నూతన బస్టాండ్ నిర్మాణం చేయడంతో పాటు, అక్కడి నుంచి చెక్ డ్యామ్ వరకు తారు రోడ్డు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన ఈ డిమాండ్లపై త్వరలో చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అన్నం శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పి.కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పాలమూరు యాదయ్య, మాజీ ఎంపీటీసీ అంజయ్య, కె.బాబు, కె.రామ్ రెడ్డి, నాయకులు సందుల కిష్టయ్య, పి.వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఒకే సంస్థలో వేర్వేరు నిబంధనలు.. ఆర్టిజన్ కార్మికుల ఆగ్రహం

-సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టిజన్ల సమ్మె

90 శాతం మంది విధుల బహిష్కరణ..విద్యుత్ వ్యవస్థపై ప్రభావం సూచన

-ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలన్న డిమాండ్






హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం బుధవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె ప్రారంభించారు. ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్, ట్రాన్స్కో, జెన్‌కో సంస్థల్లో పనిచేస్తున్న సుమారు 19 వేల మంది ఆర్టిజన్లలో 90 శాతం మంది విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఖైరతాబాద్‌లోని ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయం సహా రాష్ట్రవ్యాప్తంగా సర్కిల్, డివిజన్ కార్యాలయాలు, సబ్‌స్టేషన్ల వద్ద ధర్నాలు నిర్వహించారు. గ్రేటర్ పరిధిలో మాత్రమే 4800 మందికి పైగా ఆర్టిజన్లు సమ్మెలో పాల్గొన్నారు.ఆర్టిజన్ కార్మికులు ఒకే సంస్థలో పనిచేస్తున్నప్పటికీ, రెగ్యులర్ ఉద్యోగులతో పోలిస్తే వేతనాలు, సర్వీస్ నిబంధనలు, ప్రయోజనాలు వేర్వేరుగా అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రాట్యుటీ, ప్రమోషన్లు, కారుణ్య నియామకాలలో కూడా వివక్ష కొనసాగుతోందని ఆరోపిస్తున్నారు. ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, పీస్‌రేట్ కార్మికులకు జీఓ-11 ప్రకారం వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. తమ సమస్యలను ఎన్నిసార్లు యాజమాన్యానికి తెలియజేసినా స్పందన రాకపోవడంతో సమ్మెకు దిగినట్లు ఆర్టిజన్ ఎంప్లాయీస్ జేఏసీ నాయకులు తెలిపారు. సమ్మె కొనసాగితే విద్యుత్ సరఫరాపై ప్రభావం పడే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని ఆర్టిజన్లు స్పష్టం చేశారు.

## మొక్కజొన్న కొనుగోలులో ప్రభుత్వం కాంగ్రెస్ విఫలం



చింతకాని:-లోకల్ గైడ్ :మొక్కజొన్న కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని జిల్లా దీ=వా రైతు సంఘం నాయకులు మంకెన రమేష్ విమర్శించారు.జిల్లా టిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట మొక్కజొన్న రైతుల సమస్యల పై ధర్నా నిర్వహించారు. ప్రతి గ్రామంలో కల్లాలలోనే మొక్కజొన్న కొనుగోలు చేయాలని, ఎకరానికి 26 క్వింటాళ్ల నిబంధన ఎత్తివేసి, 40-50 క్వింటాళ్ల కొనాలన్న డిమాండ్ల కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ బాబ్జీ ప్రసాద్ కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు నాయకులు మంకెన రమేష్, మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు , మాజీ ఎంపీపీ, వైస్ ఎంపీపీలు పోనుగోటి రత్నాకర్, గురజాల హనుమంతరావు కోమట్ల గూడెం, తిర్లాపురం సర్పంచ్ లు కొండూరి పరిశుద్ధ రావు , చాపలమడుగు వీరబాబు, రైతుబంధు గ్రామ అధ్యక్షులు మాజీ గడ్డం శ్రీనివాసరావు, నన్నక కోటయ్య , ఆకుల చంద్రయ్య, పిన్నెల్లి శ్రీనివాసరావు, యువజన అధ్యక్షులు నేరడ గ్రామ అధ్యక్షులు చెవుల వెంకటప్రసాద్ నర్సింపురం అధ్యక్షులు నన్నక నర్సింహారావు , నన్నక గోవిందరావు నామవరం మాజీ సర్పంచ్ కొండలు, గాంధీనగర్ అధ్యక్షుడు కొండలు , బసాపురం మాజీ సర్పంచ్ సోమా నాగేశ్వరావు, పలనీడి కొండలు, చింతకాని పిఎస్సీ మాజీ డైరెక్టర్ అంజయ్య , చింతకాని మత్స్యకార సంఘం అధ్యక్షులు జలగబోయన కృష్ణ , రేపల్లెవాడ ఉప సర్పంచ్ బంధం చిన్నకృష్ణ , తిరుమలపురం ఉప సర్పంచ్ గోగుల నరసింహారావు, యువజన నాయకులు కోపూరి నవీన్, ఎస్.కె మేరా సాబ్ , ఆదినారాయణ, అల్లిక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యం ప్రదర్శించి అంత ర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలి

అందుకే ప్రధాని సంసద్ ఖేల్ క్రీడలకు కేంద్రం ప్రోత్సాహం

ఎంపీ డి కే అరుణ పేటలో ఘనంగా ప్రారంభం అయిన క్రీడా పోటీలు



నారాయణపేట ఏప్రిల్ 9లోకల్ గైడ్ :: గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యం వెలికి తీసి వారి సత్తాను ప్రపంచానికి చాటే ఉద్దేశ్యంతోనే ప్రధాని సంసద్ ఖేల్ ఉత్సవాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నదని పాలమూరు ఎంపీ డి కే అరుణ అన్నారు.గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో ప్రధాని సంసద్ ఖేల్ ఉత్సవాలను బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ,రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండురెడ్డి,బి.కొండయ్య,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,జిల్లా ఖేల్ ఉత్సవాల కన్వీనర్ జనార్దన్ ,జిల్లా కన్వీనర్ డో కూరు తిరుపతి రెడ్డి లతో కలిసి ఘనంగా ప్రారంబించారు.అనంతరం జరిగిన సభలో ఎంపీ డి కే అరుణ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ ప్రధాని అయ్యాక దేశ క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తున్నారని అన్నారు.ప్రధాని ప్రోత్సాహంతో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని అన్నారు.దాంతో గ్రామీణ స్థాయిలో ఆణిముత్యాలు ఎందరో ఉన్నారని వారిని వెలికి తీసి ప్రపంచానికి పరిచయం చేయడం కోసమే దేశవ్యాప్తంగా క్రీడలు నిర్వహిస్తున్నారని అన్నారు.ప్రతి గ్రామం నుంచి క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యం చాటాలని కోరారు.వచ్చే ఏడాది మరింత ఘనంగా పార్లమెంటు పరిధిలో క్రీడా పోటీలు నిర్వహిస్తామని అన్నారు.ఈ క్రీడా పోటీల్లో క్రీడాకారులు తమ నైపుణ్యం క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డి కౌన్సిలర్లు,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్,జిల్లా,నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## మూడో వార్డులో కుక్కల బెడద నివారించండి కమిషనర్ కు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ వినతి



నారాయణపేట ఏప్రిల్ 9లోకల్ గైడ్ ::నారాయణపేట మున్సిపాలిటీలోని 3వ వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని గురువారం వార్డు కాన్సిలర్ కాకర్ల నారాయణమ్మ కమిషనర్ నర్సయ్య ను కలిసి విన్నవించారు.ప్రధానంగా వార్డులో కుక్కల బెడద చాలా ఉందని కుక్కలు ఎప్పుడూ ఎవరిమీద దాడి చేస్తాయో తెలియని పరిస్థితి ఉందని అన్నారు.వార్డు ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే కుక్కలను నివారించి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు.అలాగే లింగయ్య గుడి వద్ద కల్వర్టు గుంట పడి నెలలు గడుస్తున్న మరమ్మతు చేయడం లేదని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.రోడ్డు గుంటపడడంతో ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని ఆ రోడ్డు గుండా ఆలయానికి,పాఠశాలకు వెళ్ళే జన సంచారం ఎక్కువగా ఉందని అన్నారు.అందువల్ల వెంటనే మరమ్మతు చేయాలని కోరారు.అందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## గ్రామాల అభివృద్దే కేంద్ర ప్రభుత్వం పక్షం

ఎంపీ డి కే అరుణ



నారాయణపేట ఏప్రిల్ 9లోకల్ గైడ్ ::గ్రామాల అభివృద్దే కేంద్ర ప్రభుత్వం లక్ష్యమని పాలమూరు ఎంపీ డి కే అరుణ అన్నారు.గురువారం నారాయణపేట మండలం సింగారం గ్రామంలో హైమాస్ట్ లైట్,సీసీ రోడ్డు ను ఎంపీ ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు.అదే స్ఫూర్తితో ప్రధాని నరేంద్రమోడీ గ్రామాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ప్రధానంగా రోడ్లు,మరుగుదొడ్లు, వీధి దీపాలు,ఇళ్లు,మంచి నీటి వసతి పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు.అందులో భాగంగానే ప్రతి గ్రామానికి పంచాయితీలకు నేరుగా నిధులు విడుదల చేస్తున్నారని అన్నారు.గ్రామీణ ప్రజలు కేంద్ర ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే రతంగ్ పాండురెడ్డి,పగుడాకుల శ్రీనివాసులు,గ్రామ సర్పంచ్ కే.నాగిరెడ్డి,నాయకులు కే. బాల్ రెడ్డి,గణప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ కార్మికుల... ఏపీఎస్ఈబిరూల్స్ సాధించే వరకు ఉద్యమం ఆగదు.



నారాయణపేట ఏప్రిల్ 9లోకల్ గైడ్ ::తెలంగాణలో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు శాశ్వత ఉద్యో గులతో సమానంగా ఏపీఎ స్.ఈబి. రూల్స్ వర్తించేవ రకు ఉద్యమం విరమించేది లేదని 1104 యూనియన్ నారాయణపేట సర్కిల్ ప్రచార కార్యదర్శి జె.వెంక టేష్ , లక్ష్మీకాంత్ గురువారం రెండవ రోజు సమ్మెలో పాల్గొని స్పష్టం చేశారు .గత ముప్పై ఏళ్ల నుండి విద్యుత్ శాఖ ను నమ్ముకొని విధులు నిర్వహిస్తుంటే ప్రభుత్వం వారి పట్ల నిర్లక్ష్య ధోరణి వ్యవహరించడం పట్ల కార్మికులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. శాశ్వత ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న ఆర్టిజ న్ కార్మికులకు జీవితంలో వ్యత్యాసం వహించడం ప్రభుత్వం వారి పట్ల తీరని అన్యాయం చేస్తుందిని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికు లకు ప్రత్యేక జీ.వో ను తీసుకు వచ్చి , ఒకే సంస్థలో రెండు జీవోలు అమల వుతున్నది కేవలం ఈ విద్యుత్ శాఖలో మాత్రమేనని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల కార్మికులకు గొడ్డలిపెట్టుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ ని నమ్ముకుని చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్నప్పటికీ తమ విధుల పట్ల యాజమాన్యం సరైన నిర్ణయం తీసుకోటంలో తాత్సారం చేస్తున్నరని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సర్వీసులో వారికి దక్కాల్సిన హక్కులు కోల్పోతున్నారు. చాలా మంది ఆర్టిజన్స్ కార్మికులు పదవి విరమణ కు దగ్గర గా ఉన్నారు. ఈ కార్మికులు పదవి విరమణ అయిన తరువాత ఖాళి చేతులతో ఇంటికి వెళ్లాల్సిన దుస్థితి ఉందన్నారు. ఆర్టిజన్ కార్మికులంతా టివిఏఈ జే.ఏ.సి.గా రాష్ట్ర నాయక త్వం ఏర్పడి ట్రేడ్ యూని యన్ ల మద్దత్తు కోరారు. ఈ ధర్నా కు 1104 యూనియ న్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయి బాబా మద్దత్తు తెలిపారన్నారు. ఆర్టిజన్ కార్మికుల్లో కొత్త ఉత్సాహం కనపడుతోందనీ,కార్మికులకు ఏపీఎస్ఈబి రూల్స్, విద్యా అర్హతను బట్టి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఆందోళన ఉధృతంలో భాగంగా నిర్వహించే వంటా వార్పు కార్యక్రమంలో పెద్ద ఎత్తున తరలి రావాలని 1104 యూనియన్ సర్కిల్ ప్రధాన కార్యదర్శి జే.వెంకటేష్ కోరారు.రెండో రోజు సమ్మెలోనారాయణపేట సర్కిల్ అధ్యక్షుడు గోవింద్ రాజ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నూనె రఘు,327 మహమ్మద్,కే.ఎల్ శ్రీనివాస్,ఎస్ సి ఎస్టీ వెంకటన్న, గోవింద్,దేవన్న,టివి జే ఏ సి చైర్మెన్ నర్సింలు,జిల్లా కన్వీనర్ దిల్ దార్,రమేష్,బాలరాజు,లక్ష్మి కాంత్,వినోద్ కుమార్,రాములు తదితరులు పాల్గొన్నారు.

## 2030 కల్లా ఎయిడ్స్ రహిత సిద్దిపేట లక్ష్యం అవగాహన ర్యాలీతో ప్రజలకు సందేశం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 9:సిద్దిపేటలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారంలో భాగంగా, ఎయిడ్స్ వ్యాధిపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజు మోడ్రన్ బస్టాండ్ వద్ద జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారు.ఈ ర్యాలీ మోడ్రన్ బస్టాండ్ నుంచి నర్సింగ్ కాలేజీ వరకు సాగింది. అనంతరం అంబేద్కర్ చౌక్‌లో మానవహారం ఏర్పాటు చేసి ఎయిడ్స్ వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ర్యాలీలో పాల్గొన్న వారంతా ఎయిడ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.తరువాత నర్సింగ్ కాలేజీ సమావేశ మందిరంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ ధనరాజు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరికి ఎయిడ్స్ వ్యాప్తి, నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తూ, 2030 నాటికి ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు.నోడల్ ఆఫీసర్ డాక్టర్ వినోద్ బాబ్జి మాట్లాడుతూ, సురక్షిత జీవనశైలి, పరిశు భ్రత, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. ఎయిడ్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నిర్మల మాట్లాడుతూ, అనుమానితులకు హెచ్ఐవి పరీక్షలు నిర్వహించి, బాధితులకు జీవితకాలం ᄒ=ᄒ చికిత్స అందిస్తామని చెప్పారు.నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ విజయకుమారి మాట్లాడుతూ, ఎయిడ్స్ నియంత్రణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సింగ్ విద్యార్థినులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి -టిఆర్పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ డిమాండ్



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 09 (లోకల్ గైడ్ న్యూస్):విద్యుత్ శాఖలో పనిచేస్తున్న అన్మాండ్,ఆర్టిజన్,పీస్ వర్క్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రవి పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూపాలపల్లి కే టి పి పి ప్రధాన ద్వారం ఎదుట తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాక్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మెలో పాల్గొని ఆర్టిజన్ కార్మికులకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.గత రెండు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఆర్టిజన్ కార్మికులు సమ్మె చేపడుతున్న నేపథ్యంలో, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్న రవి పటేల్ మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులకు వెంటనే ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యుత్ శాఖలలో వివిధ గ్రేడ్ లలో పనిచేస్తున్న కార్మికులను విద్యార్హతలకు అనుగుణంగా కన్వర్షన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే భూపాలపల్లి డివిజన్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు చేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు రవి పటేల్ మద్దతు తెలియజేశారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 23,000 మంది విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి సేవలు అందిస్తున్నారని, వారి న్యాయమైన డిమాండ్లను విద్యుత్ శాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో వెంటనే పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు. ఆర్టిజన్ కార్మికులు లేకుండా విద్యుత్ శాఖ ఒక్కరోజు కూడా ముందుకు సాగలేదని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి వారి సమస్యలను పరిష్కరించకపోతే, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతుందని రవి పటేల్ హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లాలో ఆర్టిజన్ కార్మికులు ఎప్పుడైనా పిలుపునిచ్చినా, టిఆర్పి పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుండి పోరాడతారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సింగరేణి కార్మిక విభాగం అధ్యక్షులు అనంతల సంపత్ (బొట్టు), భూపాలపల్లి ఎలక్ట్రిషియన్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు అశోక్, జిల్లా నాయకులు ప్రణయ్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులులో అవకతవకలు చేసిన ఫీల్డ్ అసిస్టెంట్



లోకల్ గైడ్ మద్దూర్: మద్దూరు మండలంలోని దమగాన్ పూర్ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకట్రాములు అను వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధి హామీ పనులు 100 రోజుల పనులకు వేల్తున గ్రామస్థులతో అసభ్యంగా మాట్లాడటం డబ్బులు తీసుకోవడంతో గ్రామస్తులు అంత కలిసి మండల అధికారులతో గ్రామసభ నిర్వహించి తను చేసిన తప్పుడు పనులను సంబంధించిన పాత్రలతో గ్రామ సర్పంచ్ మరియూ మండల అధికారులతో చర్చించి ఈలాంటి వారిని వెంటనే పదవినుండి తొలగించాలని గ్రామస్తులు అంతకలసి మండల అధికారులు ఐనటువంటి ఎంపిడిఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

## మనసున్న మహారాజులు మా బాబును కాపాడండి

కొడుకు రక్షించుకోవడం కోసం తల్లిదండ్రుల ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు...

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 (లోకల్ గైడ్):ఖానాపూర్ పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన సంగర్తి ప్రవీణ్ కుమారుడు షైనీద్ (10) తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఇటీవల క్రికెట్ ఆడుతున్న సమయంలో బ్యాట్ తలకు బలంగా తగలడంతో అతని మెదడులో రక్తం గడ్డకట్టినట్లు వైద్యులు నిర్ధారించారు. వెంటనే శస్త్రచికిత్స అవసరమని సూచించడంతో కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది.ఆర్థికంగా బలహీన పరిస్థితిలో ఉన్న ఈ కుటుంబం ఆపన్నహస్తం కోసం దాతలను ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో ఇరాక్ ఎయిర్బిన్ దేశంలోని ఆల్ హైద్ పెప్సి కంపెనీలో పనిచేస్తున్న గల్ఫ్ మిత్రులు స్పందించి ముందుకు వచ్చారు. మానవత్వం చాటుకుంటూ వారు కలిసి రూ.34,200 ఆర్థికసాయం అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు గల్ఫ్ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు ఇంకా ఆర్థిక సహాయం అవసరమని, దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. స్థానికులు కూడా షైనీద్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ సహాయహస్తం అందించాలని కోరుతున్నారు.

# జన్నారం మండల సర్పంచ్ లతో ఖానాపూర్ ఎమ్మెల్యే సమావేశం :-

### గ్రామ పంచాయతీ అబివృద్ధి సర్పంచ్ బాధ్యత , నీటి సమస్య పరిష్కరించాలి :-

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 ( లోకల్ గైడ్):జన్నారం : జన్నారం మండలం సర్పంచులతో ముఖ్య సమావేశం జరగగా , నూతన సర్పంచులకు గ్రామాల అబివృద్ధి కొరకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు దిశ నిర్దేశం చేశారు. వేసవి లో ఎక్కడ కూడా నీటి ఎద్దడి లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా అధికారులతో కలిసి సమస్య పరిష్కరించుకోవాలి అన్నారు. అవసరం ఉన్న చోట బోర్వెల్స్ శాంక్షన్ చేస్తా అన్నారు, ప్రతి గ్రామంలో చదువుకున్న యువతను గుర్తించి బూత్ లెవెల్ ఏజెంట్లుగా నియమించుకోవాలి , కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని , సంక్షేమ పథకాలను గ్రామ సభల్లో ప్రజలకు వివరించాలి. సర్పంచ్ ల రాజకీయ లక్షం గొప్పగా ఉండి,నిత్యం ప్రజా సేవలో ఉన్నవారు మంచి నాయకుడిగా పెద్ద స్థాయికి ఎదుగుతారు , ప్రజా ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్న బిజెపి , బిఆర్ఎస్ విమర్శలను తిప్పికొట్టాలి. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి. గ్రామ అబివృద్ధి లో సర్పంచ్ ల పాత్ర కీలకం. ఈ కార్యక్రమంలో జన్నారం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు , వివిధ గ్రామాల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# రాంజిగొండ్ పోరాటాల వీరుడు నిర్మల్ డిసిసి అధ్యక్షుడు

### రాంజిగొండ్ నగర్ సమస్యలు పరిష్కరిస్తా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 (లోకల్ గైడ్):ఉట్నూర్ : ఉట్నూర్ మండలం రాంజిగొండ్ నగర్ లో రాంజిగొండ్ వర్ధంతి సభ ఏర్పాటు చేసిన గ్రామస్తులు ముఖ్య అతిథిగా పాల్గొన్న నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు. ముందుగా టెంకాయ కొట్టి రాంజిగొండ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నేను డిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అప్పటి నుండి నా ప్రతి స్పీచ్ లో ఉద్యమకారుడు రాంజిగొండ్ గారిని ఉదాహరణగా చెపుతున్న , నాయకుడు అవ్వాలనుకునే వారు ఉద్యమాలు చేసిన ఎందరో పోరాటాల వీరులను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో పోరాడాలి అన్నారు.ఆదివాసీల హక్కులకై పోరాడిన వీరుడు రాంజిగొండ్ అని ఆయనని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు ,ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి సామాజిక వర్గంలోని ఉద్యమకారుల జయంతి, వర్ధంతి లు ఘనంగా నిర్వహిస్తున్నారు అన్నారు.సమస్యల పరిష్కారానికి పోరాడే అవకాశం రేవంతన్న ప్రభుత్వం కల్పిస్తుంది అని , సమస్య ఉంటే ప్రజాప్రతినిధులను సంప్రదించి పరిష్కరించుకోవాలని , రాంజిగొండ్ నగర్ సమస్యలు పరిష్కరిస్తా , పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి అధికారులను ఆదేశిస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ,ఆదివాసీ నాయకులు , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేదు ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట ఏప్రిల్ 9(లోకల్ గైడ్)::ప్రజలకు మరింత సౌలభ్యం కల్పించేందుకు తెలంగాణ పోలీసులు "ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు" విధానాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విధానం ద్వారా బాధితులు పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఫోన్ ద్వారా సమాచారం అందించిన వెంటనే పోలీసులు బాధితుల నివాసానికి లేదా వారికి అనుకూలమైన ప్రదేశానికి వెళ్లి ఫిర్యాదును స్వీకరిస్తారు. ఫిర్యాదు రాయలేని పరిస్థితుల్లో పోలీసులే బాధితుడి వాంగ్మూలాన్ని వారి భాషలో నమోదు చేసి, చదివి వినిపించి సంతకం తీసుకొని అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ప్రతిని అందజేస్తారు.ప్రత్యేకంగా మహిళలు, పిల్లలు మరియు బలహీన వర్గాల వారికి ఈ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. లైంగిక నేరాలు, హత్యాయత్నం, గాయపరిచే ఘటనలు, దొంగతనం, దోపిడీ, చోరీ వంటి ఆస్తి సంబంధిత నేరాలు, పోక్సో కేసులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహ నిరోధక చట్టాలకు సంబంధించిన కేసుల్లో ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది.మహిళలు, పిల్లల కేసుల్లో మహిళా పోలీసు అధికారిని తప్పనిసరిగా పంపిస్తారు. అవసరమైతే ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయుల సమక్షంలో వాంగ్మూలం నమోదు చేస్తారు. పోలీసులు సంఘటన స్థలాన్ని రక్షించి, సాక్ష్యాలను సేకరించే చర్యలు వెంటనే ప్రారంభిస్తారు.ఈ విధానం వల్ల ఫిర్యాదు నమోదు ప్రక్రియ వేగవంతమవుతుంది, ఆలస్యం తగ్గుతుంది, అలాగే బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లే ఇబ్బంది తగ్గుతుంది.ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకొని నేరాలను నిర్భయంగా ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ కోరారు. నారాయణపేట జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు కట్టుబడి పనిచేస్తున్నారని తెలిపారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి 7గురి పై కేసు: రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి



నారాయణపేట ఏప్రిల్ 9(లోకల్ గైడ్)::నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మన్‌పాడు గ్రామంలో గురువారం పేకాట ఆడు తున్న వారిపై రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి రూ. 4,330 నగదు, 04 సెల్ ఫోన్లు, 02 ద్విచక్ర వాహ నాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించామని తెలిపారు.ఈ ఘటనపై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# విద్యుత్ సమస్య పరిష్కరించాలి

### మున్సిపల్ ఫ్లోర్ లీడర్



నారాయణపేట ఏప్రిల్ 9:మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 1,2 వ వార్డుల పరిధిలో ని టీచర్స్ కాలనీ, వినాయక్ నగర్ లో నెలకొన్న లో వోల్టేజ్ సమస్య,పాత వైర్ తొలగించి సమస్య పరిష్కరించాలని మక్తల్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ రాజశేఖర్ రెడ్డి,బీజేపీ నాయకుడు డి.నర్సింహ రెడ్డి కోరారు.లో ఓల్టేజీ నివారణ కోసం ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా శ్రీనివాస కాలనీలో, అంజ నాద్రి కాలనీలో కొత్త లైన్లు ఏర్పాటు చేయాలని, రజక వాడలో ఇండ్ల మధ్య ప్రమా దకరంగా ఉన్నటువంటి విద్యుత్ లైన్ తొలగించి కేబుల్ వెయ్యాలని గురువారం విద్యుత్ శాఖ ఎస్సీ ,డి ఈ లకు వినతి పత్రాన్ని సమర్పించారు.

# చింతగుంటవాడ నిర్మల్.ఇంటింటికి సిపిఐ ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ లక్ష్యం

### భూక్యా రమేష్ సిపిఐ జిల్లా కార్యదర్శి




నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 (లోకల్ గైడ్):ఈరోజు చింతగుంట వాడలో మార్కెట్ రోడ్ లో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని ప్రారంభించిన ,సిపిఐ జిల్లా కార్యదర్శి భూక్యా రమేష్ ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మత, అవకాశవాద రాజకీయాలను తిప్పికొడదాం. మానవ హక్కులను, రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం. దేశంలో పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, రైతుల కష్టాలు, విద్య ఆరోగ్య రంగాలలో సంక్షోభం ఇవన్నీ ప్రజల జీవితాలను కుదిపేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ప్రజల పక్షాన నిలబడి ఇంటింటికి సిపిఐ ప్రజా సమస్యల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించాం. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం. వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, పోరాటాల ద్వారా పరిష్కారం సాధించడం కోసం కార్యాచరణ రూపొందిస్తున్నాం. పంటలకు సరైన కనీస మద్దతు ధర ఎం ఎస్ పి, లేకపోవడం ఎరువులు, విత్తనాల ధరలు పెరగడం రుణ భారం వల్ల ఆత్మహత్యలు పంట బీమా సరైన విధంగా అమలు కాకపోవడం. కార్మికుల సమస్యలు కనీస వేతనాలు అమలు కాకపోవడం, కాంట్రాక్ట్ వ్యవస్థ పెరుగుదల కార్మిక హక్కుల ఉల్లంఘన. ఫీజుల భారంతో చదువు భారం అవుతుంది. ప్రభుత్వ పాఠశాల నిర్లక్ష్యం, ఉద్యోగ అవకాశాలోపం. ఆరోగ్య సమస్యలు ప్రభుత్వ ఆసుపత్రిలో సదుపాయాల లేమి. ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీ, మందుల ధరల పెరుగుదల. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. నిత్యవసర సరుకుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గృహ సమస్యలు ఇల్లు లేని పేదలకు ఇల్లు ఇవ్వడంలో విఫలం. మౌలిక వసతులు, తాగునీటి సమస్య, డ్రైనేజీ, రోడ్లు దారుణ స్థితి పట్టణ ప్రాంతాలలో అభివృద్ధి లేకపోవడం. ప్రభుత్వం వైఫల్యాలపై ప్రశ్నించాల్సిన సమయం వచ్చిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. సిపిఐ సీనియర్ నాయకులు నాచీ రెడ్డి. ఇనూగా జిల్లా కన్వీనర్ దుర్గే అనంతరావు ఏఐటీయూసీ మండలం నాయకులు కోట్ల నారాయణ సిపిఐ మండలం నాయకులు భూమన్న మహిళా నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులవి ప్రగల్భాలే.. అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుపద్మారెడ్డి.

హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 09(లోకల్ గైడ్ న్యూస్):ఓరుగల్లు వారసత్వానికి పూర్వవైభవం,వెయ్యిస్తంభాల గుడి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం భారీ నిధులు, రూ.14.44 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు, 6.86 కోట్లతో కామేశ్వరాలయ పునర్నిర్మాణం.వెయ్యి స్థంబాల ఆలయంలో చేపట్టనున్న అభివృధి పనులు పరిశీలించిన బిజెపి బృందం.చారిత్రక వరంగల్ మహానగర అస్తిత్వానికి ప్రతీక అయిన వెయ్యిస్తంభాల గుడి (రుద్రేశ్వరాలయం) పునరుద్ధరణ పనుల కోసం కేంద్ర ప్రభుత్వం మరో విడత భారీ నిధులను మంజూరు చేయడంపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావు పద్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఓరుగల్లు అభివృద్ధికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ నిధుల





మంజూరుతో మరోసారి స్పష్టమైందని ఆమె పేర్కొన్నారు. గురువారం రోజున హనుమకొండ జిల్లా బిజెపి శ్రేణులతో కలిసి రావు పద్మ రెడ్డి ఇటీవల మంజూరైన రూ. 14.40 కోట్ల రూపాయలతో చేపట్టనున్న అభివృధి పనులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాల నుండి అసంపూర్తిగా ఉన్న వెయ్యిస్తంభాల గుడి కళ్యాణ మండప పునర్నిర్మాణ పనులను పూర్తి చేయడానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపారని గుర్తు చేశారు. గతంలో వారు పురావస్తు శాఖ మంత్రిగా ఉన్న సమయంలో దాదాపు రూ. 17 కోట్లు కేటాయించి, పనులను పూర్తి చేయించి జాతికి అంకితం ఇచ్చారని తెలిపారు.గత ఏడాది హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి ని కలిసి ఆలయంలోని మరికొన్ని అసంపూర్తి పనులను వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, ఇటీవల వారు హనుమకొండ పర్యటనకు వచ్చినప్పుడు ఆలయ ప్రాంగణంలో సమీక్ష నిర్వహించి, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు ప్రతిపాదనలు పంపారు. దీనికి స్పందించిన కేంద్రం, ఆలయ అభివృద్ధి పనుల కోసం 14.44 కోట్లు, కామేశ్వరాలయ పునర్నిర్మాణానికి 6.86 కోట్లు మంజూరు చేసింది. 20 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఓరుగల్లు వారసత్వాన్ని కాపాడుతున్న ప్రధాని నరేంద్ర మోదీ కి, కిషన్ రెడ్డి కి, గజేంద్ర సింగ్ షెకావత్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని రావు పద్మారెడ్డి తెలిపారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకుల తీరుపై ఆమె తీవ్రంగా మండిపడ్డారు. పెళ్లైన, చావైన నేనే డాన్స్ వేస్తా అన్నట్లుగా ప్రతి చిన్న విషయానికి క్రెడిట్ కొట్టేయాలని కాంగ్రెస్ నేతలు చూస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనైనా, ప్రస్తుత కాంగ్రెస్ హయాంలోనైనా అభివృద్ధి జరుగుతుందంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే అన్నది వాస్తవం. రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటపు ప్రచారాలు మానుకుని, కేంద్రం ఇస్తున్న నిధులను సద్వినియోగం చేయాలి," అని ఆమె హితవు పలికారు.కాకతీయుల అద్భుత శిల్పకళను ప్రపంచానికి చాటిచెప్పేందుకు, తెలంగాణ అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని రావు పద్మారెడ్డి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమాంలో బిజెపి రాష్ట్ర నాయకులు దొంతి దేవేందర్ రెడ్డి, పులి సరోత్తం రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి సంద్ర మధు, జిల్లా పదాధికారులు, బైరి శ్రావణ్ కుమార్, తోపుచేర్ల అర్చన మధుసూదన్ రావు, నర్మెట్ట శ్రీనివాస్ రావు గౌడ్, బొమ్మసాని అనిల్, జరీనా, కేతిపల్లి సంపత్ రెడ్డి, లక్ష్మీ రత్నా, డివిజన్ అధ్యక్షులు ఉడుతల మురళీ, కొల్లూరి కల్యాణ్, కస్తూరి నవీన్, ఉషా రెడ్డి, హనుమండ్ల తిరుపతి రెడ్డి, బాల్నే రేవంత్, గొర్రె ఓంప్రకాష్, నాసం కరుణ, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్లో రైతుల సరుకులన్నింటికీ జండా పాటను అమలు చేయాలి

### మిర్చి క్వింటాకు 25వేల రూపాయల మద్దతు ధర ప్రకటించాలి

### ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 09 (లోకల్ గైడ్ న్యూస్):ఎనుమాముల మార్కెట్ ను సందర్శించిన ఏఐకేఎఫ్ ప్రతినిధి బృందం,మార్కెట్లో రైతులు సరుకులను అమ్మే సందర్భంలో నిర్ణయించే జెండా పాటను సరుకులన్నింటికీ అమలు చేసి దోపిడిని నివారించాలని, మిర్చికి క్వింటాకు 25వేల రూపాయల కనీస మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. గురువారం రోజున అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రతినిధి బృందం వరంగల్ ఏనుమాముల మార్కెట్ ను సందర్శించి పంటల క్రయవిక్రయాలను, రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణుడు, డి ఎం ఓ సురేఖ, మార్కెట్ కార్యదర్శి మల్లేశంలకు మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని పంటలు పండిస్తే మార్కెట్లో సరైన ధర రాక తీవ్రంగా నష్టపోయి ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రైతులు తీసుకువచ్చిన మిర్చి పంటకు జెండా పాట పేరుతో కేవలం కొద్ది మంది రైతుల సరుకులకే అమలు చేసి మెజారిటీ రైతాంగానికి జెండా పాట కంటే అధిక వ్యత్యాసంతో కొనుగోలు చేస్తూ రైతులకు తీవ్రమైన నష్టాన్ని చేకూర్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి కొనుగోళ్లకు ఎలాంటి ప్రమాణాలు లేకపోవడంతో వ్యాపారులు ఖరీదుదారులు తమ ఇష్టానుసారంగా ధరలను నిర్ణయిస్తున్నారని అంతర్జాతీయ మార్కెట్లో మిర్చికి మంచి డిమాండ్ ఉన్నదని అదే సందర్భంలో గతంతో పోల్చితే పంట విస్తరణ దిగుబడి తగ్గిందని ఇలాంటి పరిస్థితుల్లో కుంటి సాకులతో రైతులు పండించిన మిర్చికి ధరను తగిన స్థాయిలో నిర్ణయించకపోవడం అన్యాయం అన్నారు. అందుకని కనీసం జెండా పాటనైనా కొద్దిపాటి వ్యత్యాసంతో రైతులందరికీ సరుకులకు అమలు చేసి న్యాయం చేయాలని, అలాగే మిర్చికి కనీస మద్దతు ధర కింటాకు 25 వేల రూపాయలు ప్రకటించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో రైతుల పంటలను తక్కువ ధరకు కొనుగోలు చేసి నష్టపరిచి మోసం చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబా బాబురావు, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ ,ఏఐసిటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముక్కెర రామస్వామి, సుంచు జగదీశ్వర్, రైతు సంఘం నాయకులు మంద రవి, కర్ర రాజిరెడ్డి, ఐతం నాగేష్, మొగిలి శ్రీనివాస రావు, పరిమళ, గోవర్ధన్, రాజు, సోమిడి రవి, పేర బోయిన ఐలోని, నరసయ్య, ప్రభాకర్ ,లతో పాటు రైతులు పాల్గొన్నారు.



# నర్రా రాఘవరెడ్డి స్ఫూర్తితోనే ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమించాలి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 9 .(లోకల్ గైడ్ )ఆదర్శ ప్రజా నాయకులు, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు నర్రా రాఘవరెడ్డి స్ఫూర్తితో ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నాడు నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్లో అమరజీవి నర్రా రాఘవరెడ్డి 11వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో గోరంగా వైఫల్యం చెందారని, కేంద్ర ప్రభుత్వం ప్రజలపై విపరీతమైన బారాలను మోపిందని ఆందోళన వ్యక్తం చేశారు. నేటి పాలకులు చట్టసభలలో ప్రజా సమస్యలను చర్చించకుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేరళ రాష్ట్రంలో ఎల్డిఎఫ్ కు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పైన వామపక్ష ప్రభుత్వం పైన యతిప్రాస కోసం చేసే విమర్శలను తప్పుపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కేరళ రాష్ట్రంలో పేదరికం లేని రాష్ట్రంగా అభివృద్ధి చేసిన ఘనత వామపక్ష ప్రభుత్వానికే తక్కుతుందన్నారు. బడే బాయ్, చోటా బాయ్ మోడీ, రేవంత్ రెడ్డిలు ఇద్దరు కమ్యూనిస్టుల పైన విమర్శలు చేయడాన్ని కేరళం రాష్ట్ర ప్రజలు సహించరన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని, రేషన్ కార్డులు, అన్ని రకాల పెన్షన్లు, ఇండ్లు ఇండ్ల స్థలాలు ఎప్పటి వరకు ఇస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇస్తున్న సన్న బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను కూడా ఇవ్వాలన్నారు. రబీ సీజన్లో ధాన్యం కొనుగోలును వెంట వెంటనే చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫ్లోరైడ్ విముక్తి పోరాటంలో మరియు ఎస్ఎల్బీసీ సొరంగంకై సాగిన పోరాటంలో నర్రా రాఘవ రెడ్డి ప్రముఖుడని అన్నారు. చట్టసభలలో ఇప్పుడు జరుగుతున్న చర్చలు లాగా ఆరోజు లో లేవని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు కొన్ని ప్రత్యేక నిర్ణయాలు తీసుకున్నప్పుడు నిర్భయంగా ఆ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని రాఘవరెడ్డి కోరారు. నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ విముక్తి చేయాలనే తపనతోనే ఎస్ఎల్బీసీ సొరంగం అయితే ఆలస్యం అవుతుందని నార్ల తాతారావు గారిని వెంటబెట్టుకుని ఎన్టీ రామారావు దగ్గరికి తీసుకెళ్లి లిఫ్ట్ ద్వారా పూర్తి చేయాలని సూచించారు అందుకు అనుగుణంగానే నేటి ఎస్ఎల్బీసీ లిఫ్ట్ స్కీమ్ అని చెప్పారు. ఏ విషయాన్నైనా కులంకూషంగా చర్చించి పరిష్కరించే వారిని చెప్పారు .ప్రజా ప్రతినిధి అంటే నర్రా రాఘవరెడ్డి లాగా నిబద్ధత కలిగి ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, మాటలు చెప్పకుండా కాలయాపన చేయకుండా ప్రజలకు పనిచేసే విధంగా ఉండాలని అన్నారు. తన జీవితమంతా పోరాటాలతో సమస్యలతో కూడుకున్నప్పటికీ వడిదొడ్కు లేకుండా నమ్ముకున్న ఆశయం కోసం తుద కంట వరకు నిలబడ్డారని చెప్పారు. ఆయన అధికారులతో చర్చించేటప్పుడు తెలుగు భాషలోనే మాట్లాడేవారని, అధికారులతో కూడా మాతృభాషలోనే ప్రజలకు సమాధానం చెప్పాలని చెప్పే వారని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో ప్రతి పెద్ద ఊర్లో హైస్కూలు నిర్మాణం చేయించారని, మంచినీటి సమస్య, ఆరోగ్య సమస్యలు లేకుండా చూశారని చెప్పారు. ఆరోగ్య సమస్యలతో నాయకత్వం గాని, ప్రజలు అనారోగ్యానికి గురి అయినప్పుడు స్వయంగా వెంటబెట్టుకొని వైద్యం చేయించే వారిని గుర్తు చేశారు. ప్రజా సమస్యలను తన సమస్యగా అనుకొని వారి సమస్యను వెంటనే పరిష్కరించిన మహనీయుడు నర్రా రాఘవరెడ్డి అని అన్నారు. అమరజీవి నర్రా రాఘవరెడ్డి పేరుతో షుగర్ బిపి ఫిట్స్ పక్షవాతం రోగులకు మందులు ఇస్తున్నామని చెప్పారు. ఇట్టి సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పాలడుగు నాగార్జున, సయ్యద్ హాషం, చిన్నపాక లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి, ఎండి సలీం, నర్సిరెడ్డి, పి వరలక్ష్మి, దండెంపల్లి సత్తయ్య, బాణాల పరిపూర్ణచారి, తుమ్మల పద్మ, అవుట రవీందర్, గాదె నరసింహ, బొల్లు రవీందర్, కందె యాదగిరి, పుష్పలత, కత్తుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## టీజీఎస్వరెస్ (జి ) టెకులపల్లిలో వృత్తి విద్యా ఇంటర్న్‌షిప్ సందర్శన

--- విద్యార్థుల నైపుణ్యాలను అభినందించిన ప్రిన్సిపల్ సునీత మేడం



ఖమ్మం(టేకులపల్లి) లోకల్ గైడ్ ప్రతినిధి, ఏప్రిల్ 9:స్థానిక టెకులపల్లిలోని టీజీస్వరేస్ (జి ) జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎలక్ట్రానిక్స్ & హార్డ్‌వేర్ (ఎలక్ట్రానిక్స్ & హార్డ్వరే ) విద్యార్థులకు నిర్వహిస్తున్న వృత్తి విద్యా ఇంటర్న్‌షిప్ శిక్షణ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ సునీత మేడం గారు సందర్శించారు.వృత్తి విద్యా శిక్షకురాలు (వొకేషనల్ ట్రైనీర్ ) దివ్య గారి ఆధ్వర్యంలో ఈ శిక్షణ అత్యంత ఆసక్తికరంగా సాగుతోంది. ఇందులో భాగంగా విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, ఎలక్ట్రానిక్ పరికరాల పనితీరు, సర్క్యూట్ బోర్డుల తయారీ, సోల్డరింగ్ (సొల్డరింగ్ ) మరియు హార్డ్‌వేర్ కాంపోనెంట్స్ రిపేరింగ్ వంటి అంశాలపై ప్రత్యక్షంగా (ప్రాక్టికల్ ట్రైనింగ్ ) శిక్షణ పొందుతున్నారు.శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన ప్రిన్సిపల్ సునీత మేడం, విద్యార్థులు ప్రయోగాత్మకంగా చేస్తున్న పనులను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులు తయారు చేసిన చిన్న చిన్న ఎలక్ట్రానిక్ సర్క్యూట్‌లను చూసి ఆమె ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఏయే అంశాలు నేర్చుకుంటున్నారో శిక్షకురాలు దివ్య గారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మేడం మాట్లాడుతూ.. "నేటి సాంకేతిక యుగంలో చదువుతో పాటు చేతివృత్తి నైపుణ్యాలు (౧ా౨అశ్రీశ్రీ ఐవజవశ్రీశీజూఎవత్) కలిగి ఉండటం చాలా ముఖ్యం. మన కళాశాల విద్యార్థులు ఎలక్ట్రానిక్స్ రంగంలో ఇలాంటి శిక్షణ పొందడం వల్ల భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలను పొందవచ్చు. శిక్షకురాలు దివ్య గారు విద్యార్థులకు ఎంతో సహనంతో, ప్రయోగాత్మకంగా విషయాలను అర్థమయ్యేలా నేర్పించడం అభినందనీయం" అని కొనియాడారు.శిక్షకురాలు దివ్య గారు మాట్లాడుతూ.. ఈ ఇంటర్న్‌షిప్ ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, వారు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడానికి ఇది ఒక మంచి వేదిక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం మరియు ఎలక్ట్రానిక్స్ విభాగం విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు తమకు ఇటువంటి గొప్ప అవకాశం కల్పించిన ప్రభుత్వానికి మరియు కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల చెంతకే పోలీస్.... నేరరహిత సమాజమే లక్ష్యంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం...

2వేల లీటర్ల బెల్లపు పానకం ధ్వంసం.....

70లీటర్ల గుడుంబా స్వాధీనం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)నేరాల నిర్మూలన,శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ ఆదేశాల మేరకు జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం తెల్లవారుజామున మంచిర్యాల జిల్లా కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవులవాడ గ్రామంలో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు.సుమారు 50మంది పోలీసు అధికారులు,సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటిని తనిఖీ చేస్తు నివాసితుల వివరాలను సేకరించారు.గ్రామంలోకి కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చారా లేదా,అనుమానాస్పద వ్యక్తులు తలదాచుకుంటున్నారా అనే కోణంలో విస్తృతంగా సోదాలు నిర్వహించి,సరైన ధ్రువపత్రాలు లేని 32ద్విచక్ర వాహనాలు,5ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతు ప్రజలలో భద్రతా భావాన్ని పెంపొందించడం,నేరస్తుల కదలికలపై నిఘా ఉంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.ముఖ్యంగా అరైవ్ అలైవ్ ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరిస్తు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం,అతి వేగం వంటి నిర్లక్ష్యపు చర్యల వల్ల కుటుంబాలు వీధిన పడుతున్నాయని,హెల్మెట్,సీట్‌బెల్ట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని పలు ఉదాహరణలతో సహ వివరించారు.వాహనదారులు తప్పనిసరిగా అన్ని రకాల పత్రాలను కలిగి ఉండాలని,నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం గ్రామంలోని గుడుంబా ప్రభావిత ప్రాంతాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి,సుమారు 2వేల లీటర్ల బెల్లపు పానకాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు.అదేవిధంగా 70లీటర్ల నిషిద్ధ గుడుంబాను స్వాధీనం చేసుకుని,దాని తయారీ,విక్రయాలకు పాల్పడుతున్న 7గురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎసిపి తెలిపారు.మహిళలు,చిన్న పిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని,ఏదైనా ఆపద కలిగితే వెంటనే స్థానిక పోలీసులకు,డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు.గ్రామాల రక్షణ కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని,నేరాల అదుపులో కీలక పాత్ర పోషిస్తాయని సూచించారు.ఈ కార్యక్రమంలో చెన్నూర్ టౌన్,రూరల్ సిఐలు బన్సీలాల్,ఆర్ కృష్ణ,ఎస్సైలు సుబ్బారావు,రాజశేఖర్,జగదీశ్వర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు నీళ్లు సింగరేణి మండలానికి ఇవ్వాలి

-ఏ ఐ కే ఎస్ జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 09 : సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను సింగరేణి మండలానికి ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం (ఏ ఐ కే ఎస్ ) ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం చీమలపాడు లో రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జ రామారావు అధ్యక్షతన జరిగిన భూసదస్సులో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 80 సం,,రాలు పూర్తవుతున్న తెలంగాణ వచ్చి దశాబ్దాలు దాటుతున్న ఏజెన్సీ మండలమైన సింగరేణికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురై వ్యవసాయ భూమికి రైతులు పంటలు పండించడానికి చుక్కనీరు ప్రభుత్వం నిర్మించే ప్రాజెక్టుల ద్వారా రాలేదని దీనికి కారణం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను ప్రస్తుతం తెలంగాణను పరిపాలిస్తున్న పాలకుల నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. సింగరేణి కామేపల్లి మండలాలకు నీరు అందించాలని ఎన్నిసార్లు తాకీదులు దశల వారి ఆందోళనలు నిర్వహించిన నెరవేర్చకపోవడం దుర్మార్గమైన చర్య అని గిరిజనులపై చిన్న చూపని పేర్కొన్నారు. జిల్లాలో కీలకమైన పదవుల్లో ఉన్న ఉపముఖ్యమంత్రి మరియు ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వంటి వారు తమ నియోజకవర్గాల అభివృద్ధికి పక్షపాతంతో గిరిజన ప్రాంతాన్ని వెనుకబాటుకు గురి చేస్తున్నారని ఇక్కడ గెలిచిన గిరిజన ఎమ్మెల్యేలు సైతం వారి సీట్లు ,కమిషన్ల కోసమే ఎదురు ప్రశ్నించకుండా ఈ ప్రాంత అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజా పోరాటాల ద్వారానే ఈ వివక్షను, సాగునీటిని సాధించగలమని బొంతు రాంబాబు పిలుపునిచ్చారు. రైతు సంఘం ఖమ్మం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ కాలువల కింద భూమి కోల్పోతున్న నిర్వాసిత రైతులకు 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయని కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారని మధ్య దళారీలు గిరిజన గిరిజనేతర పేదలను మోసగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని దీనికి అధికారులు ప్రభుత్వం మెహర్బానీ కోసం ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఐదు ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉందని పేరుతో, ఉద్యోగాలు చేస్తున్నారని పేరుతో, ఏజెన్సీ ప్రాంతమని కారణంతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సింగరేణి మండలం నకు సాగునీరు, భూములు కోల్పోయిన రైతుల సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని రైతులంతా రాజకీయాలపై అధికంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో సిఐటియు మండల కన్వీనర్ కే. నరేంద్ర , గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ , సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్ కుమార్ , శాఖ కార్యదర్శి సూరబాక సర్వయ్య , రైతు సంఘం నాయకులు రాసబంటి పుల్లయ్య , మన్నెం బ్రహ్మయ్య , ఎర్రిపోతు భద్రయ్య, చేరు వెంకటేశ్వర్లు , మీరు రాములు , ఎస్కే చిన సైదులు , భూములు కోల్పోతున్న రైతులు షేర్ వెంకటేశ్వర్లు , ఉమా ,సైదులు , రంగయ్య , వీరన్న , గోకినపల్లి భారత లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.....

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

### ఎర్రుపాలెంలో 648 విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

### ఖమ్మం విద్యాశాఖ ఎఫ్.ఆర్.ఎస్. హాజరు లో రాష్ట్రంలో అగ్రస్థానం

### ఎర్రుపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం



ఎర్రుపాలెం, ఏప్రిల్- 9:లోకల్ గైడ్ :విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.డిప్యూటీ సి.ఎం., గురువారం ఎర్రుపాలెం మండలం కేంద్రంలోని టి.జి.ఎస్.డబ్ల్యు. రెసిడెన్షియల్ స్కూల్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు



భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యార్థులు విద్యా సంస్థలకు చేరుకోవడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో కొంతమంది స్నేహితులు, అమ్మ ఫౌండేషన్ సహకారంతో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇది విద్యార్థులను చదువుకు ప్రోత్సహించేందుకు ఇచ్చే చిన్న బహుమతిగా అన్నారు.విద్య ద్వారానే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకం తెలంగాణ ప్రభుత్వానికి ఉందన్నారు. ప్రతి పేద విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనారిటీ అన్ని వర్గాల విద్యార్థులు ఒకేచోట చదివే విధంగా డిజిటల్ విద్య, ఇంగ్లీష్ మీడియం, క్రీడా మైదానాలు, ల్యాబ్, లైబ్రరీ వంటి సదుపాయాలతో ఈ పాఠశాలలు రూపొందుతున్నాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 పాఠశాలల పనులు ప్రారంభమైనట్లు, మధిర నియోజక వర్గంలోని బోనకల్ మండలం సిరిపురం గ్రామంలో పాఠశాల వేగంగా నిర్మాణంలో ఉందని తెలిపారు.ప్రస్తుతం ప్రభుత్వ విద్యాసంస్థల్లో సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు జూన్ 2 నుండి అన్ని పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభించనున్నట్లు, వారంలో మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగి జావ అందించనున్నట్లు తెలిపారు. ఇకపై ఒక్క విద్యార్థి కూడా ఆకలితో ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ పాఠశాలల్లో ఉచిత రవాణా, అల్పాహారం, భోజనం, యూనిఫాం, పుస్తకాలు, నాణ్యమైన విద్య అందించబడుతుందని తెలిపారు. గ్రామాల్లో ఉన్న రైతులు తమ పిల్లల చదువుల కోసం ఖర్చు చేస్తున్న డబ్బు ఇకపై ఆదా అవుతుందని చెప్పారు.ప్రజాపాలన తర్వాత డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి తల్లిదండ్రులకు గర్వకారణం కావాలని సూచించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 8వ తరగతి నుండి 10వ తరగతి, ఇంటర్ చదువుతున్న బాలురు, బాలికలకు అమ్మ ఫౌండేషన్ ద్వారా మొత్తం 648 సైకిళ్లను డిప్యూటీ సీఎం చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన విద్య అందించేందుకు భారీగా వ్యయం చేస్తోందన్నారు.ఖమ్మం జిల్లాలో 5 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మించ నున్నట్లు, అదే విధంగా ప్రతి నియోజక వర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణం జరుగుతోందని చెప్పారు. అలాగే ఖమ్మం జిల్లా విద్యాశాఖ ఎఫ్ఆర్ఎస్ హాజరులో విద్యార్థులు, సిబ్బంది పరంగా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా డిప్యూటీ సీఎం మార్గదర్శకత్వంలో ఖమ్మం విద్యాశాఖ మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి .

రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 9 .(లోకల్ గైడ్)రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో మహిళలకు ప్రతీ నెల రూ.2500 ఇవ్వాలని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు.అదేవిధంగా మహిళా విద్యార్థులకు స్కూటీలు, ల్యాప్‌టాప్‌లు అందజేస్తామని, కళ్యాణ లక్ష్మి పథకంలో రూ.1 లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం అమలు చేయలేదని అన్నారు. దీంతో మహిళలను ప్రభుత్వం మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ సబ్సిడీ ధరలను పెంచిందని, వెంటనే ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే పార్లమెంట్‌లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించే మహిళా బిల్లును ఆమోదించి అమలు చేయాలని కోరారు.ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో 100 రోజుల పని గ్యారెంటీ సరిగా అమలు కావడం లేదని తెలిపారు. పనిచేసినా సరైన కూలి అందక కూలీలు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఉపాధి హామీ చట్టానికి తగిన నిధులు కేటాయించి, 200 పని దినాలు రోజుకు రూ 600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇటీవల ప్రభుత్వం పంచిన బతుకమ్మ చీరలు నల్లగొండ పట్టణంలో సరైన విధంగా పంపిణీ కాలేదని విమర్శిస్తూ, ప్రతి మహిళకు చీరలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.మహిళల సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, జిట్టా సరోజ, జిల్లా ఆఫీస్ బేరర్లు, చనిపోయిన నాగమణి, ఎస్కే సుల్తానా, జిల్లా కమిటీ సభ్యులు బాబు, రోజు, ఇందిరా, అరుణ, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.


## ఈవీఎంల వద్ద పటిష్ట భద్రత కలెక్టర్ ప్రతీక్ జైన్



నారాయణపేట ఏప్రిల్ 9 (లోకల్ గైడ్).:నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈ వీ ఎంలు భద్ర పరిచిన గోదాము పటిష్ట భద్రత మధ్య ఉందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న ఈ వీఎం గోదామును నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను తో కలిసి కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించారు. సీసీ కెమెరాల,భద్రతా, పోలీసుల బందోబస్తు ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈ వీ ఎం గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పించడం జరుగుతుందని చెప్పారు. అందులో భాగంగానే గురువారం నెలవారి తనిఖీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, కలెక్టరేట్ సీ సెక్షన్ అధికారినిలు జయసుధ, రాణి దేవి పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లాలో పైపుల ద్వారా సహజ వాయువు

సరఫరా విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 9. (లోకల్ గైడ్).దీనివల్ల వాణిజ్య ఎల్‌పిజి పై ఆధార పడడాన్ని తగ్గించేందుకు జిల్లా స్థాయిలో గ్యాస్ పంపిణీ విస్తరణ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.గురువారం కలెక్టర్ ఛాంబర్ లో పౌరసరఫరాలు,పరిశ్రమలు పంచాయత్ రాజ్, విద్యుత్ పోలీస్ శాఖల అధికారులతో ఈ విషయంపై సమీక్ష నిర్వహించారు.కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న సంక్షోభం కారణంగా ఇంధన సరఫరాలలో అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో, ముఖ్యంగా వాణిజ్య విభాగంలో ఎల్‌పిజి లభ్యతపై ప్రభావం పడుతున్నందున, పి ఎన్ జి సరఫరాను విస్తరించడం అత్యంత అవసరమని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌లను వేగంగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీర్ఘకాలికంగా పి ఎన్ జి వినియోగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో, రాష్ట్రాలకు వాణిజ్య ఎల్‌పిజి కేటాయింపును 20% నుండి 50% వరకు పెంచే అవకాశం కల్పించబడిందని చెప్పారు.జిల్లాలో పనిచేస్తున్న మెగా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ద్వారా పి ఎన్ జి నెట్‌వర్క్ విస్తరణ పనులు నిర్వహించడం జరుగుతున్నదని, ఈ పనులను వేగవంతం చేయడానికి 24 గంటల పాటు పని చేయడానికి అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. అయితే, శబ్ద కాలుష్య నిబంధనలు ,భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఈ ప్రత్యేక అనుమతి ఈ సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటుందని వెల్లడించారు. పైప్లైన్ ద్వారా ఇంటింటికి గ్యాస్ అందివ్వడం తాగునీటి సరఫరా లాగే ఇంటింటికి గ్యాస్ పైప్ లైన్ఇవ్వడం జరుగుతుందన్నారు. అదనంగా, సి జి డి పనులపై ఉన్న కాలానుగుణ ఆంక్షలను సడలించి, పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.పరిశ్రమల శాఖ డైరెక్టర్‌ను రాష్ట్ర నోడల్ అధికారిగా నియమించగా, పౌర సరఫరాల శాఖను పి ఎన్ జి మరియు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల మధ్య సమన్వయం కోసం నియమించినట్లు చెప్పారు.వాణిజ్య , పారిశ్రామిక ఎల్ పి జి వినియోగదారులు ముందుగా ఓ ఏం సి ల వద్ద నమోదు చేసుకోవడం, అలాగే సంబంధిత సిటీ గ్యాస్ సంస్థ వద్ద పి ఎన్ జి కోసం దరఖాస్తు చేయడం తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. పి ఎన్ జి కి మారేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటేనే 50% వరకు వాణిజ్య ఎల్ పి జి కేటాయింపుకు అర్హత ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పోలీసు శాఖతో సహా అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో గ్యాస్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేసి, భవిష్యత్తులో ఇంధన కొరత సమస్యలను నివారించడం ఈ చర్యల ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ వంశీకృష్ణ మాట్లాడుతూ, మెగా సిటీ గ్యాస్ ప్రాజెక్టు వలిగొండ నుండి నార్కట్‌పల్లి వరకు విస్తరించి ఉందని తెలిపారు. ప్రతి మూడు కిలోమీటర్లకు ఒక ట్యాంక్ పాయింట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం గ్యాస్ పైప్‌లైన్‌లను ఇంటింటికి అందించే విధంగా వేగంగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నార్కట్‌పల్లి నుండి నల్గొండ వరకు పైప్‌లైన్ ద్వారా 5 గ్రామాలను కలుపుతూ టాప్ అప్ పాయింట్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇంటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరంగా గ్యాస్ అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,ఎ ఎస్పీ రమేష్, పౌరసరపాల శాఖ అధికారి వెంకటేష్ ,జిల్లా పరిశ్రమల మేనేజర్ సతీష్ ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి .పంచాయతీరాజ్ అధికారి శేఖర్ రెడ్డి. మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర సంబంధించిన అధికారులు హాజరయ్యారు

# నిర్మల్ పోలీస్...మీ పోలీస్ గంజాయి విక్రయిస్తున్న నిందితుడు అరెస్ట్ కేజీ గంజాయి స్వాధీనం

గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తప్పవు

నిర్మల్ టౌన్ ఇన్స్పెక్టర్ సమ్మయ్య



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 (లోకల్ గైడ్): నిర్మల్ పట్టణానికి చెందిన ఒక నిందితుడు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో నిషేధిత గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడుతున్నాడు. నిందితుడు పండ్ల వ్యాపారం ముసుగులో గంజాయి అమ్ముతున్నాడు అని పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో మహారాష్ట్ర రాష్ట్రంలోని భోకర్ ప్రాంతానికి వెళ్లి, గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి నిర్మల్‌కు తీసుకొచ్చాడు. అనంతరం నిర్మల్ పట్టణంలో గంజాయి విక్రయిస్తున్నాడనే విశ్వసనీయ సమాచారం అందడంతో, జిల్లా ఎస్పీ ఆదేశానుసారం, నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో నిందితున్ని,నిర్మల్ పట్టణంలోని నారాయణ థియేటర్ ముందు ప్రత్యేక దాడి నిర్వహించి నిందితుడిని పట్టుకున్నారు. ఇతడు పోలీసులు అరెస్ట్ చేయడానికి వచ్చినప్పుడు బ్లేడ్ లతో తనని తాను గాయపరిచుకోవడం, తల గోడకు వేసి కొట్టుకోవడం లాంటివి చేస్తాడు. ఈ సందర్భంగా అతని వద్ద నుండి సుమారు 1 నిషేధిత గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి.సమ్మయ్య కేసు నమోదు చేసి, నిందితుడిని న్యాయస్థానంలో హాజరు పరచగా రిమాండ్‌కు తరలించారు. జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ చేస్తున్న గాంజా గస్తీ కార్యక్రమం లో భాగంగా ఈ నిందితున్ని అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై డయల్ 100 లేదా సమీప పోలీసు స్టేషన్ కి సమాచారం అందించ గలరని టౌన్ ఇన్స్పెక్టర్ సమ్మయ్య తెలిపారు.

# అత్రం వారి వివాహ వేడుకకు హాజరైన ఖానాపూర్ ఎమ్మెల్యే :-





నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 (లోకల్ గైడ్):గాదిగూడ మండలం దాబా బి గ్రామంలో జరిగిన అత్రం వారి వివాహ వేడుకకు హాజరైన నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మరియు అదిలాబాద్ జిల్లా ఆదివాసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడి సోదరుడు పెందుర్ వారి వివాహం రేపు ఉండగా వారి స్వగృహానికి చేరుకొని నూతన వరుడికి ముందుగానే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకులు, సర్పంచ్ లు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత కొరకే పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రజల భద్రత కొరకే పోలీస్ శాఖ నిరంతరం పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహిస్తుందని జైపూర్ సిఐ నవీన్ అన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం రామారావుపేట గ్రామంలో గురువారం కమ్యూనిటీ కాంటాక్ట్,సైబర్ నేరాల అవగాహనతో పాటు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ఆస్తి సంబంధిత నేరాలు,రోడ్డు ప్రమాదాలు,సైబర్ మోసాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ట్రాఫిక్ నియమాలు పాటించడం,ఆన్‌లైన్ లావాదేవీలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించగా సరైన పత్రాలు లేని 66ద్విచక్ర వాహనాలు,3ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు తప్పనిసరిగా ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలని,లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని,పోలీసులకు సహకరించి సమాజంలో శాంతి భద్రతలను కాపాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి వైద్యుల రికార్డు

- 346 కిడ్నీ మార్పిడి చికిత్సలతో రికార్డు సృష్టించిన ఆసుపత్రి వైద్యులు

- కిడ్నీ సమస్యలకు కిడ్నీ మార్పిడి ఒక్కటే మార్గం

- మహబూబ్నగర్ ప్రెస్ క్లబ్ మీడియా సమావేశంలో వెల్లడించిన నెఫ్రాలజిస్ట్ డాక్టర్ జశ్వంత్ చెల్లా




మహబూబ్ నగర్ ఏప్రిల్ 9 (లోకల్ గైడ్ ప్రతినిధి)హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీ యూనిట్ కిడ్నీ చికిత్స విభాగంలో అరుదైన రికార్డును నెలకొల్పింది. ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రాజశేఖర చక్రవర్తి మరియు వారి బృందం ఇప్పటి వరకు 346 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను అత్యంత విజయవంతంగా నిర్వహించి, ఎంతో మంది బాధితులకు పునర్జన్మ ప్రసాదించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్య నిపుణులు కిడ్నీ మార్పిడిలో తాము సాధించిన విప్లవాత్మక పురోగతిని వివరించారు. సాధారణంగా కిడ్నీ మార్పిడికి రక్త గ్రూపులు కలవడం ప్రధానం. అయితే, యశోద హాస్పిటల్స్ బృందం బ్లడ్ గ్రూప్ వేరుగా ఉన్న రోగులకు (ూదీూ-×అషశీఎజూఛఅఎశ్రీవ ుఙఖుఅంజూశ్రీఖుత్) కూడా విజయవంతంగా కిడ్నీ మార్పిడి నిర్వహించి, వారు ప్రస్తుతం ఆరోగ్యకరమైన జీవితాన్ని గడిపేలా చేయడంలో విజయం సాధించింది. వయోభారంతో సంబంధం లేకుండా చికిత్స: శస్త్రచికిత్సల విషయంలో వయస్సు ఒక అడ్డంకి కాదని యశోద వైద్యులు నిరూపించారు. 60 ఏళ్లు పైబడిన వృద్ధులలో కూడా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసి, వారి ఆయుష్షును పెంచడంలో కీలక పాత్ర పోషించారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి ఈ మైలురాయిని చేరుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్. జశ్వంత్ చల్లా మాట్లాడుతూ.. "కిడ్నీ వైఫల్యంతో బాధపడే రోగులకు డయాలసిస్ అనేది కేవలం తాత్కాలిక ఉపశమనం మాత్రమే. కానీ, కిడ్నీ మార్పిడి వల్ల రోగుల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయి. మా బృందం సాధించిన ఈ 346 ట్రాన్స్ ప్లాంటు కేవలం సంఖ్య మాత్రమే కాదు, 346 కుటుంబాల్లో నిండిన వెలుగులు. రక్త గ్రూపులు వేరైనా కడ్నీ మార్పిడి సాధ్యమే అన్న అవగాహన ప్రజల్లో పెరగాలి," అని పేర్కొన్నారు. యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ యూనిట్, అత్యాధునిక మౌలిక సదుపాయాలు మరియు అనుభవజ్ఞులైన వైద్య బృందంతో కిడ్నీ సంబంధిత వ్యాధులకు అంతర్జాతీయ స్థాయి చికిత్సలను అందిస్తూ, దేశంలోనే అత్యుత్తమ ట్రాన్స్ ప్లాంట్ సెంటర్ గా ఎదుగుతోంది.

# పోరాటాల యోధుడు చంద్ర రాజేశ్వరరావు స్ఫూర్తి చిరస్థాయి.

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 9. (లోకల్ గైడ్).పేదల కోసం జీవితాంతం పోరాడిన మహానేత, కమ్యూనిస్టు ఉద్యమ దార్శనికుడు చంద్ర రాజేశ్వరరావు స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంఅన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం మగ్దూం భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ, రాజేశ్వరరావు జీవితం పేదలు, రైతులు, కార్మికుల కోసం సాగిన నిరంతర పోరాటానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపన కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేయడం గొప్ప విషయం అన్నారు. తెలంగాణా సాయుధ పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీలో కీలక నాయకుడిగా ఎదిగి, దేశవ్యాప్తంగా పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు అపారమని కొనియాడారు. కష్టకాలాల్లో కూడా సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీని ముందుకు నడిపించిన నాయకుడిగా ఆయన నిలిచారని అన్నారు. కార్మికులు, రైతుల హక్కుల కోసం ఆయన చేసిన ఉద్యమాలు నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రాజేశ్వరరావు సరళ జీవనశైలి, నిస్వార్థ సేవాభావం ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సత్యం సూచించారు. సమాజ మార్పు కోసం కట్టుబడి పనిచేసిన ఆయన త్యాగాలు ఎన్నటికీ మరవలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బుఎ వీరస్వామి, శాంతి సంఘం జిల్లా కార్యదర్శి జిల్లా యాదయ్య, నాయకులు ఏం నందం,రేపాక లక్ష్మిపతి,తెల్లగమల్ల దశరథ, పుట్టల సుజాత కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారేపల్లి లో సమ్మక్క సారలమ్మ ల గద్దెలను ఏర్పాటు చేసిన గ్రామస్థులు

-దర్శించుకున్న ఇమ్మడి తిరుపతి రావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 09 : కారేపల్లి మండల కేంద్రంలోని సుబ్బయ్య చెరువు వద్ద ఉన్న నర్సరీ లో గ్రామస్థులు నూతనంగా సమ్మక్క సారలమ్మ ల గద్దెలను ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతి రావు వన దేవతలను దర్శించుకొని మాట్లాడుతూ...కోరిన వారికి వరాలు ఇచ్చే సమ్మక్క సారలమ్మ గద్దెలను గ్రామంలో ఏర్పాటు చేయడం గ్రామానికి శుభసూచీకం అని అన్నారు . త్వరలో గద్దె చుట్టూ సిమెంట్ తో గద్దెలను ఏర్పాటు చూపిస్తానని ఇమ్మడి అమ్మవారికి మొక్కుకున్నారు . భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కలు చెల్లించాలని ఈ సందర్భంగా కారేపల్లి మండల ప్రజలను కోరారు . ఈ కార్యక్రమంలో సాయమ్మ , సుజాత, శారద , గురమ్మా , రత్నకుమారి , చెవుల అనిల్ , రాజశేఖర్ , శంకర్ , బద్దె వీరభద్రం , ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 (లోకల్ గైడ్): ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వచ్చే సోమవారం నుంచి, అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమం నిర్వహణపై, సీఎస్ రామకృష్ణారావు, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలెందరో ప్రాణాలు కోల్పోతున్నారని, అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించవలసిన అవసరం ఉందన్నారు. డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ, అధికారులు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి, రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, అధికారులతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 వ తేది నుంచి నిర్వహించే అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. 13వ తేదీన గ్రామీణ స్థాయిలో, గ్రామ సభలు నిర్వహించి, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో తరచు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు ఏమైనా ఉంటే గుర్తించి, ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. వారం రోజులపాటు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగేలా విద్యార్థులచే ర్యాలీలు, మండల స్థాయి కార్యక్రమాలు, వాహన చోదకులకు కంటి పరీక్షలు, తదితర కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. అన్ని కార్యక్రమాలలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను పెద్ద ఎత్తున భాగ్యస్వామ్యం చేయాలని అన్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమంలో పోలీసులు, అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని అన్నారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ జీవరత్నం, డిపిఓ శ్రీనివాస్, డిఇఓ భోజన్న, డిఎంహెచ్వో రాజేందర్, జెడ్పీ సీఈవో శంకర్, డిసిఎస్ఓ రాజేందర్, డిపిఆర్ఓ విష్ణు వర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి:

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 (లోకల్ గైడ్): ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వచ్చే సోమవారం నుంచి, అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను




ఆదేశించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమం నిర్వహణపై, సీఎస్ రామకృష్ణారావు, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలెందరో ప్రాణాలు కోల్పోతున్నారని, అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించవలసిన అవసరం ఉందన్నారు. డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ, అధికారులు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి, రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, అధికారులతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 వ తేది నుంచి నిర్వహించే అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. 13వ తేదీన గ్రామీణ స్థాయిలో, గ్రామ సభలు నిర్వహించి, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో తరచు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు ఏమైనా ఉంటే గుర్తించి, ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. వారం రోజులపాటు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగేలా విద్యార్థులచే ర్యాలీలు, మండల స్థాయి కార్యక్రమాలు, వాహన చోదకులకు కంటి పరీక్షలు, తదితర కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. అన్ని కార్యక్రమాలలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను పెద్ద ఎత్తున భాగ్యస్వామ్యం చేయాలని అన్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమంలో పోలీసులు, అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని అన్నారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ జీవరత్నం, డిపిఓ శ్రీనివాస్, డిఇఓ భోజన్న, డిఎంహెచ్వో రాజేందర్, జెడ్పీ సీఈవో శంకర్, డిసిఎస్ఓ రాజేందర్, డిపిఆర్ఓ విష్ణు వర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతిబా పూలే జయంతోత్సవం కు


అందరూ ఆహ్వానితులే జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

లోకల్ గైడ్/ సంగారెడ్డి :మహాత్మ జ్యోతిబా పూలే 200 వ జయంతి సందర్భంగా ఈనెల 11న,శనివారం ఉదయం 9.00 గంటలకు ఆర్ & బి కార్యాలయం ప్రక్కన గల జ్యోతిబా పూలే విగ్రహానికి పుష్పమాలంకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం నాడు తెలిపారు. అనంతరం, వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని నటరాజ్ థియేటర్ పక్కన, కల్పకుంట రోడ్ లో బహిరంగ సభ నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతి నిధులు, అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు, బడుగు బలహీన వర్గాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

తెలంగాణలో ఉన్న ప్రజలు ఆరోగ్యంగా ఉండడమే ప్రభుత్వ ధ్యేయం.

యోగ ఆయుష్ పై దృష్టి పెట్టాలి



నిర్మల్ జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 9 (లోకల్ గైడ్):తెలంగాణ ప్రభుత్వం తరపున ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో ఆయుష్, నిర్మల్ జిల్లా ఆధ్వర్యం లో నుండి ఏప్రిల్ 11 వ తేదీ వరకు వేడుకలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా 10 ఏప్రిల్ ప్రపంచ హోమియోపతి దినోత్సవం & ఆయుష్ దినోత్సవం 2026 2 డా. బి.ఆర్. అంబేకర్ భవన్, నిర్మల్ లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా నోడల్ అధికారి ఒక ప్రకటన తెలియజేస్తున్నారుఇందులో భాగంగా ఉదయం 6:30 100% యోగా & యోగా అనగాహన శిబిరం' 7:30 మరియు ఉదయం 9:30 గంటల నుండి "ఆయుష్ మోగా క్యాంప్ అందించడం తో పాటు నిర్వహించడం జరుగుతుంది. ఈ క్యాంప్ లో అనుభవజ్ఞులైన వైద్యులచే చికిత్స ను ఉచితంగా మందులు ఇవ్వబడును.కావున న్మిల్ జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలోని మనవి.

# పెండింగ్ ఫైళ్లను అధికారులు వెంటనే పరిష్కరించాలి: రెవెన్యూ అదనపు కలెక్టర్, జె.ఎల్.బి హరి ప్రియ.




మహబూబ్ నగర్ ఏప్రిల్ 9 (లోకల్ గైడ్ ప్రతినిధి జీ.వి.గౌడ్)రెవెన్యూ, భూభారతి, ఇసుక పంపిణీ,ఎలెక్టోరల్ ఓటరు మ్యాపింగ్, తడి భూముల గుర్తింపు, తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండల తహసీల్దార్లు, సర్వేయర్లతో రెవెన్యూ అదనపు కలెక్టర్, జె.ఎల్.బి హరి ప్రియ, గురువారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భూభారతి పెండింగ్ ఫైళ్లను, పెండింగ్ లో ఉన్న భూ సర్వే దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని తహశీల్దార్లకు ఆదేశించారు. 60 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని, తిరస్కరించబడ్డ అభ్యర్థనలకు సంబంధించిన గల కారణాలను స్పష్టంగా నివేదికలో పేర్కొనాలని సూచించారు. సాధబైనామ, ఇతర భూ సంబంధిత లావాదేవీల నివేదికలను సిద్ధం చేసే ముందు తప్పనిసరిగా ఇరు పార్టీల వారికి నోటీసులు జారీచేయాలని, క్షేత్ర స్థాయిలో పరిశీలించి తప్పులు లేకుండా నివేదికలను పంపాలని అన్నారు. రాజాపూర్, నవాబ్‌పేట్, మూసాపేట్, మొహమ్మదాబాద్, మహబూబ్‌నగర్ అర్బన్, జడ్చర్ల, గండీడ్, అడ్డాకల్, బాలానగర్, కౌకుంట్ల, కోయిలకొండ మండల తహసీల్దార్ల పరిధిలో అధిక భూభారతి పెండింగ్ కేసులు ఉన్నాయని వాటిని వేగవంతంగా పరిష్కరించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న భూ సర్వే కేసుల విషయంలో కూడా తహశీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. ఇప్పటికే 120 మంది శిక్షితులైన లైసెన్స్ పొందిన సర్వేయర్లును అన్ని మండలాలకు కేటాయించడం జరిగిందని, తహశీల్దార్లు వారి సేవలను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని, పెండింగ్ భూ సర్వే కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాలానగర్, జడ్చర్ల, చిన్న చింత కుంట, దేవరకద్ర మండలాల్లో భూ సర్వే పెండింగ్ కేసులు ఎక్కువగా ఉన్నందున వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటికే ఇసుక పంపిణీ ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే జరుగుతున్నందున, తహశీల్దార్లు కచ్చితంగా దానిని అమలు చేయాలని, ఎట్టి పరిస్థితులలో ఆఫ్ లైన్ ఇసుక అనుమతులు ఇవ్వవద్దని ఆదేశించారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాను అరికట్టేందుకు తహసీల్దార్లు, మైనింగ్, పోలీసు అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ప్రతి వారం వారు చేసిన తనిఖీలు, స్వాధీనం చేసుకున్న ఇసుక, విధించిన జరిమానాలపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అక్రమ ఇసుక కార్యకలాపాలపై వచ్చే ప్రతికూల మీడియా వార్తలకు వెంటనే స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో సాగుతున్న ఎలక్టోరల్ మ్యాపింగ్ వేగవంతం చేయాలని అన్నారు. అన్ని మండలాలలో ఓటర్ల మ్యాపింగ్ ను 100 శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తహసీల్దార్లు మండల స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకొని బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి శిక్షణ ఇవ్వాలని, వారిని బూత్ స్థాయి అధికారల(దీూా)తో సమన్వయం కల్పించాలని అన్నారు. ప్రతిరోజూ దీూా లతో, దీూా సూపర్వైజర్లతో సమీక్ష నిర్వహించి ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ పెండింగ్ కేసుల గురించి మాట్లాడుతూ, జడ్చర్ల, మిడ్జిల్, హన్వాడ మండలాల్లో 7 ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు పెండింగో ఉన్నాయని వాటిని సంబంధిత తహశీల్దార్లు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. పశ్చిమాసియాలో యుద్ధం మూలంగా ఎల్. పి . జి వంట గ్యాస్ కొరతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం పైప్‌లైన్ ద్వారాాలీ+ గ్యాస్ సరఫరా చేయానున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించిన అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు. ఏప్రిల్ 10 నుండి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను (ఖాజం) ఏర్పాటు చేయనున్నట్టు రెవెన్యూ అదనపు కలెక్టర్ తెలిపారు. తహశీల్దార్లు ప్యాక్స్, మార్కెటింగ్, వ్యవసాయ శాఖలతో సమన్వయం చేసుకొని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో టెంట్లు, తాగునీరు, తూకపు యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, గన్నీ సంచులు వంటి అవసరమైన సౌకర్యాలను ముందుగానే ఏర్పాటు చేయాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు నిర్వహించాలని ఆదేశించారు.

## కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా జిల్లా ఆసుపత్రిలో సేవలు

బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మెన్ కొండి సతీష్




పెద్దపల్లి , ఏప్రిల్ 9:(లోకల్ గైడ్)కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో సేవలు అందిస్తున్నారని పెద్దపల్లి బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మెన్ కొండి సతీష్ అన్నారు. వరల్డ్ హెల్త్ డే సందర్భంగా వైద్యవిభాగంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నాలుగు రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న సందర్భంగా డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్‌ను బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు కొండి సతీష్ మాట్లాడుతూ, పేద రోగులను దృష్టిలో ఉంచుకొని వారికి ఆర్థిక భారం లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నారని జిల్లా ఆసుపత్రి వైద్యబృందాన్ని అభినందించారు. అన్ని విభాగాల్లో మెజర్ శస్త్రచికిత్సలు, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తూ "వైద్యో నారాయణో హరి" అనే నానుడికి నిదర్శనంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ప్రతి రోజు 1000కు పైగా ఓపీ కేసులు, 200కు పైగా ఐపీ కేసులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. సాధారణంగా హైదరాబాద్‌లో జరిగే శస్త్రచికిత్సలను సైతం జిల్లా కేంద్రంలోనే విజయవంతంగా నిర్వహించటం గొప్ప విషయమన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఖర్చులు చేయకుండా, జిల్లా ఆసుపత్రిలోనే అనుభవజ్ఞులైన శిశు వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నందున ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి ఉచిత సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు అరగొండ రాజ్‌కుమార్, మిట్టపల్లి శ్రీను, గుమ్మడి ప్రసాద్, తిరుమలేష్, అరుణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారుల ను ఇబ్బందు లకు గురి చేయకండి

టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,



లోకల్ గైడ్ /సంగారెడ్డి :సంగారెడ్డి పట్టణంలోని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు మున్సిపల్ కమిషనర్ మరియు పోలీసు అధికారులకు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, పట్టణంలోని రోడ్డు పక్కల గల డబ్బాలు, పండ్లబండ్లు,తోపుడు బండ్లు, పాన్ డబ్బాలు,పానీపూరి బండ్లు, ఫాస్ట్ ఫుడ్ డబ్బాలు, పూల బండ్లు పై బ్రతికే పేదల జోలికి వెళ్లొద్దు వారిని ఇబ్బంది పెట్టొద్దు ఒకవేళ వారి యొక్క డబ్బాలు తీయాలని ఉద్దేశం ఉంటే మొదట నా దృష్టికి తీసుకురావాలని అన్నారు.

## కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రూ.40.50 కోట్లతో 100 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌కు శంకుస్థాపన

-అత్యవసర వైద్య సేవలు మెరుగుపర్చే దిశగా కీలక ముందడుగు

నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలి..మంత్రి దామోదర రాజనర్సింహా



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ప్రజలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రూ.40 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న 100 పడకల ఆధునిక క్రిటికల్ కేర్ బ్లాక్ (క్రిటికల్ కేర్ బ్లాక్) భవన నిర్మాణానికి గురువారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖా మంత్రి దామోదర రాజనర్సింహా, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్, మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా, డీఎంహెచ్ఓ లలిత దేవి, రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి తదితరులు హాజరై భూమిపూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నిర్మాణ పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటు లోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ..పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కొండాపూర్ జిల్లా ఆసుపత్రిని ఆధునీకరిస్తున్నామని తెలిపారు. ఈ వంద పడకల క్రిటికల్ కేర్ విభాగం అందుబాటులోకి వస్తే అత్యవసర పరిస్థితులలో రోగులకు మెరుగైన చికిత్స స్థానికంగానే లభిస్తుందని, దీనివల్ల పెద్ద ఆసుపత్రులపై ఒత్తిడి తగ్గుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆసుపత్రి సిబ్బంది, పలువురు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి ని ఆశీర్వదించి న చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్.....



కరీంనగర్, ఎప్రిల్ 09 (లోకల్ గైడ్):-వీణవంక మండల పరిధిలోని బేతిగల్ గ్రామంలో ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం హడక్ కమిటీ డైరెక్టర్ చౌటపల్లి రంజిత్ యాదవ్ కుమార్తె నూతన వస్త్ర అలంకరణ మహోత్సవం (సారీ ఫంక్షన్) వేడుక ఘనంగా నిర్వహించబడింది.ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సంఘం జిల్లా యూనియన్ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ హాజరయ్యారు. వారితో పాటు సంఘం డైరెక్టర్లు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, దానే ఓదెలు కురుమ, కాల్వ సురేష్ యాదవ్, చిగుర్ల శ్రీనివాస్ కురుమ, ఎగిత రవిందర్ కురుమ, ముక్కెర సదానందం యాదవ్, దాడి ఆంజనేయులు యాదవ్, దాడి సదయ్య యాదవ్ తదితరులు పాల్గొని అతిథులు మరియు బంధుమిత్రులు చిన్నారిని ఆశీర్వదించారు.

## ఆర్ముడ్ పోలీస్ అధికారులు, సిబ్బంది నివాస భవనాల నిర్మాణ పనులను పరిశీలించిన సీపీ



రామగుండం పోలీస్ కమీషనరేట్,ఏప్రిల్.(లోకల్ గైడ్)రామగుండం పోలీస్ కమిషనరేట్ సాయుధ బలగాల అధికారుల, సిబ్బంది క్వార్టర్స్ నూతన భవనాల నిర్మాణ పనులు పూర్తై ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న నేపథ్యంలో, సీపీ గారు అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తిచేసి, ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సీపీ వెంట పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు ,ఆర్ ఐ లు శేఖర్, రమేష్ ఉన్నారు.

## నెల 13వ నుంచి నిర్వహించే అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి .. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సి ఎస్




పెద్దపల్లి, ఏప్రిల్- 09:(లోకల్ గైడ్)నెల 13వ నుంచి నిర్వహించే అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి ..రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమం నిర్వహణపై, సీఎస్ రామకృష్ణారావు, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలెందరో ప్రాణాలు కోల్పోతున్నారని, అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించవలసిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు.ఈ నెల 13నుంచి గ్రామీణ స్థాయిలో, గ్రామ సభలు నిర్వహించి, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో తరచు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు ఏమైనా ఉంటే గుర్తించి, ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. వారం రోజులపాటు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగేలా విద్యార్థులచే ర్యాలీలు, మండల స్థాయి కార్యక్రమాలు, వాహన చోదకులకు కంటి పరీక్షలు, తదితర కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. అన్ని కార్యక్రమాలలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను పెద్ద ఎత్తున భాగ్యస్వామ్యం చేయాలని అన్నారు.డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ, అధికారులు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి, రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ ,డిసిపి రాంరెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో నరేందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. ప్రమోద్ కుమార్ ,మున్సిపల్ మిషనర్లు వెంకటేష్, మనోహర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పామ్ ఆయిల్ సాగు అనేది ఒక గొప్ప వరం.



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 (లోకల్ గైడ్):మిగతా పంటలతో పోలిస్తే పెట్టుబడి ఖర్చు తక్కువ ( పైగా 4 సంవత్సరాలు ప్రభుత్వమే ఎకరాకు 4200 ఇస్తోంది ఇన్సెంటివ్ రూపంలో ) కూలీల బాధలేదు , కలుపు సమస్య తక్కువ , కోతుల పందుల దొంగల బెడదలేదు , వడగళ్ల బాధలేదు , వరదలు వచ్చినా పెద్ద నష్టం ఏమీ జరగదు ,పెద్దగా ఎరువులు వేయాల్సిన అవసరం ఉండదు , కీటకాల బెడద తక్కువ , మార్కెట్ లేదు అన్న బాధ అసలుకే లేదు , మిగతా పంటలలాగా రోజుల తరబడి పంటను పట్టుకొని మార్కెట్ లో పడిగాపులు పడాల్సిన అవసరం లేదు ,రైతు గెలలు కోసిన వెంటనే 24 గంటల్లో మార్కెట్ లో డిపార్ట్మెంట్ దగ్గరుండి కొనుగోలు చేయిస్తుంది , 10 రోజుల్లో రైతు ఖాతాలో డబ్బులు జమ అవుతాయి , నెలకు రెండు కోతలు అంటే ప్రతి 15 రోజులకు ఒకసారి రైతు ఖాతాలో జీతం డబ్బులు పడ్డట్టు పడతాయి , ఉద్యోగికి నెలకు ఒకసారి జీతం కానీ పామ్ ఆయిల్ సాగు చేసే రైతులు నెలకు రెండుసార్లు జీతం తీసుకోవచ్చు.ఒకసారి పంట పెడితే 4 వ సంవత్సరం నుండి దిగుబడి ప్రారంభం మొదటి రెండు సంవత్సరాలు దిగుబడి తక్కువగా కనిపించినా 7 వ సంవత్సరం నుండి 30 సంవత్సరాల వరకు నిరంతరంగా ఎకరాకు 7 నుండి 10 టన్నుల దిగుబడి, మొదటి 4 సంవత్సరాలు అంతర పంటగా ఇతర పంటలు సాగు చేసుకోవచ్చు ప్రస్తుత పామ్ ఆయిల్ టన్ను ధర 23000/- పైనే ఉంది , ఇది ప్రపంచ మార్కెట్ దాదాపు ధర పెరగడమే కానీ తగ్గిన సందర్భాలు చాలా తక్కువ , ప్రస్తుత లెక్కల ప్రకారం సాధారణ దిగుబడి తోనే ఖర్చులు పోను ఎకరాకు లక్ష రూపాయల గిట్టుబాటు , ఇలాంటి గిట్టుబాటు ఏ పంటలో ఉందో ఒక్కసారి ఆలోచించండి , రిస్క్ తక్కువ ఆదాయం ఎక్కువ కాబట్టి పామ్ ఆయిల్ తో రైతు జీవిత చక్రమే మారిపోతుంది , ప్రతినెలా రైతు ఖాతాలో డబ్బులు ఉంటేనే రైతులు ఆనందంగా ఉంటారు అలాంటి అవకాశం కేవలం ఒక్క పామ్ ఆయిల్ సాగు చేసే రైతులకే ఉంది .. ఆలోచించండి పామ్ ఆయిల్ సాగు వైపు అడుగులు వేయండి

## రైతులు వరిశ్రాగుపై కాకుండా ఇతర పంటలపై కూడా దృష్టి సారించాలి..

రాష్ట్ర అవసరాల కంటే మూడురెట్లు అధికంగా వరి సాగు

నానాటికీ తగ్గుతున్న పప్పులు, నూనెగింజల ఉత్పత్తి

20% నుంచి 50% వరకు దిగుమతులే దిక్కు

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఎప్పుడు 9 (లోకల్ గైడ్):రాష్ట్రంలో వరి, పత్తి, మొక్కపంటల్లో మాత్రమే అవసరాలకు మించి మిగులు నిల్వలు ఉంటున్నాయని, పప్పుదాన్యాలు, నూనెగింజలు, కూరగాయల సాగులో కొరత తీవ్రంగా ఉందని ఆచార్య జయశంకర్ రాష్ట్ర సాయ విశ్వవిద్యాలయం అధ్యయనంలో వెల్లడైంది. ఉత్ప త్తులు, వినియోగ సమతుల్యత కోసం పెద్ద ఎత్తున పంటల మార్పిడి జరగాల్సిన అవసరం ఉందని, అందుక నుగుణంగా ప్రతి పంట కాలంలో సాగు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూచించింది. తెలంగా ణలో పంటలు సాగు, ఉత్పత్తుల సామర్థ్యం, వినియోగ అవసరాలు, ఎగుమతులు, దిగుమతులపై అగ్రి వర్సిటీ 2 నెలలు అధ్యయనం చేసి ఈ నివేదికను విడుదల చేసింది. వరికి అగ్రపీఠంరాష్ట్ర ఆవిర్భావ సమయం (2013-14)లో పంటల సాగు విస్తీర్ణం 1.57 కోట్ల ఎకరాలుగా ఉండగా. ఇప్పుడది 247 కోట్ల ఎకరాలకు చేరింది. మొత్తం సాగు విస్తీర్ణంలో 75-30% పైగా వరి, పత్తి, మొక్క జొన్న పంటలే సాగువుతున్నాయి.ప్రత్యేకించి 2013-14లో 50 లక్షల ఎకరాలు(12%)గా ఉన్న వరి సాగు... ప్రస్తుతం 1.20 కోట్ల ఎకరాలకు (53%), పత్తి 42 లక్షల ఎకరాల నుంచి 50వరికి అగ్రపీఠంరాష్ట్ర ఆవిర్భావ సమయం (2013-14)లో పంటల సాగు విస్తీర్ణం 157 కోట్ల ఎకరాలుగా ఉండగా, ఇప్పుడది 2.27 కోట్ల ఎకరాలకు చేరింది. మొత్తం సాగు విస్తీర్ణంలో 75-80% పైగా వరి, పత్తి, మొక్క జొన్న పంటలే సాగువుతున్నాయి.ప్రత్యేకించి 2013-14లో 50 లక్షల ఎకరాలు (32%)గా ఉన్న వరి సాగు... ప్రస్తుతం 1.20 కోట్ల ఎకరాలకు (53%), పత్తి 42 లక్షల ఎకరాల నుంచి 50.70లక్షల ఎకరాలకు, మొక్కజొన్న 11 లక్షల ఎకరాల నుంచి 17.72 లక్షల ఎకరాలకు చేరింది.రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 17.17 మిలియన్ టన్నుల దాన్యం ఉత్పత్తి జరుగుతోంది. ఇందులో వినియోగ అవసరాలు 4 మిలియన్ బన్నులు కాగా.. మిగిలిన 13 మిలియన్ టన్నుల మిగులు నిల్వలు ఉంటు న్నాయి. వాటి విక్రయాలు సమస్యగా మారాయి. ఎగుమతులు ఆశించిన స్థాయిలో ఉండడం లేదు.పప్పుదాన్యాలు, నూనెగింజల సాగు విస్తీర్ణం 27.7 లక్షల ఎకరాల(17.6%) నుంచి 15.97 లక్షల ఎక రాలకు(7%), ఉద్యాన పంటల విస్తీర్ణం 12.6 లక్షల ఎకరాల నుంచి 12.5 లక్షల ఎకరాలకు తగ్గింది. 2014లో 3 లక్షల ఎకరాల్లో ఉన్న కూరగాయల సాగు ఇప్పుడు లక్ష ఎకరాలకు పడిపోయింది.'బహుళ పంటల విధానంతోనే మేలుబహుళ పంటల విధానం చేపట్టడం ద్వారా మాత్రమే రాష్ట్రంలో రైతుల సమస్యలకు పరిష్కారం, పంట ఉత్ప త్తుల్లో సమతుల్యత సాధ్యమవుతుంది. ఆ దిశగా మహా రాష్ట్ర, గుజరాత్, హరియాణా, కేరళ అనుసరిస్తున్న విదా నాలను ఇక్కడా అమలు చేయాలి. పంటల మార్పిడిని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించడం ద్వారా రైతులు మంచి ఆదాయం పొందడానికి అవకాశం ఉంటుంది.పప్పుధాన్యాల అవసరాల్లో 50%, నూనె గింజల్లో 20%, కూరగాయల్లో 30% ఉత్పత్తి సాధిస్తుండగా... మిగిలింది ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుం టున్నాం. ప్రధానంగా టమాట, బెండ, బీర, కాకర, చిక్కుడు, దొండ, సొర, పచ్చిమిర్చి, ఉల్లి, బంగాళా దుంప, బీన్స్, క్యాప్సికం, కాలిఫ్లవర్, క్యాబేజీలను అధి కంగా దిగుమతి చేసుకుంటున్నాం. పాలు, వాటి అను బంధ ఉత్పత్తులు, అరటి, దానిమ్మ, ద్రాక్ష వంటి వాటికీ దిగుమతులే దిక్కవుతున్నాయి.రాష్ట్రం.. గుడ్ల ఉత్పత్తిలో దేశంలో మూడో స్థానం, మాంసం ఉత్పత్తిలో అయిదో స్థానంలో ఉంది. జాతీయ పోషకాహార సంస్థ సిఫారసుల కంటే గుడ్లు, మాంసం లభ్యత నాలుగైదు రెట్లు అధికంగా ఉంది.

## నేడు ఉచిత ఆయుష్ మెడికల్ క్యాంప్. మెడికల్ ఆఫీసర్ డా సందీప్ కుమార్.



లోకల్ గైడ్/ బంట్వారం:వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో నేడు ఉదయం 9 గంటల నుంచి ఉచిత ఆయుష్ మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలకు ప్రత్యామ్నాయ వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ క్యాంప్‌లో యునాని, హోమియోపతి, ఆయుర్వేద విధానాల ద్వారా వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సలను ఉచితంగా అందించనున్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ప్రత్యేకంగా వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఉచిత వైద్య సేవలు పొందాలని మెడికల్ ఆఫీసర్ డా. సందీప్ కుమార్, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సోషల్ మీడియాలో అసభ్య వ్యాఖ్యలు చేసిన నిందితుడు అరెస్ట్

- ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాతో దూషణాత్మక కామెంట్..సైబర్ క్రైమ్ పోలీసుల చర్య

-బాధ్యతాయుతంగా సోషల్ మీడియా వినియోగంపై పోలీసుల హెచ్చరిక-సైబర్ క్రైమ్ డిసిపి



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సోషల్ మీడియాలో అసభ్యకర వ్యాఖ్యలు పోస్ట్ చేసిన కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి, విశాఖపట్నం నివాసి ఇదదాసు అప్పారావు ఖాళీ సమయంలో ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చూస్తుండేవాడు. ఇటీవల నటి రేణు దేశాయ్ వీడియోను చూసి, తాను సృష్టించిన ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అసభ్యకర, దూషణాత్మక వ్యాఖ్యను పోస్ట్ చేశాడు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన సైబర్ క్రైమ్ పోలీసులు నిందితుడిని గుర్తించి విశాఖపట్నంలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం గచ్చిబౌలి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో అతను ఆ వ్యాఖ్య పోస్ట్ చేసిన మొబైల్ ఫోన్‌ను సమర్పించాడు. సోషల్ మీడియా వేదికలలో బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి. అసభ్యకర, దూషణాత్మక లేదా పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేయరాదు. ఇలాంటి పోస్టులు చట్టపరమైన చర్యలకు దారితీస్తాయి. ఏవైనా సైబర్ నేరాలు గమనించినప్పుడు సమీప సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు లేదా 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలి. మరిన్ని వివరాల కోసం సైబరాబాద్ పోలీసుల అధికారిక సమాచార ఛానెల్స్‌ను అనుసరించగలరు.

## ఇసుక కొనుగోలు యాప్ను ప్రారంభించిన నిర్మల్ జిల్లా కలెక్టర్.

ప్రభుత్వం ఇసుక రేట్ల పట్టికను ప్రారంభం.




నిర్మల్ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 9 (లోకల్ గైడ్):జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం కలెక్టరేట్‌లో 'మన ఇసుక వాహనం' రేట్ చార్ట్‌ను ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా ఇసుక విక్రయాల్లో పారదర్శకత పెరిగి, ప్రజలకు నిర్మాణ అవసరాల కోసం ఇసుక సులభంగా అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏడి మైన్స్ హరి ప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్ (సురక్షితంగా చేరుకోండి) వారోత్సవాన్ని విజయవంతం చేయాలి.

జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 9. (లోకల్ గైడ్). ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా వచ్చే సోమవారం (13 వ తేదీ) నుండి వారం రోజులపాటు అరైవ్ అలైవ్ వారోత్సవాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ తెలిపారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గురువారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో ఇదే అంశంపై సమీక్షిస్తూ, ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 వ తేది నుండి నిర్వహించే అరైవ్ అలైవ్ వారోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. 13 న గ్రామ సభలు నిర్వహించి రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని , తరచు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని ,వారం రోజులపాటు, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కలిగేలా విద్యార్థులచే ర్యాలీలు నిర్వహించాలని, అలాగే మండల స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలనిచెప్పారు. వాహన చోదకులకు కంటి పరీక్షలు నిర్వహించాలని ,అన్ని కార్యక్రమాలలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని చెప్పారు.అన్ని గ్రామాలలో రహదారి భద్రత కమిటీలు వేయడం జరిగిందని, అలాగే మున్సిపాలిటీలు ,నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో సైతం కమిటీలు వేయయడం జరిగిందని,జిల్లాలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ డ్రైవర్లతో పాటు, ప్రజలకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పిస్తామన్నారు. జిల్లాలో 2024 సంవత్సరంలో 58 బ్లాక్ స్పాట్ లను గుర్తించగా ప్రస్తుతం అవి 30 కి తగ్గాయని , స్కూల్ పిల్లలకు ప్రార్థన సమయంలో రోడ్డు సేఫ్టీ పై అవగాహన కల్పించామని చెప్పారు.అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలెందరో ప్రాణాలు కోల్పోతున్నారని, అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించవలసిన అవసరం ఉందన్నారు.డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ, అధికారులు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి, రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి , రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి , ఇతర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మరమత్తు పనులను పూర్తి చేయాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 .(లోకల్ గైడ్) వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మరమ్మతు పనులను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు.గురువారం ఆయన తన ఛాంబర్లో పాఠశాలల్లో సివిల్ పనులు, మరమ్మతులు పై సమీక్షించారు.జిల్లాలోని అన్ని పాఠశాలల్లో సివిల్ పనులతో పాటు, డ్రైనేజీ, కిచెన్, మూత్రశాలలు, బాత్రూమ్‌ల మరమ్మతులు, తాగునీటి సదుపాయం, కాంపౌండ్ వాల్ నిర్మాణం, సీసీ రోడ్లు, ఆర్ఓ ప్లాంట్లు, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, కంప్యూటర్ల వంటి అన్ని అవసరాలను గుర్తించి పనులు చేపట్టాలని చెప్పారు.ఈ పనులను వివిధ కంపెనీల సహకారంతో సీఎస్ఆర్ నిధుల ద్వారా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, అంశాల వారీగా ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని చెప్పారు. చిన్నపాటి మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని, పెద్ద పనులకు సంబంధించి అంచనాలు సిద్ధం చేసి సంబంధిత శాఖల ద్వారా అమలు చేయాలని ఆదేశించారు.మైనారిటీ హాస్టళ్లు, పీఆర్ విభాగానికి చెందిన భవనాలు, పాఠశాలల్లో డోర్లు, ఫ్లోరింగ్, , డ్యూయల్ డెస్క్ బెంచీలు వంటి సదుపాయాలను మరమ్మతు చేయాలని తెలిపారు.అదేవిధంగా మెడికల్ కాలేజీ, జనరల్ హాస్పిటల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేయని ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లకు వెంటనే మరమ్మతు చేయాలని, అవసరమైన చోట సోలార్ హీటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, హాస్టళ్లు, ఆరోగ్య సంస్థల్లో ఉన్న మరమ్మతు పనులను రెండు నెలల్లోపు పూర్తి చేసి, వచ్చే అకాడమిక్ సంవత్సరం నాటికి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి,డీఈఓ బిక్షపతి , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి విజయిన్దర్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, పరిశ్రమల మేనేజర్ సతీష్ , శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బేటి బచావోబేటి పడావో కింద కుట్టు యంత్రాల పంపిణీ, శిక్షణ ప్రారంభం

టి జి ఐ ఐ సి నిర్మల జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రవీణ్





లోకల్ గైడ్ /సంగారెడ్డి :సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మహిళల ఆర్థిక స్వావలంబనకు మరొక ముందడుగు పడింది. బేటి బచావోబేటి పడావో పథకం కింద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, కుట్టు యంత్రాల పంపిణీతో పాటు బ్యూటీషియన్ శిక్షణ తరగతులను గురువారం ప్రారంభించారు మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావోబేటి పడావో పథకం కింద గురువారం సంగారెడ్డి స్థానిక బాలసదనంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.50 మంది లబ్ధిదారులకు కుట్టు యంత్రాలను పంపిణీ చేయగా, మరో 25 మంది లబ్ధిదారులకు బ్యూటీషియన్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ప్రత్యేకంగా ఆర్థికంగా వెనుకబడిన మహిళలు, ఒంటరి మహిళలు, వితంతువులు, చదువు మధ్యలో మానేసిన వారు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని టీజీఐసీసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టీజీఐసీసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, బేటి బచావోబేటి పడావో పథకం ద్వారా కుట్టు యంత్రాల పంపిణీ, బ్యూటీషియన్ శిక్షణలతో మహిళల జీవనోపాధి మెరుగుపడుతుందని తెలిపారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని మహిళలకు సూచించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్ మాట్లాడుతూ మహిళలు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు.జిల్లా సంక్షేమ అధికారిణి లలితా కుమారి మహిళా శిశు సంక్షేమ శాఖ అమలు చేస్తున్న పథకాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, సీడీపీఓ చంద్రకళ,డిసిపిఓ రత్నం, చిల్డ్రన్ సూపరింటెండెంట్ విజయ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల నూతన పెన్షన్లపై ఏ ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

## అర్హులైన ప్రతి దివ్యాంగులకు, వృద్ధులకు పెన్షన్ అందించేలా చూడాలి

పెండింగ్‌లో ఉన్న పింఛన్లు విడుదల చేయాలి



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్‌నగర్ నియోజకవర్గంలో అర్హులైన దివ్యాంగులు, వృద్ధులకు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి, ముష్టిపల్లి వార్డ్ సభ్యుడు విశ్వక్ రాజు నాయక్ కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఆయన కార్యాలయంలో విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నియోజకవర్గంలో అనేక మంది అర్హులైన దివ్యాంగులు, వృద్ధులు నెలలుగా నూతన పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పెండింగ్‌లో ఉన్న పెన్షన్లను తక్షణమే మంజూరు చేసి, బాధితులకు న్యాయం చేయాలని కోరారు.ప్రజా ప్రభుత్వ హామీల ప్రకారం శాసనసభ సమావేశాల్లో ప్రకటించినట్టుగా అర్హులైన ప్రతి దివ్యాంగుడు, వృద్ధుడికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులందరికీ పింఛన్లు అందేలా తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంఘం నేతలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామారెడ్డి లోని ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎక్సైజ్ శాఖ శ్రీసంయుక్త ఆధ్వర్యంలో గురువారం మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు

లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9ఈ కార్యక్రమానికి జిల్లా మానసిక ఆరోగ్యాధికారి డాక్టర్ రమణ, ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ, టాస్క్ ఫోర్స్ సిఐ సుందల్ సింగ్, కళాశాల జజూా డా.జైపాల్ రెడ్డి, ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఎస్సై శరత్ పాల్గొని ప్రసంగించారు.ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా మానసిక ఆరోగ్యాధికారి డా.రమణ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కేవలం చదువుతోనే కాకుండా వారి నడవడిక ద్వారా కూడా ఆధారపడి ఉంటుందని అన్నారు. ప్రపంచంలో 2వ స్థానంలో మరణిస్తున్న వారిలో 16 నుంచి 40 సంవత్సరాల వయస్సున్న యువత కేవలం డిప్రెషన్ తోనేనని ఆయన స్పష్టం చేశారు. యువత చెడు వ్యసనాలకు లోనై నిరాశ నిస్పృహలతో కొంతమంది క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకుంటే, మరికొంతమంది కృంగిపోయి మరణిస్తున్నట్లు తెలిపారు. యువత మొదట్లో కాలక్షేపానికి మత్తు పదార్థాలను తీసుకొని క్రమక్రమంగా వాటికి బానిసవుతున్నారని, మెదడులోని కొన్ని రసాయనాలు వాటికి ఉత్తేజం అవడంతో మరల తీసుకోవాలనే దుర్బుద్ధితో అలవాటు పడుతున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా కళాశాల స్థాయిలో చదువుకునే విద్యార్థులు మత్తు పదార్థాల పట్ల అవగాహన కలిగి ఉండి డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని వివరించారు. విశిష్ట అతిథిగా హాజరైన ఎక్సైజ్ ఎస్సై సంపత్ కృష్ణ మాట్లాడుతూ.. కేవలం పట్టణాలకే పరిమితమైన డ్రగ్స్ గ్రామస్థాయికి చేరుకోవడంతో యువత పెడదారిలో వెళ్తుందని, నూతన చట్టాల ప్రకారం డ్రగ్స్ అమ్మినా, కొన్నా శిక్షర్హులేనని వివరించారు. ఎవరైనా తప్పుచేసి దొరికితే చట్టం ప్రకారం జైలు శిక్ష అనుభావించాల్సి వస్తుందని చట్టంలోని సెక్షన్లను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులుసమాజంలో ప్రతి ఒక్కరికి మానసిక సమస్యల పట్ల చట్టాల పట్ల అవగాహన కల్పించి డ్రగ్స్ రహిత కామారెడ్డి జిల్లాకి పూనుకోవాలని పేర్కొన్నారుఎక్సైజ్ ఎస్సై విక్రం మాట్లాడుతూ.. దేశానికి వెన్నుముకగా నిలుస్తున్నా యువత ప్రపంచంలోనే భారత్ లోనే ఎక్కువగా ఉందని, అందుకే శత్రు దేశాలు భారత్ లోని యువతపై మత్తు పదార్థాల పట్ల వ్యసనాలకు గురి చేసే విధంగా కార్యకలాపాలు కొనసాగిస్తుందని వివరించారు. భారత ఆర్మీలో ఎక్కువ శాతం పంజాబ్ రాష్ట్రం వారే ఉన్నారని పంజాబ్లో ఉన్న యువతను టార్గెట్ చేస్తూ శత్రు దేశాలు డక్కు బానిసలు చేశాయని ఇటీవల ఓ సంస్థ చేసిన సర్వేలో 60 శాతం మంది యువత మత్తు పదార్థాలకు బానిసైనట్లు వెల్లడించినట్లు ఆయన వివరించారు. సాధ్యమైనంత మేరకు డ్రగ్స్ లేని సమాజం కోసం విద్యార్థులు కృషి చేయాలని గ్రామ గ్రామాన డ్రగ్స్ రహిత కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆర్కే కళాశాలల సీఈవో డా.జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజ హితం కోసం తమ కళాశాల విద్యార్థులు ఎప్పుడు ముందంజలో ఉంటారని, ఇటీవల సైతం కామారెడ్డి నుంచి రామారెడ్డి వరకు పాదయాత్ర చేస్తూ డ్రగ్స్ సైబర్ నేరాలు తదితర వాటిపై ప్రజలను జాగ్రత్తపరిచినట్లు తెలిపారు. స్వామి వివేకానంద చెప్పినట్లుగా ఉక్కు నరాలు కలిగిన యువత సన్మార్గంలోనే వెళ్లాలనే దృఢ సంకల్పాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులు తమ భవిష్యత్తు నిర్మాణం చేసుకోవాలని, అంతేకాకుండా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి సందేహాలు నివృత్తి చేసుకోవాలన్న మానసిక సమస్యల పట్ల అవగాహన కౌన్సిలింగ్ పొందాలన్న 14416, డ్రగ్స్ సమాచారం తెలియజేయడం కోసం 14446 కి సమాచారం అందించాలని జిల్లా సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డా.రాహుల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ సీఐ సుందల్ సింగ్, ఎస్సై శరత్, ఆర్కే విద్యాసంస్థల హ్యూమానిటీస్ డీన్ నవీన్, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యాక్టివిటీస్, విద్య, స్పోర్ట్స్ కేరాఫ్ మాస్టర్ మైండ్ పాఠశాల

## అట్టహాసంగా యానివర్సరీ వేడుకలుడ ప్రతిభకు మహోత్సవంగా మారిన వేదిక

ఆటపాటలలో ఆత్మవిశ్వాసండ ప్రదర్శనల్లో ప్రతిభ

21 స్కిల్స్ అవసరమైన నైపుణ్యాలు

విలువలతో కూడిన విద్య...సమస్యలను అధిగమించే ధైర్యం పాఠశాల ప్రత్యేకత

ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల చైర్మన్ డాక్టర్ రాజు సంగని



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్‌నగర్ పట్టణంలోని మాస్టర్ మైండ్ పాఠశాల మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది.పాఠశాల చైర్మన్ రాజు సంగని అధ్యక్షతన నిర్వహించిన సెకండ్ యానివర్సరీ వేడుకలు ఘనంగా అద్భుతంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ శ్రీ డా. రాజు సంగాని , షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అంగనూరు బస్వం , కౌన్సిలర్ రాజు నాయక్,డైరెక్టర్లు శ్రీ డా. అచ్చి నాగరాజు,జనాబ్ గులామ్ అహ్మద్ క్వాద్రి,జనాబ్ ఎం.డి ఖాజా సిద్దిక్,వైస్ ప్రిన్సిపల్ ప్రజ్వాల హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...ఈ వేడుకలు కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా విద్యార్థుల ప్రతిభ, కృషి, సృజనాత్మకతకు ఒక మహోత్సవంగా నిలిచాయి.ప్రతిభకు ప్రతిష్ఠాత్మక వేదికగత 365 రోజులుగా విద్యార్థులు నేర్చుకున్న ప్రతీ నైపుణ్యాన్ని ఒకే వేదికపై ఆవిష్కరించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.చిన్నారుల నుంచి పెద్ద విద్యార్థుల వరకు ప్రతి ఒక్కరూ తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.యాక్టివిటీస్, స్పోర్ట్స్, డ్యాన్స్, డ్రామా, సాంస్కృతిక ప్రదర్శనలు అన్ని కలిసిపోతూ ఒక అందమైన విద్యోత్సవాన్ని సృష్టించాయి.ఆటపాటలలో ఆత్మవిశ్వాసండ ప్రదర్శనల్లో ప్రతిభవిద్యార్థుల వినూత్న ప్రదర్శనలు అక్కడికి వచ్చిన తల్లిదండ్రులు, అతిథులను మంత్రముగ్ధుల్ని చేశాయి.సాంప్రదాయ నృత్యాలు, ఆధునిక డ్యాన్స్‌లు, నాటికలు ప్రతి ప్రదర్శనలోనూ పిల్లల ఆత్మవిశ్వాసం,శిక్షణ స్పష్టంగా కనిపించింది.చిన్నారుల స్టేజ్ ప్రెజెన్స్, సమన్వయం అందరినీ ఆశ్చర్యపరిచింది.గురువులే విద్యార్థులకు గుణశిల్పులుఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ..మా పిల్లల్లో వచ్చిన మార్పు చూసి ఆశ్చర్యంగా ఉంది. ఇది గురువుల కృషి ఫలితం అని ప్రశంసించారు.విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడంలో వారికి సరైన దారిని చూపడంలో గురువుల పాత్ర కీలకమని వారు అభిప్రాయపడ్డారు.21 స్కిల్స్ అవసరమైన నైపుణ్యాలుపాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ...ప్రస్తుత కాలానికి అవసరమైన 21 స్కిల్స్‌ను విద్యార్థుల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని తెలిపారు.కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, కమ్యూనికేషన్, క్రియేటివిటీ, లీడర్‌షిప్, సమస్య పరిష్కారం వంటి నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వెల్లడించారు. విలువలతో కూడిన విద్యడసంస్కృతి పరిరక్షణవిద్యతో పాటు విలువలు, సంస్కృతి,సంప్రదాయాలను పరిరక్షించడం కూడా పాఠశాల ముఖ్య లక్ష్యంగా పెట్టుకుంది.పిల్లలు మంచి విద్యార్థులుగా మాత్రమే కాకుండా, మంచి మనుషులుగా ఎదగాలని పాఠశాల కృషి చేస్తోంది.సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా నిలవాలనే లక్ష్యంతో వారికి మార్గనిర్దేశం చేస్తోంది.సమస్యలను అధిగమించే ధైర్యంఏ కోణంలో సమస్యలు వచ్చినా వాటిని ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని విద్యార్థుల్లో పెంపొందించడం మాస్టర్ మైండ్ పాఠశాల ప్రత్యేకతగా నిలుస్తోంది. చదువు మాత్రమే కాకుండా జీవన నైపుణ్యాలను కూడా బోధిస్తూ, పిల్లలను భవిష్యత్తుకు సిద్ధం చేస్తోంది.ప్రతిభకు గౌరవం...చిరు సత్కారంఈ కార్యక్రమం ముగింపులో విద్య, క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసి ఘనంగా సత్కరించారు. విద్యార్థుల విజయాలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత వేగంగా ముందుకు వెళ్లవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ డైరెక్టర్ ఎండీ. కాజా సిద్దక్, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు,స్థానిక ప్రముఖ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీమల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు ఆహ్వానం



లోకల్ గైడ్ /సంగారెడ్డి:సంగారెడ్డి జిల్లాలోని గొల్లగూడెంలో ఈనెల 10వ తేదీ నుంచి ఘనంగా ప్రారంభం కానున్న శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం మరియు ఎల్లమ్మ బోనాల ఉత్సవాల సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ని గొల్లగూడెం కుర్మ సంఘం ప్రతినిధులు, గ్రామ పెద్దలు కలిసి మర్యాద పూర్వకంగా ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఉత్సవాల విశేషాలను ఎమ్మెల్యే కి వివరించగా, స్పందించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఉత్సవాలకు తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు.గ్రామ దేవతల ఉత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమాల్లో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుర్మ సంఘం నాయకులు లాడే బాలు 9వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి, లాడే మల్లేశం (కౌన్సిలర్), పెదగొల్ల మల్లేశం, శంకర్, లాడే శేఖర్, లాడే రమేష్, లాడే శ్రీశైలం, లాడే కుమార్, కర్కం మల్లేశం, లాడే వెంకట్, ఇరిగిపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ పోలీస్... మీ పోలీస్ "అరైవ్ అలైవ్" కార్యక్రమం పై జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ రివ్యూ



నిర్మల్ జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 9 (లోకల్ గైడ్): ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13వ తేదీ నుంచి ప్రారంభమయ్యే "అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్, జిల్లా అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ నెల వచ్చే వారం 13వ తేదీ నుండి ప్రారంభం అయ్యే అరైవ్ అలైవ్ కార్యక్రమం లో భాగంగా గ్రామ స్థాయిలో గ్రామ సభలు నిర్వహించి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి.గ్రామాల్లో ప్రమాదాలకు గురయ్యే ప్రదేశాలను గుర్తించి భద్రతా చర్యలు చేపట్టాలని,వారం రోజులపాటు ట్రాఫిక్ నియమాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి,విద్యార్థులతో అవగాహన ర్యాలీలు, మండల స్థాయి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.ప్రజలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ మాట్లాడుతూ... "అరైవ్ అలైవ్" వీక్ కార్యక్రమాన్ని పోలీసులు మరియు ఇతర శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందిస్తే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.

## శివకుమార్‌కు బీఆర్ఎస్ సహాయం

## అంజయ్య యాదవ్ చొరవతో లక్ష రూపాయల ఎల్ ఓ సి



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్ నగర్ పట్టణం 20వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త రాజమోని శివకుమార్ నిమ్స్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స కోసం అవసరమైన సహాయం విషయాన్ని కౌన్సిలర్ పిన్నమోని గోపాల్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా, ఎమ్మెల్సీ వాణి దేవి సహకారంతో రూ. ఒక లక్ష ఎల్ఓసి మంజూరు చేయించారు. ఈ రోజు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చేగూరి వేణుగోపాల్ లబ్ధిదారుడికి ఎల్ ఓ సి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చీపిరి రవి యాదవ్, కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, ఎస్పీ శివ తదితరులు పాల్గొన్నారు.

## జక్కుల కొమరయ్య కు సంతాపం తెలిపిన కారేపల్లి మండల యాదవ సంఘం నాయకులు

-జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ దేవస్థాన చైర్మన్ అడ్డగోడ ఐలయ్య



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 09 : కారేపల్లి మండలం గేట్ కారేపల్లి గ్రామ నివాసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జక్కుల కొమరయ్య ఇటీవల వయస్సు రీత్యా మరణించడం జరిగింది. గురువారం నాడు కొమరయ్య దశ దిన కార్యం కు హాజరై సంతాపం తెలిపిన కారేపల్లి మండల యాదవ సంఘం నాయకులు.ఈ కార్యక్రమం లో కారేపల్లి , జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ దేవస్థాన చైర్మన్ అడ్డగోడ ఐలయ్య మాట్లాడుతూ కొమరయ్య తన జీవిత కాలంలో కాంగ్రెస్ పార్టీకి ఎంతో కష్టపడి పనిచేసినాడు, గ్రామ ప్రజల గుండెల్లో మంచి పేరు సంపాదించుకున్నాడు అనీ కొనియాడినాడు. ఈ కార్యక్రమం లో గేట్ కారేపల్లి సర్పంచ్ పూసం ఎల్లాయ్య , రేగులగూడెం సర్పంచ్ వీసాం మోతీ వీరస్వామి, దుబ్బతండా సర్పంచ్ మత్రు నాయక్, ఉపసర్పంచ్ లు నన్నే బోయిన ఉపేందర్, ఆవుల సత్యనారాయణ, కందుల శ్రీనివాస్ రావు, దేగల ధనలక్ష్మి, ఉపేందర్,రెడ్డబోయిన జగ్గయ్య, గుంపిడి నాగేశ్వరావు, బొల్లి అప్పారావు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించడం ద్వారా మాత్రమే ప్రభుత్వ బడులలో నమోదు పెరుగుతుంది

-జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 09 : కారేపల్లి మండలంలో గురువారం నాడు అకాడమిక్ సందర్శనలో భాగంగా తొడితల గూడెం ప్రాథమికోన్నత పాఠశాల , ప్రాథమిక పాఠశాల పంతులు నాయక తండా లో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి ఆఖస్మికంగా సందర్శించారు .పాఠశాలలో జరుగుతున్న ఫౌండేషనల్ లిటరసీ , న్యూమరసి , బోధన అభ్యసన ప్రక్రియలను ముందుగా పరిశీలించిన తర్వాత విద్యార్థులతో ఉపాధ్యాయులతో ఇంటరాక్ట్ అయ్యారు.ప్రాథమిక పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా అమలు పరచబడుతున్న " ఎవ్రీ చైల్డ్ రీడ్స్ " అనే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మానిటరింగ్ అధికారి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో " ఫైవ్ ప్లస్ వన్ సిస్టం " అమలులో ఉందని , తరగతి బోధన అభ్యసన ప్రక్రియలో పాఠ్యపుస్తకాలను , వర్కు బుక్కులను కోఆర్డినేట్ చేసుకుంటూ తమ తమబోధన అభ్యసన ప్రక్రియలను నిర్వహించాలని తద్వారా మాత్రమే పిల్లలకు అభ్యాసం పెరుగుతుందని ఉపాధ్యాయులకు వివరించినారు. అదేవిధంగా తరగతి గదులలో జరిగే నాణ్యమైన బోధన ద్వారా మాత్రమే విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల వైపు మరింతగా ఆకర్షితమవుతారని తద్వారా బడులలో నమోదు పెరుగుతుందని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ పర్యటనలో మానిటరింగ్ అధికారి వెంట ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు , సిఆర్పి కిషోర్ బాబు పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం ప్రారంభం ఎమ్మెల్యే రామారావు పటేల్...



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 (లోకల్ గైడ్):పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్-2026 కార్యక్రమంలో భాగంగా నేడు నిర్మల్ జిల్లాలోని ముధోల్ నియోజకవర్గంలోని 4 మండలాల ప్రశిక్షణ తరగతుల్లో ముధోల్ ఎమ్మెల్యే రామరావు పటేల్ గారు,బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ గారు పాల్గొని,ప్రసంగించడం జరిగింది.సంస్థ పట్ల నిబద్ధత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ప్రజలతో సాన్నిహిత్యం వంటి అంశాలపై సమగ్ర మార్గనిర్దేశం అందిస్తూ బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడమే ప్రధాన ఉద్దేశ్యం.భవిష్యత్ రాజకీయ, సామాజిక సవాళ్లను ఎదుర్కొనేలా కార్యకర్తలను తీర్చిదిద్దుతూ సమర్థవంతమైన నాయకత్వాన్ని రూపొందించేందుకు ఈ కార్యక్రమం ఒక బలమైన వేదికగా నిలుస్తుంది.పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారి ఆలోచనలు, అంత్యోదయ సూత్రం, సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరేలా పార్టీ కార్యకర్తలు కట్టుబడి పని చేయాల్సిన అవసరాన్ని వివరించడం జరిగింది. ఈ ప్రశిక్షణ కార్యక్రమానికి వక్తలుగా బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, రవి పాండే ,నగర్ నారాయణ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి యాతాళం చిన్నారెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు గాలి రవి , నల్లా రమేష్ , తాడేవార్ సాయి నాథ్ , పట్టణ అధ్యక్షులు రావుల రాము తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ పోలీస్‌డ మీ పోలీస్ మత విద్వేషాలకు బ్రేక్‌డ ఫేక్ ఫేస్‌బుక్ అకౌంట్లు డిలీట్

సోషల్ మీడియా దుర్వినియోగంపై కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ హెచ్చరిక



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 (లోకల్ గైడ్): గత కొంతకాలంగా భైంసా పట్టణంలో కొంతమంది దుండగులు తప్పుడు ఫేస్‌బుక్ అకౌంట్లను సృష్టించి, మార్ఫ్ చేసిన వీడియోలు, మత విద్వేషాలకు దారితీసే పోస్టులు, రెండు వర్గాల మధ్య ఉద్రిక్తతలు రెచ్చగొట్టే విధంగా ప్రచారం చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది.ఈ ఘటనలను అత్యంత సీరియస్ గా తీసుకున్న జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అందులో భాగంగా సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి, వేగవంతమైన దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, ఈ దర్యాప్తులో భాగంగా రెండు తప్పుడు ఫేస్‌బుక్ అకౌంట్లను గుర్తించి, ఆ రెండు ఫేస్ బుక్ అకౌంట్ లను తొలగించడం జరిగింది.త్వరలోనే ఆ అకౌంట్లను నిర్వహిస్తున్న వ్యక్తులను గుర్తించి, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ హెచ్చరించారు. ప్రజలు ఎవరైనా సోషల్ మీడియాలో అనుమానాస్పద, మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులను గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తప్పుడు ప్రచారాలను నమ్మకూడదని, శాంతి భద్రతలను కాపాడేందుకు సహకరించాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

## మంచి అలవాట్లతో ఆరోగ్యాన్ని రక్షించుకొండి - డిఫెన్సె కౌన్సెల్ లక్ష్మిపతి గౌడ్




నారాయణపేట ఏప్రిల్ 9:(లోకల్ గైడ్): రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలకు అనుగుణంగా గురువారం నాడు జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ నారాయణపేట వారి ఆధ్వర్యంలోఉట్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సును చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే . లక్ష్మీపతి గౌడ్ ఏర్పాటు చేసారు .ఈ కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సెల్ లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ప్రతి ఏడాది ఏప్రిల్ 7న 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' జరుపుకొంటూన్నామని , ప్రజలు మెరుగైన ఆరోగ్యంతో జీవించాలనేది ఈ రోజు ముఖ్య ఉద్దేశం. అయితే, నిత్యం పనుల్లో బిజీగా గడిపేస్తున్న ప్రజలు తమ ఆరోగ్యాన్ని విస్మరిస్తు న్నారని , ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని మరియు మారుతున్న జీవనశైలి, మానసిక ఒత్తిడి, బిజీ బిజీగా ఉన్న జీవన విధానములో చాలా మంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించలేకపోతున్నరని, దీంతో అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు . ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం, వేళకు భోజనం: విటమిన్లు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండే కూరగాయలు తీసుకోవా లని , దీనివల్ల దీర్ఘకాలిక వ్యాధులు దరి చేరవని, పండ్లు ఎక్కువగా తినడం వల్ల మీ శరీరం చక్కగా, సరిసమానంగా ఉంటుందని , తీపి, ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారం జోలికి వెళ్లకూ డదని, అలాగే, సోడా ఎక్కువగా ఉండే పానీయా లు తాగొద్దని, వ్యాయామం చేసేందుకు సమయం లేనట్లయితే మీ ఇల్లు లేదా ఆఫీసుల్లో లిఫ్ట్‌కు బదులు మెట్లు ఉపయోగించాలని, రాత్రివేళ్లలో సరైన నిద్ర అవసరమని, మానసిక ఒత్తిడిలకు గురి కావొద్దని , యోగా, ధ్యానం వంటివి చేయడం వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచునని తెలిపారు.ఈకార్యక్రమంలో డాక్టర్లు సంతోషి , భవాని, ఏ ఎస్సై సంజీవయ్య పోలీస్ సిబ్బంది , అంగన్వాడి టీచర్లు , ఆశావర్కర్లు , గ్రామా ప్రజలు, పారా లీగల్ వాలంటీర్లు హాజమ్మ , నారాయణ , పాల్గొన్నారు .

## ఉన్నత విద్య నేటి తరాలకు అందించవలసిన అవసరం అధ్యాపకులపై ఉన్నది

ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం.

వైస్ చైర్మన్ తెలంగాణ ఉన్నత విద్యా మండలి





మిర్యాలగూడ ఏప్రిల్ 9 (లోకల్ గైడ్ తెలంగాణ ) కేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం వారి నేతృత్వంలో జరుగుతున్న బేసిక్ స్టాటిస్టిక్స్ ఇన్ టీచింగ్ ఆఫ్ ఎకనామిక్స్ అనే వర్క్ షాప్ పైన తెలంగాణ రాష్ట్రంలోని అధ్యాపకులకు రెండు రోజులపాటు ఏప్రిల్ 9, 10 2026 నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం వైస్ చైర్మన్ తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ మాట్లాడుతూ నేటి విద్యా విధానంలో ఉపాధ్యాయులు చాలా కీలకమైన పాత్రను పోషిస్తున్నారని భవిష్యత్తు తరాలను నిర్మించేటటువంటి గురుతర బాధ్యతను పోషిస్తున్న ఉపాధ్యాయులు ఇటువంటి శిక్షణా తరగతులకు హాజరై సబ్జెక్టు పైన మరింత పట్టు సంపాదించుకొని విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడం కొరకు ముందుకు వచ్చిన ఉపాధ్యాయు లను అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం ఉన్నత విద్యాభివృద్ధి కోసం అనేక సంస్కరణలను నూతన విధానాలను ప్రవేశపెడుతున్నదని ఇందుకు ఉపాధ్యాయులు కూడా తయారుగా ఉండాలని ఒక అత్యుత్తమ ఉపాధ్యాయుడు కొన్ని తరాల విద్యార్థుల జీవితాలను మార్చగలుగుతాడని ముఖ్యంగా స్టాటిస్టిక్స్ లాంటి కఠినతరమైన సబ్జెక్టుని విద్యార్థికి సులభంగా అర్థమయ్యేలాగా బోధించడం ఉపాధ్యాయుల కర్తవ్యం అని ఆ విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ఇటువంటి వర్క్ షాప్ లను నిర్వహిస్తున్నటువంటి వర్క్ షాప్ డైరెక్టర్ డాక్టర్ గుమ్మడి నరేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులు పేద మధ్యతరగతి విద్యార్థులు ఉంటారు కాబట్టి వారి జీవితాలను మెరుగు దిద్దాల్సినటువంటి బాధ్యత లెక్చరర్స్ పైననే ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ శ్రీ భీమర్జున రెడ్డి మాట్లాడుతూ కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గత కొన్ని సంవత్సరాల నుంచి అనేక రీసెర్చ్ కార్యక్రమాలను కొనసాగిస్తుందని భవిష్యత్తులో కూడా కళాశాల చేపట్టే పరిశోధనాత్మక కార్యక్రమాలకు మద్దతునివ్వాలని ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తశీ కోరారు. ఈ కార్యక్రమానికి గెస్ట్ ఆఫ్ హానర్ గా విచ్చేసినటువంటి రీజినల్ డైరెక్టర్ కౌన్సిల్ ఫర్ సోషల్ డెవలప్మెంట్ హైదరాబాద్ ప్రొఫెసర్ సుజిత్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల స్థాయిలో ఇటువంటి వర్శాలు నిర్వహించడం అనేది ఎంతో అభినందించదగిన విషయమని అందుకు వర్క్ షాప్ డైరెక్టర్ డాక్టర్ గుమ్మడి నరేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు అంతేకాక కౌన్సిల్ ఫర్ సోషల్ డెవలప్మెంట్ చేపట్టే ఇంటెన్సివ్ కార్యక్రమాలకు కేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులను ఎంపిక చేస్తామని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గారికి సుజిత్ కుమార్ మిశ్రా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి ప్రొఫెసర్ జి రామకృష్ణ విసిటింగ్ ప్రొఫెసర్ సెంటర్ ఫర్ ఎకనామిక్స్ సోషల్ స్టడీస్ వారు మాట్లాడుతూ ఎకనామిక్స్ లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పాత్ర పెరిగిందని తద్వారా అధ్యాపకులు కూడా నూతన వరవడిని ముఖ్యంగా టెక్నాలజీని స్టాటిస్టిక్స్ ను అందిపుచ్చుకొని విద్యార్థులకు సులభతరమైన విధంగా బోధించాలని అధ్యాపకులకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వర్క్ షాప్ డైరెక్టర్ డాక్టర్ గుమ్మడి నరేష్ మాట్లాడుతూ కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల చేపడుతున్న రీసెర్చ్ కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం కి తాను ఎల్లవేళలా కృతజ్ఞతలు తెలుపుతానని, అలాగే ఇటువంటి పరిశోధనా కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలుస్తూ ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ భీమార్జున్ రెడ్డి కు తాను ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం రచించిన నేటి నిజం అనే పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది పుస్తకాన్ని అధ్యాపకులు అందరికీ కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కమిషనర్ ఆఫ్ కాలేజీట్ ఎడ్యుకేషన్ నుంచి 16 మంది లెక్చరర్ లకు రెండు రోజులపాటు ఆన్ డ్యూటీ ప్రొసీడింగ్స్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక ఇతర బృందం పాల్గొన్నారు.

## రైల్వే జిఎం కు సమస్యలు తెలియజేసిన ఎమ్మెల్యే ..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సికింద్రాబాద్ రైల్వే నిలయంలోదక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గానికి సంబంధించిన పలు రైల్వే సమస్యలను జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు.ముఖ్యంగా రైల్వే సదుపాయాల అభివృద్ధి,ప్రయాణికుల సౌకర్యాలు మెరుగుపరచడం,స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా రైల్వే సేవలను విస్తరించడం వంటి అంశాలపై ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు.సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే తెలిపిన సమస్యలను సంబంధిత అధికారులతో పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రైల్వే సదుపాయాలు అందించేందుకు తాను ఎల్లప్పుడు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

## పేరెపల్లి అంగన్వాడీ కేంద్రంలో లో స్పెషల్ గ్రోత్ డ్రైవ్ కార్యక్రమం

-సర్పంచ్ బానోత్ పద్మావతి వీరభద్రం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 09 : కారేపల్లి మండలం పేరెపల్లి గ్రామంలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా పేరెపల్లి అంగన్వాడీ 1, 2 కేంద్రాలలో గురువారం నాడు సర్పంచ్ బానోత్ పద్మావతి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించి , తీవ్రమైన ఎండలకు పిల్లల పట్ల అంగన్వాడీ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలి అనీ సూచించడం జరిగింది . ఈ కార్యక్రమంలో 5 వ వార్డు మెంబర్ బానోత్ వీరభద్రు , అంగన్వాడీ సూపర్వైజర్ మాలతి , ఎం ఎల్ ఎచ్ పీ. మాధవి , ఏ ఎన్ ఎం. కృష్ణవేణి , అంగన్వాడీ టీచర్స్ విజయ , దేగమాంబ , ఆయా రాంబాయి , పిల్లల , తల్లులు పాల్గొన్నారు .

## ట్రాన్స్‌జెండర్ల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక దృష్టి

అడిషనల్ కలెక్టర్ పాండు



లోకల్ గైడ్ /సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ కార్యక్రమాల్లో భాగంగా గురువారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ట్రాన్స్‌జెండర్ల కోసం నిర్వహించిన ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని అడిషనల్ కలెక్టర్ పాండు సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి వర్గానికి సమానంగా నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు.ట్రాన్స్‌జెండర్ సమాజం ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అవసరమైన పరీక్షలు, చికిత్సలు అందించేందు కు ఇలాంటి ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం ఎంతో అవసర మన్నారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, డాక్టర్ శశాంక్, వైద్యులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సమ్మె చేస్తున్న ఆర్టిసన్స్ ను చర్చలకు పిలవాలి. సమస్యలను పరిష్కరించి సమ్మె ను నివారించాలి.

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . ఏప్రిల్ 9 (లోకల్ గైడ్)విద్యుత్ సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్స్ ను తక్షణమే కన్వర్షన్ చేయాలని, సమ్మె చేస్తున్న కార్మికులను చర్చలకు పిలిచి సమస్యను పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద టీవీ ఏసి జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె రెండో రోజుగురువారం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొని సంగీభావం తెలిపి మాట్లాడుతూ రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసన్స్ సమ్మె చేస్తున్న ప్రభుత్వం చర్చలకు పిలువకపోవడం విచారకరమనీ అన్నారు.విద్యుత్ సంస్థలో గత 22 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం గుర్తించింది కానీ బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ రూల్స్ ను అమలు చేస్తూ రెగ్యులర్ ఉద్యోగులకు, ఆర్టిజన్స్ కు వ్యత్యాసం కల్పించేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్ లను విద్యార్హతలను బట్టి జూనియర్ లైన్ మెన్ లు గా డిప్లొమా వారికి సబ్ ఇంజనీర్లుగా ఆఫీస్ సబార్డినేటర్ లుగా జూనియర్ అసిస్టెంట్ గా ప్రభుత్వం గుర్తించాలని కోరారు. చాలీచాలని వేతనాలతో జీవనాన్ని గడుపుతున్నారని కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు కల్పించేలా కన్వర్షన్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు .ప్రభుత్వం వెంటనే విద్యుత్ కార్మికులను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించి సమ్మె ను నివారించాలని కోరారు.ఈ రెండవ రోజు సమ్మెలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్, గీతా పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పబ్బు వీర స్వామి జెఏసి జిల్లా చైర్మన్ జిట్టబోయిన లింగస్వామి, జిల్లా నాయకులు గుండ లింగారెడ్డి పెరిక శేఖర్ వేణుగోపాల్ రెడ్డి పెరమళ్ళ మురళి,అద్దంకి వెంకన్న లతీఫ్ విజయ్ ఉమాదేవి నాగమణి రమ్య సతీషు ప్రవీణ్, రమేషు నరసింహ ,పవన్ మల్లయ్య, వెంకన్న , ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం నందం జిల్లా నాయకులు బాసాని వెంకటయ్య ,సర్దార్, తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\